# తానా పత్రిక

Telugu Association of North America

❖ Volume - 31 ❖ Issue - 10 ❖ December 2024



# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# రైతుకోసం తానా

# TARPAULINS



SCAN FOR DONATION

PER EACH TARPAULIN: **$25**

"Support our farmers with multi-use "Tarpaulins" for sun drying and protect farm produce, inputs, and poultry shelters from natural calamities."





**Donate: https://tana.org/donation/tana/80**


**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374

## ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

Volume-31 Issue-9
December 2024

*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.

*President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; president@tana.org

*Executive Vice President*
**Naren Kodali**
703-371-5029; evp@tana.org

*Immediate Past President*
**Anjaiah Chowdary Lavu**
(770) 235-2709; lachowdary@yahoo.com

*Secretary*
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; vkasukurthi@gmail.com

*Treasurer*
**Bharath Maddineni**
(678) 772-1681; bmaddine@gmail.com

*Joint Secretary*
**Venkat Koganti**
(848) 203-2118; venkatkoganti@yahoo.com

*Joint Treasurer*
**Sunil Pantra**
(248) 469-2349; pantrasunil@gmail.com

*Community Services Coordinator*
**Lokesh Konidala**
(469) 585-9064; K.lokesh@outlook.com

*Cultural Services Coordinator*
**Dr. Uma Aramandla Katiki**
630 776 9394; umakatiki2@gmail.com

*Women Services Coordinator*
**Sohini Ayinala**
678-361-7574; sayinala@gmail.com

*International Coordinator*
**Tagore Mallineni**
314 435 5584; tagore.mallineni@gmail.com

*Sports Coordinator*
**Nagamalleswara Panchumarthy**
6037241437; npanchumarthi@gmail.com

*Councilor-at-large*
**Sateesh Kommana**
214-554-2355; sateesh@gmail.com

*Chairman, Board of Directors*
**Dr. Nagendra Srinivas Kodali**
(404) 290-2076; srinikodali@hotmail.com

*Chairman, Foundation*
**Sasikanth Vallepalli**
(508)329-2217; kant2@outlook.com

*Regional Coordinators*

**Rajesh Yarlagadda**
Appalachian
**Sateesh Chinta**
Capital
**Paramesh Devineni**
DFW
**Venkateswara Rao Singu**
Mid-Atlantic
**Sriharsha Garikapati**
Midwest
**Krishnaprasad Sompally**
New England
**Ramakrishna Vasireddy**
New Jersey
**Deepika Sammeta**
New York
**Neelima Manne**
North
**Sriman N Yarlagadda**
North Central
**Suresh Patibandla**
North West
**Venkat Adusumilli**
Northern California
**Sivalingaprasad Chava**
Ohio Valley
**Sekhar Kolla**
Rocky Mountains
**Imesh Chandra Gutta**
South Central
**Madhukara B. Yarlagadda**
South East
**Sumanth Pusuluri**
South West
**Hemakumar Gotti**
Southern California




**ముఖచిత్రం:** ప్రపంచ చెస్ ఛాంపియన్ గూకేష్ దొమ్మరాజు


ప్రపంచ చెస్ ఛాంపియన్
**గుకేష్ దొమ్మరాజు**
26



**న్యూజెర్సీ, హ్యారిస్‌బర్గ్‌లలో బ్యాక్‌పాక్ డ్రైవ్**
20-21

**ఎన్ఏటీఎఫ్-తానా త్రోబాల్ టోర్నమెంట్**
24



వంశీ
పాలుమారిన జ్ఞాపకాలు



**మా వూళ్లో సినేమాహాళ్లు**
40

*శతజయంతి*
**సూర్యకాంతం**
62




## ఇంకా...


| | | |
|---|---|---|
| Editorial | ... | 05 |
| TANA President's Message | ... | 07 |
| TANA Executive Committee | ... | 08 |
| TANA Board of Directors | ... | 10 |
| TANA Foundation | ... | 11 |
| రైతు కోసం తానా | ... | 12 |
| TANA Foundation Donation Form | ... | 14 |
| బాలభారతి పాఠశాల విద్యార్థులకు తానా ఫౌండేషన్ 10 లక్షల విరాళం | ... | 16 |
| తానా టాయ్ & గిఫ్ట్ డ్రైవ్ విజయవంతం | ... | 19 |
| Food Donation for Homeless Individuals in Raleigh | ... | 22 |
| తానా-మంచి పుస్తకం పిల్లల బొమ్మల పుస్తకం పోటీ ప్రకటన | ... | 29 |
| సీరియల్: వెన్నెల్లో ఆడపిల్ల - యండమూరి వీరేంద్రనాథ్ | ... | 30 |
| కవిత: అ - యాకూబ్ | ... | 38 |
| తానా నవలల పోటీ 2025 ప్రకటన | ... | 39 |
| కథ: ద పెయిన్ - వేంపల్లె షరీఫ్ | ... | 48 |
| జ్ఞాపకాలు: గొంగళిపురుగులు - ఎ. జగన్నాథ శర్మ | ... | 60 |
| 2024 రౌండప్: మెరుపులు-మరకలు - జలపతి & శ్రీ అట్లూరి | ... | 67 |



## సంపాదకీయం

తానాపత్రిక పాఠకులకీ, సభ్యులకీ, కార్యవర్గానికీ, అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు!

ఈ నెలలో జరిగిన ప్రపంచ చదరంగ పోటీల్లో **(World Chess Champion)** విశ్వవిజేతగా నిలచిన గుకేష్ దొమ్మరాజుకి తానా తరపున శుభాకాంక్షలు! అతి పిన్న వయసులో గుకేష్ సాధించిన విజయం తెలుగు వారందరికీ గర్వకారణం.

చదరంగం ఆటలో విశ్వవిజేతగా ఇంతకుముందు విశ్వనాథన్ ఆనంద్ గెలిచారు. మరలా అటువంటి ఘనత దక్కించుకున్నది గుకేష్ ఒక్కడే.

డిసెంబరు నెలలో అమెరికాలో క్రిస్మస్ రాకతో పండగ వాతావరణం ఏర్పడుతుంది. ఎక్కడ చూసిన రంగురంగుల దీపాల అలంకరణలతో అమెరికా శోభాయమానంగా విరాజిల్లుతుంది.

దర్శకులు వంశీగారి గుర్తుకొస్తున్నాయి-సినిమా సంగతులు గత సంచికతో ముగిసి నందున, గతంలో ప్రచురించిన వంశీ పాలమారిన జ్ఞాపకాలు తరువాయి భాగాలు ఈ నెల నుండి ప్రచురిస్తున్నాము. మీరంతా చదివి ఆస్వాదిస్తారని ఆశిస్తున్నాము.

ఈ సంవత్సరం ఇంకొద్ది రోజుల్లో ముగిసి, కొత్త సంవత్సరంలో అడుగు పెట్టబోతున్నాం. కొత్త ఆశలు, క్రొంగొత్త ఆశయాలతో అందరి జీవితాలూ ఆనందకరంగా గడపాలనీ కోరుకుందాము.

అభినందనలతో...

సాయి బ్రహ్మానందం

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# Telugu Association of North America

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID: 36-3060732

Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org

# TANA Member Benefits








## Car Rentals

**Enterprise and National Car Rental**
Account # OSMBAQT| Discount upto 10% |Prioirty car rental

**Budget Car Rental:** CDP# V124932 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Avis Car Rental:** CDP# T326011 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Dollar Car Rental:** CDP# 3075644 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

**Thrifty Car Rental:** CDP# 3075647 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

## Hotel and Hospitality

**Hyatt Group:** Corporate Code 225686 | 15% Discount on all participating Hyatt Group Hotels

Enter you're the corporate code under Special Rates-Corporate or Group code.

**IHG Group:** Corporate Code 787101128 | 7% Discount on all participating IHG Hotels

**Choice Group:** Corporate Code 00746710 5% Discount on all participating Choice Hotels Group

## Residential Services

**Sherwin Williams:**
Corporate Account# 7901-4243-4
Upto 60% off

**Mattress Firm:**Corporate Account#13081634
Upto 65% off
Please reach out to Ashok Kolla to place order

## Automobile

**Discount Tires:** Corporate Account 63928
10% Discount on All tires
Price match guaranteed.

**Mavis Tires:** Corporate Account 12956
15% Discount on Tires, Brakes & Other Services | Price match guaranteed.

**Jiffy Lube:** Corporate Account 13081634
15% off oil changes

**Valvoline:** Corporate Account P4083246
15% off oil changes, and car services | Tax Exempt

**Take 5:** Corporate Account 172285
25% off on all services | Extra 5% off before 9 AM and afer 5PM
Additional 5% off Ancillary items

**NAPA Autoparts:** Corporate Account 18776
Upto 30% off car parts and accessories
Tax Exempt

# President's Message



**NIRANJAN SRUNGAVARAPU**
*President*

తానా సభ్యులకీ, కార్యవర్గానికీ, పాఠకులకీ, అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు!

ప్రపంచ చదరంగ పోటీల్లో విశ్వవిజేతగా నిలచిన గుకేష్ దొమ్మరాజుకి శుభాకాంక్షలు! అతి పిన్న వయసులో గుకేష్ సాధించిన విజయం ఇది.

ఈ డిసెంబరు నెలలో **Donate a Gift - Toys** అనే ఒక కార్యక్రమం బోస్టన్ సమీపంలో నిర్వహించాము. ఇది కాకుండా ఛారిటీ కార్యక్రమాలు కూడా జరుగుతున్నాయి.

ఇండియాలో కూడా, తానా ఫౌండేషన్ ద్వారా ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నాము.

తానా ఫౌండేషన్ నుండి ఈమధ్య శ్రీకాంత్ పోలవరపు ద్వారా 3.6 మిలియన్ల ఫండ్స్ వేరే చానల్ ద్వారా మరలింపబడ్డాయి. ఆ ఫండ్స్ తిరిగి తానాకి రాబట్టే క్రమంలో బోర్డ్ ఛైర్మన్ ఆధ్వర్యంలో విడతలవారీగా 5 లక్షల డాలర్ల వరకు వెనక్కి తీసుకురాగలిగాము. ఇటువంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా తానా కమిటీ పటిష్టమైన చర్యలు తీసుకుంటుంది.

డిసెంబరు నెలంటేనే అమెరికాలో ఒక పండగ వాతావరణం ఏర్పడుతుంది. ఎక్కడ చూసిన రంగురంగుల దీపాల అలంకరణలతో కనువిందుగా, శోభాయమానంగా విలసిల్లుతుంది.

ఈ సంవత్సరం ఇంకొద్ది రోజుల్లో ముగిసి, కొత్త సంవత్సరం వైపు పయనిస్తుంది. అందరికీ మరోసారి క్రిస్మస్ శుభాకాంక్షలు!

మీ
నిరంజన్ శృంగవరపు

# TANA EXECUTIVE COMMITTEE - 2023-2025



**Niranjan Srungavarapu**
*President*



**Naren Kodali**
*Executive Vice President*



**Anjaiah Chowdary Lavu**
*Past President*



**Venkata (Raja) Kasukurthi**
*Secretary*



**Bharath Maddineni**
*Treasurer*



**Venkat Koganti**
*Joint Secretary*



**Sunil Pantra**
*Joint Treasurer*



**Lokesh Konidala**
*Community Service Coordinator*



**Dr. Uma Aramandla Katiki**
*Cultural Service Coordinator*



**Sohini Ayinala**
*Women Services Coordinator*



**Sateesh Kommana**
*Councilor-at-Large*



**Tagore Mallineni**
*International Coordinator*



**Nagamalleswara Panchumarthy**
*Sports Coordinator*



**Dr. Nagendra Srinivas Kodali**
*BOD Chair (Ex Officio)*



**Sasikanth Vallepalli**
*Foundation Chair (Ex Officio)*

# REGIONAL COORDINATORS


**Rajesh Yarlagadda**
*Appalachian*


**Sateesh Chinta**
*Capital*


**Paramesh Devineni**
*DFW*


**Venkateswara Rao Singu**
*Mid-Atlantic*


**Sriharsha Garikapati**
*Midwest*


**Krishna Prasad Sompally**
*New England*


**Ramakrishna Vasireddy**
*New Jersey*


**Deepika Sammeta**
*New York*


**Neelima Manne**
*North*


**Sriman N Yarlagadda**
*North Central*


**Suresh Patibandla**
*North West*


**Venkat Adusumalli**
*Northern California*


**Sivalinga Prasad Chava**
*Ohio Valley*


**Sekhar Kolla**
*Rocky Mountains*


**Madhukara B Yarlagadda**
*South East*


**Emesh Gutta**
*South Central*


**Sumanth Pusuluri**
*South West*


**Hemakumar Gotti**
*Southern California*

# TANA BOARD OF DIRECTORS - 2023-2025



**Dr. Nagendra Srinivas Kodali**
*Chairman*



**Lakshmi Devineni**
*Secretary*



**Janardhan Nimmalapudi**
*Treasurer*



**Srinivas Lavu**
*Director*



**Ravi Potluri**
*Director*



**Malli Vemana**
*Director*



**Hema C Kanuru**
*Director*



**Niranjan Srungavarapu**
*Ex Officio Member*
*President, EC*



**Naren Kodali**
*Ex Officio Member*
*Executive Vice President, EC*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*Past President*



**Venkata (Raja) Kasukurthi**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Bharath Maddineni**
*Ex-Officio Member*
*Treasurer, EC*



**Sasikanth Vallepalli**
*Ex Officio Member*
*Chairman, TANA Foundation*



**Vidyadhar Garapati**
*Ex Officio Member*
*Secretary, TANA Foundation*



**Vinay Maddineni**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2023-2025



**Sasikanth Vallepalli**
*Chairman*



**Vidyadhar Garapati**
*Secretary*



**Vinay Maddineni**
*Treasurer*



**Kiran Gogineni**
*Joint Treasurer*



**Ramakrishna Chowdary Allu**
*Trustee*



**Bhakta Balla**
*Trustee*



**Srinivasa Kukatla**
*Trustee*



**Raja Surapaneni**
*Trustee*



**Srinivas Yenduri**
*Trustee*



**Srinivas Oruganti**
*Trustee*



**Purushotham C Gude**
*Trustee*



**Suresh Puttagunta**
*Trustee*



**Sridhar Gottipati**
*Trustee*



**Niranjan Srungavarapu**
*Ex-Officio Member*
*President*



# రైతుకోసం తానా

విత్తనం మొలకెత్తాలి...

చేనులో కలుపు పీకాలి...

పంటకు పట్టిన చీడను వదిలించాలి...

అకాల వర్షాలను తట్టుకోవాలి...

ధరల హెచ్చుతగ్గులు తట్టుకోవాలి...

సమాజానికి ఆహారం పెట్టాలి...

తాను మాత్రం ఆర్థికంగా, ఆరోగ్యంగా నష్టపోతూ
కూడా మనందరికీ ఆహారభద్రత కల్పిస్తున్న
రైతు కోసం మనం కూడా చిన్న సహాయం చేద్దాం.

రండి...

'రైతు కోసం తానా'లో భాగమవుదాం. ...

కృతజ్ఞతకు అర్థం చూపిద్దాం!

**Kindly use the below link to donate generously**

**https://tana.org/donation/tana/80**

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

## TELUGU ASSOCIATION OF NORTH AMERICA

TANA · Our Youth are Our Heritage · Est:1977 · www.tana.org

# రైతుకోసం తానా



SCAN FOR DONATION

**SUPPORT FARMERS WITH COST-EFFECTIVE, EASY-TO-USE LIGHTWEIGHT SPRAYERS AND PROTECTIVE KITS THAT ENHANCE CROP PRODUCTIVITY AND ENSURE THEIR HEALTH AND SAFETY.**



**PER EACH POWER SPRAYER WITH PROTECTIVE KIT $100**



MASK · GLOVES, · GOGGLES · TORCH LIGHT · UMBRELLA

**Donate: https://tana.org/donation/tana/80**


**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ____________________

Address: ____________________

Email Address: ____________________ Phone: ____________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600) (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ____________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ____________________

Billing Address: ____________________

CV Code: ______________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

**TELUGU ASSOCIATION OF NORTH AMERICA**

# KAILASH
# MAANASA SAROVARAM YATRA
## Mukthinath Information



**Topic: Kailash Manasa sarovar Yatra Details**
**Time: Dec 15, 2024 10:00 AM**
**Central Time (US and Canada)**

**We are thrilled to share our transformative experience of the**
**శ్రీ కైలాస మానస సరోవర యాత్ర**
**(Kailash and Manas Sarovar).**

**35+ pilgrims embarked on this sacred journey in September, 2024.**



**Zoom Link : https://us06web.zoom.us/j/89280644346 Meeting ID: 892 8064 4346**

**Dr. NAGENDRA SRINIVAS KODALI**
BOD Chairman

## SW Region TANA Team

**RAJANI MARAM**
Paatasala Co Chair

**KUMAR PICHUKALA**
Backpack Coordinator

**KALPANA NUKAVARAPU**
Social and Community Welfare Coordinator

**SUMANTH PUSULURI**
Southwest RVP

**RATNAPRASAD GUMMADI**
Consulate Liaison

**PURNA LANKA**
Immigration Forum Chair

**Contact Details:**
**Rajani Maram -301-537-5001**

# బాలభారతి పాఠశాల విద్యార్థులకు 10 లక్షల విరాళం




కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలంలోని పొదుపులక్ష్మీ ఐక్యసంఘం నిర్వహిస్తున్న బాలభారతి పాఠశాలలో చదువుతున్న తల్లితండ్రులు లేని పిల్లలకు తానా బోర్డు ఆఫ్ డైరెక్టర్, కర్నూల్ ఎన్నారై ఫౌండేషన్ చైర్మన్ పొట్లూరి రవి ఆధ్వర్యంలో వరుసగా ఐదవ సంవత్సరం తానా ఫౌండేషన్ సహకారంతో రూ. 10 లక్షల రూపాయల విరాళాన్ని పాఠశాల యాజమాన్యానికి డిసెంబర్ 10న అందజేశారు. 2020లో ఇచ్చిన హామీ ప్రకారం దాతలు, మిత్రులు, సహారా మినిస్ట్రీస్, తానా ఫౌండేషన్ సహకారంతో గత ఐదు సంవత్సరాల్లో బాల భారతి పాఠశాలకు యాభై ఐదు లక్షల రూపాయల విరాళం అందించినట్లు పొట్లూరి రవి తెలిపారు. అనాధ విద్యార్థుల చదువుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా విద్యనందించాలనే లక్ష్యంతో ఈ విరాళాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. లాభాపేక్ష లేకుండా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉత్తమవిద్యను అందిస్తున్న బాలభారతి పాఠశాలకు భవిష్యత్తులో కూడా తమ వంతు సహకారం అందజేస్తామని, పలువురు ఎన్నారైలు ఈ కార్యక్రమానికి తోడ్పడు తున్నట్లు వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఓర్వకల్లు పొదుపు సంఘం మహిళలు శ్రమ శక్తితో నిర్మించుకున్న బాలభారతి పాఠశాల మహిళా శక్తికి నిదర్శనమని, పొదుపు సంఘం మహిళలను అభినందిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు, నందికొట్కూరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి గౌరు వెంకట్ రెడ్డి తెలిపారు. పొట్లూరి రవి స్ఫూర్తితో ఎన్నారైలు సామాజిక, సేవా కార్యక్రమాల్లో తమవంతు పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి అనుముల రేవంత్ రెడ్డి సోదరుడు, ఎన్నారై అనుముల జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బాలభారతి పాఠశాలను స్ఫూర్తిగా తీసుకుని గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని పాఠశాలలు రావాల్సిన అవసరం ఉందన్నారు.

ఓర్వకల్లు మండలం పొదుపులక్ష్మి ఐక్యసంఘం మహిళల కృషితో ఏర్పాటుచేసుకున్న బాలభారతి పాఠశాలకు విచ్చేసిన అతిధులకు పాఠశాల వ్యవస్థా

పకురాలు విజయభారతి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. బాలభారతి పాఠశాలకు కర్నూలు ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ సహకారం మరువలేనిదని పాఠశాల వ్యవస్థాపకురాలు విజయ భారతి తెలిపారు.

పొట్లూరి రవి ఆధ్వర్యంలో తానా ఫౌండేషన్ అందిస్తున్న సహకారం మరువలేనిదని తెలిపారు. ఫౌండేషన్ కోఆర్డినేటర్ ముప్పా రాజశేఖర్, సందడి మధు, వైస్ ప్రిన్సిపాల్ సవ్య, పొదుపులక్ష్మి ఐక్యసంఘం కార్యవర్గం, బాలభారతి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మండల అధ్యక్షుడు గోవింద్‌రెడ్డి, గుట్టపాడు సర్పంచ్ మోహన్‌రెడ్డి, మండల నాయకులు రామభూపాల్ రెడ్డి, ఎస్.సి. సెల్ నాయకులు ఏసోబు తదితరులు పాల్గొన్నారు.





# న్యూయార్క్‌లో విజయవంతమైన తానా బ్లడ్ డ్రైవ్

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) న్యూయార్క్ ఆడ్-హాక్ కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 7వ తేదీన నిర్వహించిన బ్లడ్ డ్రైవ్ విజయవంతమైంది.

అడ్-హాక్ కమిటీ మరియు యువ వాలంటీర్లు దాతలకు కావలసిన అన్ని సౌకర్యాలను సమకూర్చి ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు దాతలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయడం విశేషం. మొత్తంగా 30 పింట్ల బ్లడ్‌ను సేకరించారు. సేకరించిన బ్లడ్‌ను అవసరమైన వారికి అందించనున్నారు. ఈ కార్యక్రమానికి అందరూ ఇచ్చిన మద్దతు వల్లనే విజయవంతమైందని నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా హైస్కూల్ పిల్లలు వలంటీర్లుగా చేసిన సేవలు మరువలేనివంటూ వారిని ప్రశంసించారు. ఈ కార్యక్రమం విజయవంతానికి తోడ్పడిన అందరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో తానా నేషనల్ టీం స్క్వేర్ కో-చైర్ శ్రీనివాస్ భర్తవరపు, తానా నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్స్ మెంబర్ దిలీప్ ముసునూరు, తానా న్యూయార్క్ కేర్స్ చైర్ ప్రసాద్ కోయి, తానా ఇండియా ఈవెంట్స్ ఇన్ ఎన్ ఏ అడ్వైజర్ శ్రీనివాస్ నాదెళ్ల, తానా న్యూయార్క్ కేర్స్ సెమినార్స్ చైర్ రజిత కల్లూరి, తానా న్యూయార్క్ పాఠశాల చైర్ యమునా మన్నవ, తానా న్యూయార్క్ బ్యాక్ ప్యాక్ చైర్ సుచరిత అనంతనేని, తానా న్యూయార్క్ ఎన్ఆర్ఐ స్టూడెంట్స్ చైర్ హేమలత బొర్రా, తానా న్యూయార్క్ గ్లోబల్ సైన్స్ ఫెయిర్ కో-చైర్ జితేంద్ర యార్లగడ్డ తదితరులు పాల్గొన్నారు.



# తానా 'టాయ్ అండ్ గిఫ్ట్' డ్రైవ్ విజయవంతం

తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) న్యూ ఇంగ్లండ్ చాప్టర్ టాయ్, గిఫ్ట్ డ్రైవ్‌ను జాగో వరల్డ్ ఛారిటీతో కలిసి విజయవంతంగా నిర్వహించింది.

న్యూ ఇంగ్లండ్‌లోని అనాథ పిల్లలకు సంతోషం కలిగించేందుకు దాతలు ఇచ్చిన 1,500 డాలర్ల విలువైన బొమ్మలు, బహుమతులను సేకరించి పంపిణీ చేశారు. 3 నెలల నుండి 14 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు వీటిని అందించారు. విజయ్ బెజవాడ, అరుణ్ చౌదరి, గోపి నెక్కలపూడి నేతృత్వంలోని టీమ్ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. న్యూ ఇంగ్లండ్ రీజినల్ కో ఆర్డినేటర్, అమెరికన్ స్కూల్ కమిటీ సభ్యుడు కృష్ణప్రసాద్ సొంపల్లి, బహుమతులను ప్యాకింగ్ చేయడంలో ఉదారంగా సహకారం అందించినందుకు, దాతలకు తానా నాయకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

పిల్లల ముఖాల్లో చిరునవ్వులు చూడటం నిజంగా భగవంతుడి నుండి వచ్చిన వరమని కృష్ణ ప్రసాద్ సొంపల్లి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ డ్రైవ్ పిల్లలకు సహాయపడటమే కాకుండా సద్భావనను ప్రేరేపించి సంతోషపరుస్తుంది. జాగో వరల్డ్ ఛారిటీ వంటి సంస్థలతో తానా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రశంసలను అందుకుంది. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి తమ సమయాన్ని, కృషిని, వనరులను అందించిన ప్రతి దాతకి నిర్వాహకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.








# TANA NY Team's Backpack Program

TANA NY Team is grateful for another opportunity to spread joy this holiday season. Our heartfelt thanks to Prasad Koyi garu and Dilip Musunuru for bringing this wonderful opportunity and allowing us to serve the community through VFW- Veterans of Foreign Wars. It was a heartfelt experience to bring smiles to countless children by distributing backpacks, school supplies, crayons, toys, and food, including Indian dishes and pizza.

We extend our sincere gratitude to the TANA NY-Adhoc Committee for their invaluable support and collaboration, which played a crucial role in the success of this initiative. There is no greater joy than seeing these donations make a meaningful difference in the lives of those in need. We look forward to many more opportunities to contribute and help strengthen our community.


















# TANA Mid-Atlantic Team's Backpack Program in Harrisburg, PA

The TANA Mid-Atlantic team in Harrisburg took a step toward empowering education by donating backpacks to students at Pennsylvania STEAM Academy. The school's principal and staff expressed their sincere gratitude to TANA for this thoughtful initiative and commended the Harrisburg team for their ongoing dedication to fostering positive change in the community.

This impactful event was organized under the leadership of Venkat Singu, Regional Representative of TANA Mid-Atlantic, with the support of Mid-Atlantic Backpack Chair Raju Gundala and past Regional Representative Satish Chundru. A special note of appreciation is extended to Ravi Potluri Garu, TANA Board of Director, for his invaluable support and encouragement.

The team also recognizes the contributions of Sambu Ancha, Srinivas Kota, and Srinivas Abburi, whose active participation added to the success of the event. A heartfelt thank you to Backpack Chair Kumar Pichikala and the entire Mid-Atlantic TANA team for their unwavering commitment and tireless efforts in making this program a remarkable success.

With the continued support of TANA Leadership, the Mid-Atlantic team is eager to spearhead similar community focused initiatives in the future.






# Food Donation for Underprivileged & Homeless Individuals in Raleigh

This Thanksgiving, TANA, in collaboration with TATA of NC YUVA, went above and beyond to make a difference. Together, we participated in feeding over 2,000 underprivileged and homeless individuals. Our team not only participated in the food donation but also assisted DRM in pack grocery & food bags, distributing clothes, and served meals on Thanksgiving Day.

We extend our heartfelt gratitude to everyone who supported this initiative, whether through generous donations or by volunteering their time.

A special thanks to Rama Nune (YUVA Director) for leading the efforts on behalf of TATA of NC, and to Dhanunjay Eada, Vinodh Katragunta, Sai Ram Katragadda, Srikath Uppalapati, Venkat Koganti, Vamsi Bottu, Ramesh Thummalapalli, and the many dedicated volunteers who worked tirelessly to make this event a success.

Together, we truly demonstrated the spirit of Thanksgiving—giving back to those in need and making a difference in our community!




DONATION BOX




ఉత్తర అమెరికా
తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
స్వాగతం - సుస్వాగతం
TANA


TATA

# ఎన్ఏటీఎఫ్-తానా త్రోబాల్ టోర్నమెంట్

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో నార్త్ అమెరికా త్రోబాల్ ఫెడరేషన్ (ఎన్ఎటిఎఫ్) ఆధ్వర్యంలో త్రోబాల్ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించారు. అక్టోబర్ 26న డల్లాస్‌లో నిర్వహించిన జాతీయ పురుషులు, మహిళల త్రోబాల్ టోర్నమెంట్‌లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తానా స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ నాగమల్లేశ్వర పంచుమర్తి ఆధ్వర్యంలో ఎన్ఎటిఎఫ్ అధ్యక్షురాలు మనుగొంది, ఉపాధ్యక్షురాలు వసంత కావూరి, ఉత్తర అమెరికా ఐటిఎఫ్ ఉపాధ్యక్షుడు తేజేష్ రాజప్ప సహకారంతో ఈ టోర్నమెంట్ జరిగింది. అంకితభావం, టీమ్‌వర్క్ ఈవెంట్‌కు విస్తృత ప్రచారం తీసుకొచ్చింది. ఎన్ఎటిఎఫ్ మీడియా సమన్వయకర్త కావ్య వురుకుల ఈ టోర్నీకి మరింత ప్రాచుర్యం కల్పించేలా కృషిచేశారు.

ఐటీఎఫ్ తరపున అసిస్టెంట్ సెక్రటరీ జనరల్ సంపూర్ణ హెగ్డే, టెక్నికల్ కమిటీ కన్వీనర్ రాము పిల్లి ఈ కార్యక్రమం కోసం భారత్ నుంచి వచ్చారు. బృందం పాల్గొనడంతో ఈ కార్యక్రమానికి ప్రొఫెషనల్ టచ్ వచ్చింది. రాము పిల్లి ప్రధాన కోచ్‌గా వ్యవహరించి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని తీసుకొచ్చారు. త్రోబాల్ ఆరోగ్య ప్రయోజనాలను, ముఖ్యంగా ఆక్యుప్రెషర్ ద్వారా రక్త ప్రసరణ మెరుగుపడడం వంటి అంశాలను అందరికీ వివరించేందుకు సంపూర్ణ హెగ్డే క్రీడాకారులతో సంభాషించారు. త్రోబాల్ వృద్ధులకు మోకాళ్ల నొప్పి నియంత్రణలో ఎలా సహాయపడుతుందనే అంశంపై జరుగుతున్న అధ్యయనాన్ని కూడా ఆమె ప్రస్తావించారు.

అక్టోబర్ 26న ఉదయం 9 గంటలకే ఈ టోర్నమెంట్ మొదలైంది. త్రోబాల్‌కు పెరుగుతోన్న







ప్రాచుర్యం, దీనికి ఒలింపిక్ గుర్తింపు తీసుకురావాల్సిన ఉమ్మడి లక్ష్యాన్ని మనుగొంది ఈ సందర్భంగా వివరించారు. ఈ టోర్నమెంట్‌లో తొలుత 14 జట్లు పాల్గొంటాయని భావించినా, ఆసక్తి పెరగడంతో ఎన్ఎటిఎఫ్ 26 జట్లకు విస్తరించింది. మూడు విభాగాలుగా టోర్నమెంట్‌ను ఏర్పాటుచేసి విభాగాల ప్రకారం ట్రోఫీలను ఫెడరేషన్ ప్రదానం చేసింది. ఈ ఈవెంట్‌కు ప్రత్యేకంగా మహిళా సాధికారతను ప్రోత్సహించేందుకు స్పాన్సర్లు బలమైన మద్దతు అందించారు. ఉత్తర అమెరికాలో ఇదే తరహా మొదటి పురుషుల టోర్నమెంట్ అదనపు ఉత్సాహాన్ని తీసుకువచ్చింది.

తానా ప్రాంతీయ కోఆర్డినేటర్ పరమేష్ దేవినేని, తానా కౌన్సిలర్-ఎట్ లార్జ్ సతీష్, తానా బోర్డ్ డైరెక్టర్ మల్లి వేమన ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఎన్ఎటిఎఫ్ సభ్యులను ఐక్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషించిన తానా మాజీ క్రీడల కోఆర్డినేటర్ శశాంక్ యార్లగడ్డ కూడా ఈ కార్యక్రమానికి విచ్చేశారు.

ఈ టోర్నమెంట్‌కు సకాలంలో నిర్వహించేందుకు శ్వేత బొమ్మారెడ్డి, నవీన పరస, రోహిత్ తోట, దివ్య గోషామహల్ సనాతన్, నాగరమేశ్ కమీశెట్టి, వర్ష నటరాజన్, ధన్య విజయ్, భార్గవ్ గోరంట్ల, భావన కమిశెట్టి, శ్రీవాత్సవ్ బండ, సత్యకీర్తి కొట్టె, కవిత... ఇలా అనేకమంది వాలంటీర్లు శ్రమించారు. వెబ్‌సైట్ టీమ్, శ్రీకాంత్ గుమిరెడ్డి ఆధ్వర్యంలో లైవ్ స్కోర్లు అందించడంతోపాటు జట్ల రిజిస్ట్రేషన్లు, ర్యాండమ్ డ్రాలు నిర్వహించడం ద్వారా ఆటగాళ్లు, అభిమానులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈవెంట్ సజావుగా సాగేందుకు కృషిచేశారు. తానా, ఎన్ఏటీఎఫ్ సంయుక్తంగా వచ్చే ఏడాది మే 3న నార్త్ కరోలినాలోని షార్లెట్‌లో తదుపరి టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



పాపినేని శివశంకర్

# 64 గళ్ల మేధాప్రపంచం

## ఫిడే (FIDE) ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా రెండవ భారతీయుడు గుకేష్

చదరంగం పూర్తిగా మానసిక క్రీడ. అందుకు అపారమైన ప్రజ్ఞాపాటవాలు, తక్షణ స్ఫురణ కావాలి. ఈ 2024 ప్రపంచ చెస్ ఛాంపియన్ షిప్ పోటీలో విజేత చిరంజీవి దొమ్మరాజు గుకేష్ వాస్తవానికి 2800 ఎలో రేటింగ్ దాటిన మహా మేధావి కాడు. కాని గొప్ప ఆటగాడికి ఉండవలసిన సూక్ష్మదర్శనం, మానసిక స్థైర్యం, లెక్కప్రకారం దూకుడు, కఠోర శ్రమ, సుదీర్ఘమైన క్రీడాక్రమం, తుదిదాకా అలసట లేకుండా ఆడగల దిట్టతనం, అన్నిటినీ మించి సంతులిత (balanced) మనస్థితి ఉన్నాయి. ఆట ఎటు మలుపు తిరిగినా గ్రాండ్ మాస్టర్ కనీసం 10 ఎత్తులదాకా అన్ని మిళితాలు (combinations), ప్రస్తారణలు (permutations) ముందుగా ఊహించగలగాలి. అంతటి ఊహాశక్తి, ఆలోచనాపటిమ కనపరిచాడు గుకేష్. ఆటలో, అనిశ్చితిలో, గెలుపు బాటలో, గెలిచిన తర్వాత కూడా ప్రశాంతంగా ఉన్నాడు. ముఖాన విభూతి బొట్టు అతని ధ్యాన పరత్వానికి చిహ్నం అనుకుంటాను. అప్పుడప్పుడూ కళ్లు మూసుకొంటాడు; ముఖ్యంగా తొలి ఎత్తు వేసే ముందు. తొలి ఓటమి నుంచి పుంజుకోవటంలో అతని సామర్థ్యం తెలుస్తుంది.




ఈ ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌లో భారత యువ గ్రాండ్ మాస్టర్ గుకేష్, డిఫెండింగ్ ఛాంపియన్ డింగ్ లిరెన్‌పై విజయం సాధించి, 18 ఏళ్ల వయస్సులోనే ప్రపంచ ఛాంపియన్‌గా చరిత్ర సృష్టించాడు. గుకేష్, డింగ్ లిరెన్ (చైనా ఆటగాడు) మధ్య జరిగిన 14 గేమ్‌ల మ్యాచ్ సిరీస్ ప్రతిష్ఠాత్మకంగా సాగింది. ఒక ఆట గెలిస్తే ఒక పాయింట్; ఆట సమానం/డ్రా అయితే చెరి సగం పాయింట్ లభిస్తాయి. ముందుగా ఎవరికి 7.5 పాయింట్‌లు వస్తే వాళ్లు గెలిచినట్టు. అప్పటికీ ఫలితం తేలకపోతే టై-బ్రేక్ ఉంటుంది. 13 ఆటల దాక చెరి రెండు గెలుపులతో (6.5 పాయింట్లతో) ఇద్దరూ సమానస్థితిలో ఉన్నారు.

నిర్ణయాత్మకమైన 14 వ ఆట లిరెన్, రాజు వైపు గుర్రం ముందుకు వెయ్యటంతో Reversed Grünfeld Defense ప్రారంభంతో సాగింది. 1. Nf3 d5, 2. g3 c5, 3. Bg2 Nc6, 4. d4 cxd - ఈ ఎత్తులతో ఆ ప్రారంభం ఉంటుంది. నల్ల పావులతో ఆడినా వ్యూహాత్మక (strategical), స్థానాత్మక (positional) నిర్దుష్టతతో గుకేష్ త్వరగానే

# అరవై నాలుగు




ఇద్దరి మధ్యా ఒకానొక చతుర చతురస్రం
విస్తరించినప్పుడు మిత్రుడన్నాడు -
మానవ మేధాశక్తి చిట్టచివరి చుట్టుకొలత
నీకు తెలుసా

తెలివైన వాళ్లు చదరంగాన్ని ప్రేమిస్తారు
బొడ్డుచర్ల తిమ్మన - శ్రీకృష్ణదేవరాయలు -
కాపబ్లాంకా - అలెఖిన్ - టాల్‌స్టాయ్
ఫిషర్ - కార్పొవ్ - కాస్పరోవ్ - ఆనంద్ -
వీళ్లంతా అమర ప్రేమగీతాలు రచించారు
అతి ప్రాచీర యుద్ధభూమికి రా
వీరులకు రణ వాహ్యాళి నేర్పిన,
మంత్రులకు మతి విన్యాసం చూపిన
అరవై నాలుగు గళ్ల అద్భుత పాఠశాలను చూద్దాం
సృజనాత్మక గాంధర్వశిల్పం
మనదేశంలో పుట్టిన రాజుల క్రీడ
క్రీడల రారాజు

ఎత్తుల పైయెత్తుల సంగీతస్వరాలతో
ఏదో మాయ తివాసీ మీదగా
అభౌతిక అపరిమిత ప్రజ్ఞా పారమ్యసీమలకు
ప్రయాణం

మాంత్రిక భస్మాల పొగమంచు
కోటి ఆలోచనల కవ్వమేదో లోపల గిలకొడుతుంటే
బుద్ధి ఏకాగ్రమవుతూ - అంతలో బహుముఖ
మవుతూ

పరిసరాలు అదృశ్యమై -
చుట్టూ యుద్ధాశ్వ ప్లుతగతులు,
శకట కర్ణ ప్రయాణాలు
గజ గంభీర గమనాలు
భారతీయ రక్షణలు, ఆంగ్ల పోరాట ప్రారంభాలు
దళ సమీకరణాలు, సమ్మేళన శ్రుతులు
చాటుమాటు కదలికలు - ఎరలు - బలులు -
ఇబ్బడి ముబ్బడి దాడులు

వ్యూహంలో ఊహా సౌందర్యం
ప్రతి మొగ్గరం ఒక సుకుమారమైన మొగ్గ
పంక్తుల్లో, శ్రేణుల్లో ద్వంద్వ పోరాటాలు -
సంకుల సమరాలు
కోట గట్టేది, కాపు గాసేది, బలి అయ్యేది బంట్లు
అన్నీ రాజు కోసమే, అంతా రాజుకోసమే
రంగంలో రాజుకన్న మంత్రే బలవంతుడై
సైనికుడు చివరి దశలో శక్తిమంతుడై
ప్రతిఘటన - పలాయనం - వేసిరాజు - త్రోసిరాజు
మనసు పొదుగులోని ఆలోచనాధారలన్నీ పిండేస్తూ
మళ్లీ మహోధృత జలపాతాలు నింపుతూ
అంతరంగాన్ని అత్యంత విశాల అగాథం చేస్తూ
క్రీడాయుద్ధం - యుద్ధక్రీడ
తెరచిరాజు
ఆటకట్టు
సమరం సమసింది
ఓటమి ఎవరిదీ కాదు, గెలుపు ఆటది

పావులు సర్దుతూ నేనన్నాను -
నువ్వన్నది నిజం
చదరంగాన్ని ప్రేమించేవాళ్లు తెలివైనవాళ్లు
మనం అప్పుడప్పుడు గుప్పెడు ప్రేమగీతాలు రాద్దామా

-పాపినేని శివశంకర్



సుస్థిర స్థానానికి చేరాడు. ఆ ప్రారంభం అతనికి కొట్టిన పిండి అని అర్థమైంది.

ఆటలో కొన్ని పొరపాటు ఎత్తులుంటాయి. అంత మాత్రాన అవి ప్రత్యర్థి విజయానికి దారి తీయాలని లేదు. పొరపాట్లు వేరు; ఘోరమైన స్ఖాలిత్యాలు/తప్పిదాలు వేరు. గ్రాండ్ మాస్టర్స్ సాధారణంగా అలాంటి blunders చెయ్యరు. లిరెన్ చెయ్యగలిగాడు! నిర్ణయాత్మకమైన చివరి ఆటలో 50 ఎత్తుల తర్వాత గుకేష్‌కి ఒక ఏనుగు, ఒక శకటం, రెండు బంటులు ఉండగా లిరెన్‌కి ఒక బంటు తక్కువగా ఉంది. అటువంటి పరిస్థితిలో ఏ మాత్రం బుర్ర ఉన్న ఆటగాడైనా (నాలాంటి వాళ్లతో సహా) బలానికి బలం మార్పిడి చెయ్యడు. Zugzwang (compulsion to move), లేదా threefold repetition (మూడు ఎత్తుల పునరావృతం) ద్వారా ఆట సమానం చేసే అవకాశం చూస్తాడు. కానీ చివరలో ఏనుగు ఎదురుగా ఏనుగు నిలిపి blunder చేశాడు లిరెన్. బహుశః సమయాభావంతో ఒత్తిడికి గురి అయ్యుంటాడు. 14 గేమ్‌ల సుదీర్ఘ పోరాటంలో, గుకేష్ 7.5-6.5 స్కోరుతో లిరెన్‌ను ఓడించాడు. ఒత్తిడిని అధిగమించిన స్థిరచిత్తంతో, మేధావిలసనంతో అత్యున్నత స్థాయిలో నిలిచాడు. తన మార్గదర్శి విశ్వనాథన్ ఆనంద్ తర్వాత ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్ నెగ్గిన రెండవ భారత గ్రాండ్‌మాస్టర్ గుకేష్.

ఈ విజయంతో, గుకేష్ ప్రపంచ చెస్ ఛాంపియన్ షిప్ గెలిచిన మిక్కిలి చిన్నవాడుగా (18 ఏళ్లు) నిలిచాడు. అతని గెలుపుకు ప్రధాన కారణం సుదీర్ఘమైన శిక్షణ, క్రమశిక్షణ, మరియు ఆట పట్ల ఉన్న అంకితభావం. తన విజయంపై స్పందిస్తూ గుకేష్, తన కెరీర్ ఇప్పుడే ప్రారంభమైందని, ఇంకా చాలా సాధించాల్సి ఉందని వినయంగా చెప్పాడు. ఎక్కడా అతిశయం లేదు. ఈ ఛాంపియన్‌షిప్ స్థాయిపై పెదవి విరిచిన పూర్వ రష్యన్ ఛాంపియన్ క్రామ్నిక్, 'end of chess as we know it' అని విమర్శించాడు. ఒక రకంగా నిజమే. ఇక్కడ తలపడిన ఇద్దరూ ఆసియా ఆటగాళ్లే. ఆ తీరున ఇది దశాబ్దాల సోవియట్/రష్యన్ చెస్ ఆధిపత్యానికి సర్వ మంగళమే.

గుకేష్ తల్లిదండ్రులు ఇద్దరూ వైద్యులు. కొడుకు కోసం తండ్రి (రజనీకాంత్) తన వృత్తిని వదిలిపెట్టి సాయపడ్డాడు. తల్లి (పద్మకుమారి) కొడుకుతో, 'నువ్వు మేటి ఆటగాడివని వింటే సంతోషమే; గొప్ప మానవుడవని వింటే మరింత సంతోషం,' అన్నది. తల్లి దీవన అంటే అది. చిన్నతనం నుంచి తల్లి ద్వారా భారత, రామాయణ, భగవద్గీతల నుంచి స్ఫూర్తి పొందిన వ్యక్తిత్వం, సంస్కారం అతనిది.

ఇప్పటి యువతరం క్రీడాకారులకు ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్ అయిన (నా అభిమాన) విశ్వనాథన్ ఆనంద్ శిక్షణ, మార్గదర్శకత్వం, స్ఫూర్తి మరువలేనివి. ఈ మధ్యనే 2024 FIDE Chess Olympiad రెండు విభాగాల్లోనూ (open and women's sections) మన క్రీడాకారులు స్వర్ణపతకాలు సాధించారు. ఇక ఇప్పటి ఈ విజయంతో ప్రపంచ క్రీడారంగంలో భారత విజయపతాక రెపరెపలాడింది. సందేహం లేదు, ఇది భారతీయ చదరంగంలో స్వర్ణయుగం.

చదరంగం ఒక క్రీడ మాత్రమేకాదు; అది అద్భుతకళ. చూడగలిగితే అందులో సౌందర్యం కనపడుతుంది. ఇప్పటికైనా వ్యాపార సామ్రాజ్యంగా మారిన పరాయి క్రికెట్ మోజు తగ్గించుకొని మనదైన చతురంగ క్రీడని ఆదరిద్దాం. ఈ సందర్భంలో శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి 'వడ్లగింజలు' కథ గుర్తు చేసుకుందాం,

గుకేష్ పూర్వికులు తెలుగువారు కావటం మనకు మరింత సంతోషదాయకం. ఆ చిన్నవాడికి హృదయపూర్వక అభినందనలు తెలుపుదాం. ❋

# తానా - మంచి పుస్తకం ఆధ్వర్యంలో

# పదేళ్ల లోపు పిల్లల కోసం

# తెలుగులో బొమ్మల కథల పుస్తకాలు - 2025

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (TANA) తెలుగు భాష సంరక్షణ, పరివ్యాప్తి కోసం కార్యక్రమాలు చేపడుతోంది. అందులో భాగంగా మంచి పుస్తకం (హైదరాబాద్) సంస్థతో కలిసి బాల సాహిత్యాన్ని ప్రోత్సహించడం కోసం **పదేళ్ల లోపు పిల్లల కోసం తెలుగులో బొమ్మల కథల పుస్తకాలు - 2025**కి రచనలు ఆహ్వానిస్తోంది.

**పుస్తకం:** పుస్తకం (1/4 క్రౌన్ సైజు, 18×24 సెం.మీ.) ఇన్నర్ టైటిల్, ఇంప్రింట్ పేజీతో సహా 24 పేజీలు (పోర్ట్రేట్ లేదా ల్యాండ్‌స్కేప్‌లో) ఉండాలి, అదనంగా కవర్ పేజీలు ఉంటాయి.

**కథాంశం:** ఒక్కొక్క పేజీలో 10-12 వాక్యాలకు మించి ఉండకూడదు. కథ చదవటానికి సరదాగా, హాయిగా ఉండాలి; తమాషాగా అనిపించాలి. తల్లిదండ్రులు లేదా అన్న, అక్క చిన్న పిల్లలకు చదివి వినిపించేలా కూడా పుస్తకం ఉండవచ్చు. నీతి కథలు, జానపద కథలు, జంతువుల కథలు కాకుండా సమకాలీన వాతావరణం, అంశాలతో కథ ఉండాలి. పిల్లలలో పుస్తకాలు చదివే అలవాటును పెంపొందించేలా పుస్తకం ఉండాలి.

రచనతో పాటు కథ తమ సొంతమని, ఇంతకు ముందు ఏ రూపంగానూ ప్రచురితం కాలేదన్న హామీ పత్రాన్ని జత చేయాలి. కలం పేరు ఉపయోగించే వాళ్లు అసలు పేరుతో హామీ పత్రాన్ని ఇవ్వాలి.

కథ, బొమ్మలు ఒకరే రాయ, గీయవచ్చు. లేదా కథ రాసేవాళ్లు, బొమ్మ వేసేవాళ్లు ఒక బృందంగా పని చెయ్యవచ్చు. కథ మాత్రమే రాయగలిగి, బొమ్మలు వేసేవాళ్లు తెలియని వాళ్ల విషయంలో, ఆ కథ ఎంపికైతే బొమ్మలు వేయించే బాధ్యత మేం చేపడతాం.

**ప్రక్రియ:** ఇది 2 దశలలో ఉంటుంది :

**దశ-1:** మొత్తం కథ, నమూనా బొమ్మలు మాకు 2025 మార్చి 31 లోపల అందచెయ్యాలి. ఈ దశలో ఎంపికైన కథలు రెండవ దశలోకి వెళతాయి.

**దశ-2:** ఈ దశకి సుమారు 5 కథా అంశాలను ఎంపిక చేస్తాం. ఒక పుస్తకానికి కథ రాసిన వారికి, బొమ్మలు వేసిన వారికి పదిహేను వేల రూపాయల చొప్పున పారితోషికం ఇస్తాం. ఒకవేళ ఆశించిన స్థాయిలో రచనలు రాకపోతే 5 కంటే తక్కువ కథలను ఎంపిక చేస్తాం. 2025 మే 31 లోపల బొమ్మలతో పూర్తి చేసి, ముద్రణకు సిద్ధంగా ఉన్న పుస్తకాన్ని అందజేయాలి. ఈ పుస్తకాలన్నింటినీ తానా - మంచి పుస్తకం కలిసి 2025 జులై నాటికి ప్రచురిస్తాం. కథ, బొమ్మలపై కాపీరైటు ఆయా రచయితలు, చిత్రకారులకే ఉంటాయి.

**మరిన్ని వివరాలకు : కె. సురేష్ - 99638 62926 & వాసిరెడ్డి నవీన్ - 98493 10560** సంప్రదించండి.

* నిర్వాహకుల నిర్ణయాలపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావు లేదు. వివాదాలన్నింటినీ మేరీల్యాండ్ స్టేట్ న్యాయపరిధిలో పరిష్కరించుకోవాలి.

రచనలు పంపించవలసిన చిరునామా

**మంచి పుస్తకం, 12-13-439, వీధి నెం. 1, తార్నాక, సికింద్రాబాదు 500017.**

Email: info@manchipustakam.in

| నిరంజన్ శృంగవరపు | కన్నెగంటి చంద్ర | జంపాల చౌదరి | కె. సురేష్ |
|---|---|---|---|
| తానా అధ్యక్షులు | తానా ప్రచురణల కమిటీ ఛైర్మన్ | కార్యక్రమ నిర్వాహకులు | మంచి పుస్తకం |



# వెన్నెల్లో ఆడపిల్ల

## యండమూరి వీరేంద్రనాథ్

అతడు ఇప్పుడు పాతికేళ్ల అమాయకమైన యువకుడిలా లేడు. అంతర్జాతీయ ఆటగాడిలా ఉన్నాడు. సాన పెట్టేకొద్దీ వజ్రం ప్రకాశిస్తుంది. టెన్నిస్‌లోగానీ, చదరంగంలోగానీ ప్రత్యర్థి ఆట మీదే ఇవతలి వారి ఆట ఆధారపడి ఉంటుంది. అవతలి ప్రత్యర్థి బాగా తిప్పలు పెట్టేకొద్దీ నిక్షిప్తమై ఉన్న నిజమైన ఆటగాడు విజృంభిస్తాడు. సర్వశక్తులూ సమగూడకట్టుకుంటాడు. రేవంత్‌కి అదే జరుగుతోంది.

ఆఖరి క్షణంలోనైనా పట్టుకోవచ్చుననే నిర్లక్ష్యంలో ఇంత కాలం తేలిగ్గా వదిలేసేడు. ఈరోజు ఇంత పకడ్బందీగా ప్లాన్ వేసి, అన్ని వైపుల్నుంచీ దార్లు మూసుకుంటూ వచ్చినట్టు చూసేసరికి... ఏముంది? తన ఎత్తుకి పై ఎత్తు వేసి జారుకుంది. ఇంత ఇరుకు పరిస్థితిలో కూడా... ఇంత ఊపిరి సలపని టెన్షన్‌లో కూడా... తను గదిలోకి వచ్చి పది అడుగుల దూరంలో నిలబడినా కూడా... అక్కడికక్కడే షార్ప్‌గా ఆలోచించి తనని మేనేజర్ రూమ్‌లో ట్రాప్ చేయించగలిగిందీ అంటే... ఇన్నాళ్లకి తన సమవుజ్జీ దొరికింది. ఇక పై ఎత్తు తనే వెయ్యాలి.

అతడు కౌంటర్ దగ్గర ఆగి, “మీ ఫోన్ వాడుకోవచ్చా,” అని అడిగాడు. రిసెప్షనిస్టు తల ఊపేడు.

నెంబరు తిప్పి ‘జేమ్స్,’ అన్నాడు. “నేను హోటల్ ఆనందాశ్రమ్ నుంచి మాట్లాడుతున్నాను. చెప్పేది జాగ్రత్తగా విను. నువ్వు వెంటనే నీ మోటార్ సైకిల్ వేసుకుని ఇక్కడికి రా. ఎందుకో తరువాత చెప్తాను. ఎలా ఉంటే అలా వచ్చెయ్యి. టాంక్‌లో పెట్రోలు ఉందోలేదో చూసుకో. క్విక్,” అని ఫోన్ పెట్టేశాడు.

ఇలాటి ఫోన్లు మరో మూడు చేశాడు. తరువాత మానేజర్ దగ్గరకు వెళ్లాడు. చిరునవ్వుతో, “మీరు నాకు కాఫీ ఇస్తానని ప్రామిస్ చేసేరు,” అన్నాడు.

“ఓ ష్యూర్.”

ఎదుటి కుర్చీలో కూర్చుంటూ, “ఊరికేకాదు లెండి, బిల్ పే చేస్తాను,” అన్నాడు నవ్వుతూ.

అతడూ నవ్వుతూ “నో, నో, మీకు మేమిచ్చిన శ్రమకి ఇది ఫెనాల్టీ,” అన్నాడు. అతడూ యువకుడే.

“మిమ్మల్నెక్కడో చూసినట్టుంది,” అన్నాడు రేవంత్.

మానేజర్ తలెత్తాడు.

“ఎక్కడ చూసి ఉంటారు?”

రేవంత్ నుదురుమీద చూపుడువేలుతో తట్టుకుంటూ, “సరిగ్గా గుర్తుకు రావటంలేదు,” అన్నాడు

“...కాఫీ తెప్పిస్తాను,” అంటూ మానేజర్ గదిలోంచి బైటకి వెళ్లాడు. బల్ల మీదున్న బిల్ బుక్ క్రింద పడేసి, దాన్ని కాలితో చెత్తబుట్ట పక్కకి తోసేడు. మేనేజరు కాఫీ పట్టించుకు వచ్చాక, తాగుతూ క్యాజువల్‌గా “ఎవరా ఆ గదిలో ఉన్న అమ్మాయిలు?” అని అడిగాడు.

“మా మేనేజింగ్ డైరక్టరుగారి కూతురు ఓ అమ్మాయుంది సార్. వాళ్లేదో పార్టీ అంటే...”

“ఎవరు? రమ్యా...” తనకందులో ఏమీ ఉత్సాహం లేనట్టు అడిగాడు రేవంత్.

“కాదు. అరవింద అని, మనం వెళ్లేసరికి కోప్పడుతూ తలుపుతీసిందే. ఆ అమ్మాయే.”

ఇంతలో రిసెప్షనిస్ట్ వచ్చి వెతకటం మొదలుపెట్టాడు.

“ఏం కావాలి.”

“అమ్మాయిలూ బిల్ సెటిల్ చేస్తామంటున్నారు. బిల్ బుక్ సర్.”

“ఇక్కడలేదే,” అన్నాడు మేనేజరు. రిసెప్షనిస్ట్ వెళ్లిపోయాడు. మళ్లీ ఇద్దరూ కబుర్లలో పడ్డారు. అయిదు నిముషాలు

**జరిగిన కథ**

వెన్నెల్లో ఆడపిల్ల ఎవరో తెలుసుకోవడానికి కంప్యూటర్ టెక్నాలజిస్ట్ పండిత పిచ్చయ్యశాస్త్రిని కలుస్తారు రేవంత్, జేమ్స్. జేమ్స్, సులోచన పెళ్లి చేసుకుని రిసెప్షన్ ఇస్తారు. రిసెప్షన్‌లో జేమ్స్ మనస్తత్వం గురించి చెప్తాడు రేవంత్, సులోచనకి. అదేరోజు రాత్రి జేమ్స్‌తో తనే వెన్నెల్లో ఆడపిల్లనని అబద్ధమాడుతుంది సులోచన. తట్టుకోలేకపోతాడు జేమ్స్. రేవంత్ చెప్పిన ఫిలాసఫీ ననుసరించి జేమ్స్‌ను తన దారిలోకి మళ్లించుకుంటుంది సులోచన. వెన్నెల్లో ఆడపిల్లను కనుక్కొనే గడువు రేవంత్‌కి రెండు రోజులు మాత్రమే ఉంది. ఈలోపు ఢిల్లీలో గేమ్ ఆడి వచ్చేసరికి గడువు ముగియవచ్చు. తను ఒక హోటల్‌లో ఉన్నాను వచ్చి కలుసుకోమని హింట్ ఇస్తుంది. కానీ రేవంత్ వెళ్లేసరికి మాయమైపోతుంది.

మామూలు సంభాషణలు జరిగాక, "మానేజింగ్ డైరెక్టర్ కూతురికి కూడా మీరు బిల్లు వేస్తారా?" అని అడిగాడు రేవంత్.

"లిమిటెడ్ కంపెనీగదా, అదీగాక ఎవరో స్నేహితురాలి పార్టీ అట."

"ఎవరా స్నేహితురాలు? రమ్య?"

"నాకు తెలీదు."

మళ్లీ రిసెప్షనిస్ట్ బిక్కమొహంతో వచ్చాడు. మేనేజర్ బల్లమీదున్న కాగితాలూ, పుస్తకాలూ తీసి చూపించి, "ఇక్కడ లేదన్నాగా," అన్నాడు విసుగ్గా.

ఇంతలో బైట మోటారుసైకిలు వస్తున్న శబ్దం వినిపించింది. దానికోసమే చూస్తున్న రేవంత్ వంగి, "అరె, ఇక్కడేదో పుస్తకం పడివుందే. ఇదేనా," అంటూ తీసి ఇచ్చాడు. రిసెప్షనిస్టు చాటంతయిన మొహంతో, "ఇదే," అంటూ తీసుకుని వెళ్లాడు.

రేవంత్ కాఫీ పూర్తిచేసి లేచి, "థ్యాంక్యూ ఫర్ యువర్ కాఫీ," అని షేక్‌హాండ్ ఇచ్చి బైట పోర్టికోలో జేమ్స్ దగ్గరకి వచ్చాడు. ఈ లోపులో మరో మూడు మోటారు సైకిళ్లు లోపలికి ప్రవేశించినయ్. నలుగురూ రేవంత్ దగ్గిరకొచ్చారు. ఇద్దరు జీన్స్‌లో ఉన్నారు. ఒకరు చూయింగ్ గమ్ నములుతున్నారు. పైకి అలా నిర్లక్ష్యంగా కనబడతారు కానీ తెలివైనవాళ్లు. రేవంత్ సబార్డినేట్స్ అయినా, చాలా దగ్గర స్నేహితులు. రేవంత్ పడే బాధల గురించీ వాళ్లకి కొద్దిగా తెలుసు.




అమ్మాయిని దాదాపు పట్టుకోబోవటం, తను తప్పించుకోవటం వివరంగా చెప్పాడు రేవంత్. అంతా విని, "కొర్రమీనులా జారిపోయిందన్నమాట," సాలోచనగా అన్నాడు జేమ్స్.

"ఇంతకీ మేం చెయ్యాల్సిందేమిటి?"

"ఆ అమ్మాయి వెళ్లిపోయింది కానీ స్నేహితురాళ్లు ఇంకా ఆ రూమ్‌లోనే ఉన్నారు."

"వాళ్లను బంధించి ఇంగ్లీషు పిక్చర్‌లోలా రహస్యం రాబట్టాలా?" అన్నారొకరు.

అందరూ నవ్వేరు. రేవంత్ నవ్వలేదు.

"ఈ అయిదుగురూ దగ్గిర స్నేహితుల్లా కనబడుతున్నారు. ఇంత దగ్గిర ఎవరవుతారు? ఒకే కాలేజీలో చదివినవారు, వీణా డాన్సులాంటి ఒకే హాబీ ఉన్నవారు అవుతారు. ఈ నలుగుర్నీ మీరు వేర్వేరుగా ఫాలో అవ్వాలి. అందరూ ఒకే కాలనీ వాళ్లయితే ఆ 'రమ్య' అడ్రసు దొరికిపోయినట్టే. అలా కానిపక్షంలో. వీళ్ల కామన్ అభిరుచి కానీ, మరేదైనా కానీ పట్టుకోవాలి."

అతడి లాజిక్‌కి వాళ్లు విస్తుపోయారు.

జేమ్స్ ఉత్సాహంగా, "బయటకు వెళ్లిన తరువాత వీళ్లను రమ్య ఎలాగూ కలుసుకుని తీరుతుంది. ఆరు మూడయినా మూడు ఆరయినా పట్టుకుని తీరతాం గురూ!" అన్నాడు.

"ఆరు మూడయితే పర్లేదు కానీ, మూడు ఆరయితే కష్టం. నాకు అయిదింటికే ఫ్లైటు. ఇంకో గంటలో వివరాలు కావాలి."

"గంటా. ఇంపాజిబుల్."

"ఒకే వీధి అయితే పర్లేదు. అలా కాకుండా ఏ డాన్సు స్కూలో అయితే కష్టం."

"అందుకేగా మిమ్మల్ని ఎన్నుకున్నది," వాళ్ల 'ఈగో'ని రెచ్చగొట్టాడు రేవంత్. అంతలో గుమ్మం దగ్గర అలికిడి వినిపించింది.

రేవంత్ వెనక్కి తప్పుకున్నాడు.

ఇద్దరమ్మాయిలు ఒక కారులోనూ మరో ఇద్దరు ఆటోలోనూ వెళ్లిపోయారు.

"క్విక్, బయల్దేరండి, ప్రతీ పది నిముషాలకీ మా ఇంటికి ఫోన్ చెయ్యండి,"

అన్నాడు రేవంత్. మాడ్ మాక్స్ సినిమాలోలా నాలుగు మోటారు సైకిల్సూ పెద్ద చప్పుడుతో బయల్దేరాయి.

రేవంత్ టైమ్ చూసుకున్నాడు. రెండు కావొ స్తోంది. ఎండ తీక్షణంగా ఉంది. తను వేసిన ఎత్తు మరీ అర్ధరహితంగా ఉందా అని అనుకున్నాడో క్షణం. ఇక చేయగలిగిందేమీలేదు. ఈ మూడు గంటల్లో ఏదైనా క్లూ దొరికితే సరేసరి. లేకపోతే ఓడిపోయినట్టే.

అతడు ఇంటికి చేరుకున్న అయిదు నిముషాలకి జేమ్స్ నుంచి ఫోన్ వచ్చింది. "ఒకమ్మాయిని కార్‌లో తిలక్ స్ట్రీట్‌లో దింపేసి, రెండో అమ్మాయి ప్రెసిడెంట్ స్ట్రీట్ వైపు వెళ్లిపోయింది. నేనిక్కడే ఆగిపోయాను. దీన్ని బట్టి తెలుస్తున్నదేమిటంటే ఈ నలుగురమ్మాయిలూ ఒకే లొకాలిటీవాళ్లు కాదు," అన్నాడు డిటెక్టివ్‌లా.

రేవంత్ విసుగ్గా, "ఆ విషయం రెండు జంటలూ చెరోవైపుకి వెళ్లిపోయినప్పుడే తెలిసింది. నువ్వు కనుక్కు న్నది ఏమిటి బోడి," అన్నాడు.

జేమ్స్ గతుక్కుమన్నాడు. "ఇంతకీ నువ్వేం చేయ బోతున్నావు?"

"అమ్మాయి ఇంట్లోకి సరాసరి ప్రవేశించ బోతున్నాను."

"మైగాడ్! అంత సాహసం ఎలా చేస్తున్నావ్?"

"సోషల్ సెక్యూరిటీ అధికారిగా."

"ఇవి నిశ్చయంగా నీ తెలివితేటలు అయి ఉండవు!"

జెమ్స్ నవ్వి, "ఏదో నవలలో చదివాను గురూ. అందులో ఒక మాంత్రికుడు ఇలానే చేసి ఎత్తుకెళ్లే ప్రయత్నం చేస్తాడు," అన్నాడు.

"సోషల్ సెక్యూరిటి అధికారిగా మాంత్రికుడు...! ఓహ్... సామాజిక స్పృహ లేని నవలలు చదవటం వల్ల ఇలాంటి ప్రయోజనాలు కూడా ఉంటాయన్నమాట. గో ఎ హెడ్!"

రేవంత్ ఫోన్ పెట్టేసిన రెండు నిముషాలకి మరో ఫోన్ వచ్చింది. "నేను ఫాలో అయిన అమ్మాయి పోలీసు కమీషనర్‌గారి కూతురు," గంభీరంగా అన్నాడా యువకుడు.

"గుడ్!"

"కారు దిగి సరాసరి ఇంట్లోకి వెళ్లిపోయింది."

"తరువాత ఏమయింది."

"తననెవరో ఫాలో అవుతున్నట్టు ఇంట్లోకి వెళ్లి చెప్పిందనుకుంటాను. లోపల్నుంచి ఇద్దరు పోలీసులు వచ్చి నన్ను పట్టుకున్నారు."

"ఇప్పుడెక్కణ్ణుంచి ఫోన్ చేస్తున్నావ్?"

"టూ-టవున్ పోలీస్‌స్టేషన్ లాకప్పులోంచి."

మూడో ఫోను వచ్చేసరికి కొన్త ఆలస్యం అయింది. అయితే మిగతావాళ్లలా కాకుండా ఈ కుర్ర వాడు మొత్తం వివరాలన్నీ సేకరించి ఫోన్ చేసేడు. రేవంత్ ఫోన్ ఎత్తుకోగానే విపులంగా చెప్పాడు. "నేను ఫాలో అయిన అమ్మాయి పేరు అరవింద. ఆనందా శ్రమ్ హోటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ మానేజింగ్ డైరెక్టరు కూతురు. చాలా చురుకైన అమ్మాయి. పెద్ద పెద్ద కళ్లూ, ఎప్పుడూ పెదాలమీద నవ్వూ..."

రేవంత్ విసుగ్గా, "అవన్నీ అక్కర్లేదు. మిగతా వివరాలు చెప్పు చాలు," అన్నాడు.

"అరవింద బి.యస్సీ. పాసయింది. హైస్కూలు రామాపురం స్కూలు. కాలేజి చదువు అనంతపురం సాయిబాబా కాలేజీ. అమ్మాయికి గిటార్ అంటే ఇష్టం."

"రమ్య గురించి ఏమి..." రేవంత్ మాటలు వినలేదు.

"అరవింద అక్కినేని నాగేశ్వర్రావ్ అంటే పడి చస్తుంది. అ-అ గొప్ప కాంబినేషన్. సినిమాలు తెగ చూస్తుంది. అందులోనూ నాగేశ్వర్రావ్ సినిమా అయితే మొదటిరోజే తప్పదు. కలం స్నేహం అంటే ఇష్టం. జీన్స్ అంటే ఇష్టం. కొబ్బరి చట్నీ అంటే ఇష్టం."

"ఒర్ త్రాష్టుడా... రమ్య..."

"వాళ్ల నాన్నకి ఒక్కతే కూతురు. డబ్బు ధారాళం గా ఖర్చు పెడుతుంది. ఇప్పుడీ టిఫిన్ బిల్లు కూడా తనే ఇస్తానని పేచీ పెడుతోంది."

రేవంత్ ఉలిక్కిపడి, "టిఫిన్ బిల్లేమిటి?" అన్నాడు అర్థంకానట్టు.

"రెస్టారెంట్ నుంచి మాట్లాడుతున్నాను."

"అమ్మాయి ఎక్కడుంది?"

"నా పక్కనే."

"మూర్ఖుడా! నే చెప్పిన విషయం ఏమైంది?"

"ఆ అమ్మాయి కారుని నేను ఫాలో అవటం చూసి వెనక్కి తిరిగి నవ్వింది బాస్. నవ్వాను. వర్షం కురిసింది. ప్రకృతి పిలిచింది. స్నేహితులమయి పోయాం. ఆ అమ్మాయే ఈ వివరాలన్నీ చెప్పింది."

"ఈ వివరాలన్నీ నాకెందుకు? రమ్య ఫోన్ నెంబర్..."

"క్షమించు. నేనూ అరవింద గాఢంగా ప్రేమించు కుంటున్నాం. ప్రేమలో మోసానికి తావులేదు. నీ గర్ల్ ఫ్రెండ్ గురించి అడిగితే ఆ అమ్మాయికి అనుమానం రావచ్చు. అలా వచ్చిన క్షణం బ్రతకలేను."

"నేను నీ కీళ్లు విరిచెయ్యదల్చుకున్నాను," కోపాన్ని అణుచుకుంటూ అన్నాడు రేవంత్.

"విరిచెయ్యి బాస్! ప్రేమ త్యాగాన్ని కోరు తుంది."

"నీ ప్రేమ తగలెయ్య. మీరు కలుసుకుని అర గంట కూడా కాలేదుకదా!"

"సీత శ్రీరాముణ్ణి ప్రథమ వీక్షణంలో ప్రేమిం చింది. శకుంతల దు... దు... దు..."

"దుష్యంతుణ్ణి."

"ఆఁ... దుష్యంతుణ్ణి మొదటి చూపులో ప్రేమించింది. ప్రేమ కాలాన్ని గుర్తించదు. ఒకరి కళ్ల లోకి ఒకరు చూసుకుంటూ ఎంత కాలమైనా గడపటం ప్రేమికుల లక్షణం. క్షమించు బాస్. ఫ్రెష్ రూమ్‌లో ఉన్నా. ఆ మాత్రం విరహం భరించలేని అరవింద బయట నుంచి పిలుస్తోంది వెళ్లాలి," ఫోన్ పెట్టేసేడు.

రేవంత్ కూడా ఫోన్ పెట్టేసి జుట్టు పీక్కున్నాడు. తన ప్లాన్ ఫలించేలా లేదు. ఒకడు జైల్లోనూ, ఇంకొకడు అమ్మాయి కౌగిలిలోనూ బందీలైపోయారు. ఏం చేయాలా అని ఆలోచిస్తూ ఉండగా నాలుగో ఫోన్ మ్రోగింది. ఈ కుర్రవాడు సిన్సియర్‌గా ఇంగ్లీషులో అన్నీ చెప్పాడు. "నేను ఫాలో అయిన అమ్మాయి పేరు భానుమతి. వయసు పద్దెనిమిదే అయినా రెండు నవలలూ, అయిదు కథలూ వ్రాసిందట. ఎస్సెల్సీ వరకూ రామాపురంలో చదువుకుని తరువాత చదువు మానేసి రచనావ్యాసంగంలోకి దిగింది. ఈ విషయం తెలియగానే ఆమె అభిమానిగా సరాసరి ఇంట్లోకి వెళ్లిపోయాను. నా పని సులువైంది."

"కానీ నీకు తెలుగు చదవటం రాదు కదా."

"కేవలం ఆమె మాట్లాడుతూ ఉంటే నేను వినటమే జరిగింది కాబట్టి ఆ ప్రమాదమేమీ రాలేదు. మూడు పుస్తకాలు చదివింది. మధ్యలో రెండుసార్లు కాఫీ కూడా ఇచ్చింది."

"ఆ విషయాలు సర్లే. మనకు కావల్సినవి చెప్పు. ఆ అమ్మాయి అభిరుచులు ఏమిటట."

"వీణ అంటే ఇష్టం. సితార వింటూ గంటల తరబడి ఉండిపోవాలని అనిపిస్తుందట. కవిత్వమూ, పెయింటింగులలో కొద్దిగా ప్రవేశం ఉందట. ముగ్గులూ, అల్లికలలో ఉత్సాహం, క్రికెట్ అంటే ఇష్టం. బాలమురళీకృష్ణ కీర్తనలూ... ఇంకా చాలా చెప్పింది. అన్నీ విన్న తరువాత ఏది ప్రవేశమో, ఏది ఇష్టమో? ఏదీ నాకర్థం కాలేదు."

"వీటివల్ల మనకేమీ లాభంలేదు, ఇంకేమయినా వివరాలున్నాయా?"

"వివాహంపట్ల ఈమెకి చాలా చిత్రమైన అభి ప్రాయాలున్నాయి. అసలు పెళ్లి చేసుకోదట. ఒకవేళ చేసుకున్నా తరువాత భర్తని వదిలేస్తుందట. ఈ ప్రపంచంలో గొప్ప గొప్ప వాళ్లందరూ అవివాహితులూ, భాగస్వామిని వదిలేసినవారూ, లేక పెళ్లయిన తరువాత పరాయి స్త్రీలతో సంబంధాలు పెట్టుకున్న వారేనట. చెప్పొద్దూ... ఈ అమ్మాయికి తొందరగా పెళ్లయితే బావుణ్ణు అనిపించింది. చాలా విశాలమైన భావాలు," అని మళ్లీ చేస్తానంటూ ఫోన్ పెట్టేసేడు.

రేవంత్‌కి ఏమీ తోచలేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టు ఉంది. జేమ్స్ నుంచి మళ్లీ ఫోన్ వచ్చింది. "ఈ ఇంట్లో ప్రవేశించటమే కష్టంగా ఉంది గురూ! గంటనుంచీ ప్రయత్నిస్తున్నా కుదరటం లేదు. వీళ్లు చాలా సనాతనుల్లా ఉన్నారు," నిస్సహాయంగా అన్నాడు.

"మరేం చేద్దాం."

"అదే నాకూ అర్థం కావటం లేదు."

"జేమ్స్. ఒక పని చెయ్యి."

"ఏమిటది?"

"పాతవిద్యార్థుల సంఘం తరపున ఒక మీటింగు పెడుతున్నట్టు విద్యార్థి నాయకుడిగా వెళ్లు."

"కానీ ఆమె ఏ స్కూల్లో చదివిందో తెలీదు కదా. అందులోనూ ఏడెనిమిది సంవత్సరాల క్రితం."

"రామాపురం స్కూలు అని చెప్పు."

"కానీ..."

"చీకట్లో బాణం వేద్దాం. ఆఖరి బాణం. ప్రయత్నించు జేమ్స్," అని ఫోన్ పెట్టేసేడు. ఆ తరువాత ఒక్కొక్క క్షణమూ టెన్షన్‌తో గడిచినయ్. మొదటి ఇద్దరు అమ్మాయిలూ ఆ స్కూల్లోనే చదివారు కాబట్టి మూడో అమ్మాయి కూడా అదేచోట చదివి ఉంటుందన్న సుదూరమైన ఆలోచన.

మూడూ పది... మూడుం పావు... ముళ్లమీద కూర్చున్నట్టు ఫోన్ వేపే ఆతృతగా చూస్తున్నాడు. అతడి ఓపికని పరీక్షిస్తున్నట్టు ఫోన్ ఎంతసేపటికి మ్రోగటం లేదు.

స్నేహితుడిని పోలీసుస్టేషన్నుంచి బైటకు తీసుకొని రావటం ఒక పని మిగిలి ఉంది. ఆ విషయం జేమ్స్‌కి చెప్పాలి. ఈ లోపులో ఎయిర్‌పోర్టుకు ఫోన్ చేసి కనుక్కుంటే, 'ఢిల్లీ ఫ్లయిట్ అయిదింటికే బయల్దేరుతుంది.లేటు లేదు,' అన్నారు. అతను ఫోన్ పెట్టెయ్యగానే ఫోన్ మ్రోగింది.

జేమ్స్!

"నువ్వెలా కనుక్కున్నావో తెలీదుకాని గురూ... ఆ అమ్మాయి చదివింది రామాపురంలోనే," అన్నాడు ఉద్వేగం నిండిన కంఠంతో.

రేవంత్ సంభాషణ కొనసాగించలేదు. ఫోన్ పెట్టేసేడు. ఇక్కణ్ణుంచీ ప్రతి నిముషం విలువైనదే. నాలుగున్నరకల్లా ఎయిర్‌పోర్ట్‌లో ఉండాలి. అప్పుడే మూడున్నర కావొస్తోంది.

రామాపురం సిటీకి పదిహేను కిలోమీటర్ల దూరంలో మిలిటరీ ఏరియా అవతల ఉంది. చాలా పురాతనమైన, మంచి స్టాండర్డ్స్ ఉన్న ఇంగ్లీషు మీడియం స్కూలు. వెళ్లి ఎంక్వయిరీ చెయ్యాలి. గంటలో ఇదంతా సాధ్యమా? వెళ్లటానికే పావుగంట పడుతుందే. రేవంత్ మరి ఆలోచించలేదు. సరిగ్గా రెండు నిముషాలు తరువాత అతడి కారు రామాపురం వైపు దూసుకుపోతోంది.

అతడు రామాపురం చేరుకునేసరికి పావుతక్కువ నాలుగయింది. ఈ లెఖ్ఖన... అక్కడ పని పావుగంటలో ముగించుకోవాలి.

అతడికి ఆ అమ్మాయిని పట్టుకోవాలని ఎంత బలంగా కోరిక కలిగిందంటే, అసలు ఢిల్లీ ప్రయాణమే మానుకుందామని అనుకుంటున్నాడు. పోలన్స్కీతో ఆడటంకన్నా ఈ అమ్మాయితో పందెం గెలవటమే గొప్ప సవాల్‌గా కనిపిస్తోంది.

అంతలోనే తన ఆలోచనకు నవ్వొచ్చింది. స్వలాభం కోసం ఇలాటి ఆలోచన రావటమే తప్పు.

ఆలోచనల్లతోనే స్కూలు కాంపౌండులోకి కారు తీసుకెళ్లాడు. ఆరోజు స్కూలుకి శలవనుకుంటా. ఆటస్థలం, వరండా అంతా నిర్మానుష్యంగా ఉంది. సాయంత్రపు ఎండకి, స్తంభాల నీడలు పొడవాటి వరండా మీద నిలువుగా పడుతున్నాయి. అతడు నడుస్తోంటే అతడి మొహం మీద పడే వెలుగునీడలు అతడి మనసులో కదిలే అస్పష్టమైన ఆశానిరాశల్లాగే ఉన్నాయి.

గెలుస్తాడా?

అదృష్టవశాత్తు ఆఫీసుగది తెరిచే ఉంది. అతడు లోపల ప్రవేశించాడు.

విశాలమైన హాలు. దాదాపు పది బల్లల దాకా ఉన్నాయి. ఒక మూల బల్ల దగ్గర అరవై ఏళ్ల ముసలివాడిలా కనబడుతూన్న నలభైఏళ్ల సగటు భారతీయ గుమాస్తా కూర్చొని, తలెత్తకుండా పని చేసుకుంటున్నాడు. అతడి దగ్గిరగా వెళ్లి ఎదురుగా నిల్చుని నెమ్మదిగా దగ్గాడు.

అలవాటయిపోయిన కంఠంతో, "కూర్చో అమ్మాయ్," అంటూ తలెత్తి రేవంత్‌ని చూసి ఆశ్చర్యపోయి, "అరె నువ్వెలా వచ్చావ్? మొగాళ్లని మెయిన్ గేటు దగ్గరే దర్వాన్ ఆపుచేస్తాడే," అన్నాడు.

"గేటు దగ్గిర ఎవరూ లేరు సార్!" నమ్రత నిండిన కంఠంతో అన్నాడు రేవంత్.

"చెప్పబ్బాయ్! నీకేం కావాలి?"

రేవంత్ జేబులోంచి చేతిరుమాలు తీసుకుని కళ్లు తుడుచుకున్నాడు. మరింత దుఃఖం పొంగింది.

ముసలాయన కంగారుపడ్డాడు. "ఏమయిందబ్బాయ్? ఏమైంది?" కుర్చీలోంచి లేస్తూ అడిగాడు.

"నా చెల్లి చచ్చిపోయింది సార్!" వెక్కిళ్ల మధ్య అన్నాడు.

"అయితే ఇక్కడికి వచ్చి ఎందుకేడుస్తావ్?" అన్లేదు. సానుభూతిగా రేవంత్ వైపు చూస్తూ "ఎప్పుడబ్బాయ్?" అని అడిగాడు.

"వారం రోజులయింది. ఒక్కగానొక్క చెల్లి. మా అమ్మకి ఒక్కతే కూతురు. మానాన్నక్కూడా."

ఆయన రేవంత్ వైపు జాలిగా చూశాడు. కాసేపటికి రేవంత్ తేరుకొని, "క్షమించండి, మీ పని పాడుచేశాను," అన్నాడు.

"ఎవరబ్బాయ్ నీ చెల్లెలు?"

"అరవింద అని... మీ స్కూల్లోనే చదివింది."

'నేను నీకే సాయం చెయ్యగలను?' అన్నట్టు చూసి, "అలాగా" అన్నాడాయన.

రేవంత్ గొంతు సర్దుకున్నాడు. "ఒక్కగానొక్క చెల్లెలు సార్! మేమందరం ఎంతో అల్లారుముద్దుగా పెంచాం. ప్చ్. ఖర్మెవరూ తప్పించలేరు కదా!"

"బాధపడకు నాయనా! చనిపోయిన వాళ్లందరూ అదృష్టవంతులే."

"అరవింద చనిపోతూ తన ప్రాణమిత్రురాలికి ఈ విషయం చెప్పమంది సార్. ఆ స్నేహితురాలి చిరునామా దొరకటం లేదు."

"ఎవరా స్నేహితురాలు."

"పూర్తి పేరు తెలీదండీ. ముద్దు పేరు రమ్య అనుకుంటా. అప్పటికే అరవిందకి ఎగశ్వాస ప్రారంభమయింది. ర... ర... రా... అని అంటూంటే ప్రాణం పోయింది," అంటూ బావురుమనబోయి ఎక్కువ డ్రామా బావోదని నిభాయించుకున్నాడు.

"మ్చ్... ప్రాణం పోయినప్పుడు కూడా తల్చుకున్నదీ అంటే వాళ్లెంత దగ్గిర స్నేహితులో కదా!"

"అవున్సార్! అందుకే ఇంత కష్టపడాల్సి వస్తుంది. ఈ విషయంగానీ ఆ అమ్మాయికి తెలియపరచకపోతే నా చెల్లెలు ఆత్మ క్షో...భి...స్తుం...ది. రేపు కర్మ రోజున పిండాన్ని కాకులు కూడా ముట్టవు సార్!" అంటూ కుమిలిపోయేడు- తన నాటకం ఆ అమ్మాయిలకి తెలిసిందంటే తనని ముక్కలుగా కోసి అదే కాకులకి వేయటం ఖాయం అనుకుంటూ.

రేవంత్ భుజంమీద ఓదార్పుగా చెయ్యి వేశాడు. "బాధపడకు. నేనేం చెయ్యగలనో చెప్పు."

"పిల్లలున్నవారు, నా బాధని అర్థం చేసుకోగలిగారు."

"కానీ మా పిల్లలెవరూ చచ్చిపోలేదు నాయనా. ఆరుగురూ బ్రతికే ఉన్నారు."

రేవంత్ కంగారుపడి, "అబ్బెబ్బే. నా ఉద్దేశం అది కాదు సార్. ఆరేడు సంవత్సరాల క్రితం అరవింద ఈ స్కూల్లోనే చదివింది. కాబట్టి ఆ సంవత్సరపు అటెండెన్స్ రిజిష్టర్ తీసి అందులో 'ర' కారంతో ప్రారంభం అయ్యే అమ్మాయి పేరు చూడాలి. ఆ పేరు బట్టి తండ్రి పేరూ అడ్రసూ కనుక్కోవాలి. ఇదంతా ఎంతో క్లిష్టమైన పని అని నాకు తెలుసు. కానీ పిండం... కాకులు..."

ఆయన కదిలిపోయి, "పర్లేదులే నాయనా! కష్టమేముంది. చూద్దాం," అంటూ లేచాడు. ఇద్దరూ స్టోర్ రూమ్ తాళం తీసి లోపల ప్రవేశించారు. భారత దేశపు ఆర్థికవ్యవస్థలా ఉందా గది.

లైటు వేసి పాత రికార్డులు వెతకటం మొదలు పెట్టాడు. అప్పటికే పది నిముషాలు గడిచాయి. రేవంత్ వాచీ చూసుకుని ఉలిక్కిపడ్డాడు. ఇంకా అయిదు నిముషాలు మాత్రమే ఉంది. అయిదు నిముషాల్లో బయల్దేరకపోతే విమానాన్ని అందుకోలేడు.

"ఆరు సంవత్సరాల క్రితమో? అయిదు సంవత్సరాల క్రితమో నీకేమైనా జ్ఞాపకం ఉందా?"

"రెండూ చూడాలండి."

అయిదు సంవత్సరాల క్రితపు రిజిష్టర్ చూశాడు. అందులో లేదు. ముందు సంవత్సరంది తీసి చూశాడు. అందులోనూ లేదు. దాని ముందు సంవత్సరానివి అటక మీదున్నాయి. పాపం ముసలాయన స్టూలు పట్టుకుంటే రేవంత్ ఎక్కి తీసేడు. తెల్లబట్టలు దుమ్ముతో గోధుమ రంగుకి మారేయి.

ఈ రిజిష్టర్లోగానీ లేకపోతే ఇక పందెం ఓడిపోయినట్టే అనుకున్నాడు. ఆ సంవత్సరం నాలుగు సెక్షన్ల రిజిష్టర్లు. ముసలాయన 'ఏ' సెక్షన్ వెతుకుతూ ఉంటే,

రేవంత్ 'బి' తాలూకు వెతకసాగేడు.

"ఆ దొరికింది," అని ఇద్దరూ ఒకేసారి అంటూ తలెత్తి చూశారు.

"ఏ సెక్షన్లో కె. అరవింద అని ఉంది."

"బి సెక్షన్లోనూ ఉంది," అన్నాడు రేవంత్ నిస్సహాయంగా.

"అయితే ఒక పని చేద్దాం. అప్లికేషన్ ఫారం తీస్తే అందులో మీ నాన్నగారి పేరు తెలుస్తుంది కదా!"

గొంతులో ఏదో అడ్డుపడ్డట్టు రేవంత్ జవాబు చెప్పక ముందే ముసలాయన పాత ఫైలు ఒకటి తీసి అప్లికేషన్లు బైటకి లాగేడు. ప్రతీ అప్లికేషన్‌కు ఫోటో ఉండటంతో రేవంత్ తేలిగ్గా ఊపిరి పీల్చుకుని, తను కూడా చూడటం మొదలుపెట్టాడు.

సగం తీసేక ఒక అప్లికేషన్‌లో ఫోటో చూసి, రేవంత్ సంభ్రమాశ్చర్యాలతో, "ఇదే," అని అరిచాడు. అతడు ఆనందంలో అరచిన అరుపుకి గది కంపించింది.

బయటకు లాగి, "ఇదేనా?" అన్నాడు ఆయన.

"ఇదే! ఈ అమ్మాయే," ఎగ్జయిట్‌మెంట్ నిండిన కంఠంతో అన్నాడు రేవంత్.

"తప్పు నాయనా. చెల్లెల్ని అలా అదీ, ఇదీ సంబోధించకూడదు. ఇంతకీ ఏ సెక్షనూ?" అంటూ అప్లికేషను పరిశీలించి, చూసి, "ఇదేమిటి? దీనిమీద భానుమతి అని వ్రాసుంది?" అని ప్రశ్నించాడు.

ఒక్క క్షణం రేవంత్ దెబ్బతిన్నా, వెంటనే రెట్టించిన ఉత్సాహంతో "ఆ అమ్మాయి భానుమతే నండి. మా ఇంటికి అప్పుడప్పుడూ వస్తూ ఉంటుంది. రచనలు కూడా చేస్తుంది. మనం సత్యానికి చాలా దగ్గిరగా వచ్చాం" అన్నాడు.

ఆయన అప్లికేషన్ కళ్ల దగ్గిరగా పెట్టుకొని పరికిస్తూ, "...కానీ ఈమెది సెక్షన్ 'సి' కదా," అన్నాడు.

రేవంత్ వాక్ప్రవాహం చటుక్కున ఆగిపోయింది. "అయితే అరవింద అనే ఇంకో పేరు 'సి' లో ఉందేమో," అన్నాడు జావకారిపోతూ.

మళ్లీ వరసగా ఫోటోలు చూస్తుంటే ఇంకో తెలిసిన మొహం కనబడింది.

"ఈమెవరు?"

"పోలీసాఫీసరుగారి కూతురు కాత్యాయిని. ఈమె కూడా మీ ఇంటికి వస్తూ ఉండేదా?"

రేవంత్ నీరసంగా తల ఊపాడు. నిజానికి ఇంత దగ్గిరకు వచ్చినందుకు సంతోషించాలోలేదో కూడా తెలియటం లేదు. చివరికి అరవింద పేరు 'ఎ' సెక్షన్‌లో కనబడింది. కానీ ఫోటో వేరు.

"అందరూ ఒకే సెక్షనులో చదవాలని రూలేం ఉందబ్బాయ్? 'సి' డివిజన్లో భానుమతి 'ఎ' సెక్షన్‌లో నీ చెల్లెలికి స్నేహితురాలయినప్పుడు 'డి' డివిజన్లో మరో స్నేహితురాలు ఉండొచ్చుగా."

"ఉండొచ్చు. ఒక్క డివిజనేం ఖర్మ? మొత్తం స్కూల్లోనే ఎక్కడైనా ఉండొచ్చు," అన్నాడు కసిగా.

ఆయన దాన్ని అంతగా పట్టించుకోకుండా, "మొదటి అక్షరం ఏమన్నావ్? 'ఆర్' కదూ ఉండు మొత్తం నాలుగు సెక్షన్లలో ఆ పేరున్నవాళ్లు ఎంత మంది ఉన్నారో వెతుకుదాం. ఒకటి... ఆఁ... ఇదిగో ఇదొకటి... ఇక్కడొకటి... నాలుగు... అయిదు... సెక్షన్ 'ఎ'లో అయిదు. ఇక సెక్షన్ 'బి' చూద్దాం. రెండు... మూడు... సెక్షన్ 'సి' మొత్తంలో ఆరు. ఇక 'డి' చూస్తే... అంటూ ఏదో చెప్పబోతూ ఉంటే బైట కారు స్టార్టయిన ధ్వని వినిపించింది. ఆయన తలెత్తేసరికి ఎదురుగా రేవంత్ లేడు.

కారు విసురుగా పోనిస్తూ, ఇంగ్లీషులో నాలుగక్షరాల్లోనూ, తెలుగులో రెండక్షరాలతోనూ ఉన్న ఒక మాటతో తనను తనే తిట్టుకున్నాడు.

ఇంకా ఉంది



# చిన్ని కవితలు

## కవి యాకూబ్

**1**

పొద్దున్నే
వాకిట్లో రెండు పిట్టలు
వచ్చి వాలాయి.

వాటితో ఆడుకోడానికి
కిరణాలు
ఎక్కడ్నుంచో రానే వచ్చాయి.

**2**

నిన్నటిలోంచి ఇవ్వాళ్టిలోకి
ప్రయాణిస్తున్నప్పుడు
విశ్రాంతి వృక్షంలా సేదతీర్చింది
రాత్రి.

ఆ చెట్టుమీద
ఎన్ని కలల పక్షులో!

**3**

ప్రేమను
పంచినంత కాలం
తీసుకున్నావు.

ఇప్పుడు
నాకు అవసరం ఉంది
తిరిగి కొంచెం ఇవ్వవా!?

**4**

తెల్లారిందని అలారం
'కిచ కిచమని' మని లేపుతుంది.
నిద్రకళ్లలో తేలియాడుతూ
సగం కల.

పక్షుల పాటల్ని
వెలివేసింది నగరం.
లేవకతప్పని తిప్పలను
గుర్తుచేస్తూ కిచకిచల అలారం.

**5**

క్యాలెండర్ –
కాలానికి, జీవితానికి నడుమ
వంతెన.
తేదీలు –
గుప్పిట నుంచి జారిపోయే
ఇసుక రేణువులు.

**6**

ఎప్పుడో ఒకప్పుడు
అన్ని రంగులూ వెలిసిపోతాయి.
మిగలాల్సిందేదో అదే
మిగుల్తుంది.

**7**

కవిత రాద్దామని కూచుంటాను.
ఎదురుగా కవితలన్నీ
ముందు మమ్మల్ని చదవమని
మారాం చేస్తుంటాయి.
హ్మ్!

**8**

కవిత్వం :
నిన్ను నీకే
పరిచయం చేసే
అద్దం

**9**

మనం పని అప్పగించి
అక్కడ్నుంచి తప్పుకుంటే
వాళ్లు చేసుకుపోతారు.
మనకన్నా వాళ్లే
చెమటోడుస్తారు.

చేయాల్సిందల్లా
వాళ్లను నమ్మడం
వాళ్ల శ్రమని గౌరవించడం
వాళ్లను మనుషులని గుర్తించడం

**10**

కవిత్వం –
ఆలోచనకు శూన్యానికి మధ్య
విస్తరించిన వంతెన.



యాకూబ్ కవిగా సుప్రసిద్ధుడు. దాదాపు నలభై సంవత్సరాలుగా కవితారచన చేస్తున్నారు. ఆరు కవితాసంపుటాలు, రెండు వ్యాస సంపుటాలు ప్రచురించి తెలుగు కవిత్వంలో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్నారు. కవిసంగమం సంస్థను స్థాపించి వందలాది యువకవులను తయారుచేసిన ఘనత యాకూబ్‌ది. అనేక ప్రతిష్టాత్మక పురస్కారాలు పొందారు. హైదరాబాద్ బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్షుడు. తెలుగు అధ్యాపకుడిగా రిటైరయ్యి, హైదరాబాదులో నివాసం.

# తానా నవలల పోటీ - 2025

## ఉత్తమ నవలకు 2 లక్షల రూపాయల బహుమతి

ఉత్తర అమెరికా తెలుగు సంఘం – తానా (TANA) ప్రతి రెండేళ్లకు ఒకసారి నిర్వహించే నవలల పోటీని ఈ సంవత్సరం కూడా రెండు లక్షల రూపాయల బహుమతితో కొనసాగించాలని తానా కార్యవర్గం నిర్ణయించింది. 1997 నుంచి మధ్యలో కొంతకాలం విరామంతో తానా నవలల పోటీ నిర్వహిస్తోంది. 2017 నుంచి తానా తిరిగి నిర్వహించిన నవలల పోటీలో బహుమతికి ఎన్నికైన ***శప్తభూమి, నీల, ఒంటరి, కొండపొలం, మున్నీటి గీతలు, అర్ధనారి*** నవలలు సాహితీలోకంలో ఒక కదలికను తీసుకొచ్చాయి. శప్తభూమి నవలకు కేంద్ర సాహిత్య అకాడెమి పురస్కారం లభించింది. కొండపొలం నవల సినిమాగా రూపొందింది. మున్నీటి గీతలు నవల త్వరలో అరేబియన్ కడలి పేరిట వెబ్ సిరీస్‌గా రాబోతోంది. తెలుగు నవలారంగంలో కొంతకాలంగా కనబడుతున్న స్తబ్ధతకు ఈ పోటీల వల్ల సడలింపు వచ్చింది. ఈ వాతావరణానికి కొనసాగింపుగా, 2025 జులై 3, 4, 5 తేదీలలో డిట్రాయిట్‌లో జరగనున్న 24వ తానా మహాసభల సందర్భంగా మరొకసారి తానా నవలల పోటీని ప్రకటిస్తోంది. తెలుగు సాహిత్యంలోనూ, ప్రపంచ సాహిత్యంలోనూ కలకాలం నిలబడే నవలలను వెలికి తీసుకురావాలనే తానా ప్రయత్నానికి స్పందించి ఈ పోటీలో పాల్గొనవలసిందిగా తెలుగు రచయితలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం.

### నిబంధనలు

- నవలలు తెలుగు జీవితాన్ని ప్రతిబింబించాలి.
- ప్రపంచంలోని ఎక్కడివారయినా ఈ పోటీకి నవలలు పంపించవచ్చు.
- నవలకు పేజీల పరిమితి లేదు.
- బహుమతికి ఎన్నిక కాని నవలలను తిప్పిపంపడం సాధ్యంకాదు. కాబట్టి జిరాక్స్ కాపీలు కూడా పంపవచ్చు.
- నవలలు తమ స్వంతమని, అనువాదాలు, అనుసరణలు కావని, ఇంతకుముందు ఎక్కడా ప్రచురితం కాలేదని, ఎక్కడికీ ప్రచురణకు పంపలేదని, తానా పోటీ ఫలితాలు వచ్చేవరకూ ఏ ప్రచురణకు, పోటీకి పంపబోమని పేర్కొంటూ హామీపత్రాన్ని జతచేయాలి.
- నవలలు వీలైనంతవరకూ డిటిపి చేసినవి పంపాలి. చదవడానికి అనువుగా ఉన్న చేతివ్రాత నవలలు మాత్రమే పరిశీలించబడతాయి.
- డిటిపి చేసిన నవలలను **tana.novel.2025@gmail.com**కు పంపవచ్చు.
- నవలల పై రచయిత పేరు, చిరునామా ఉండకూడదు. అవన్నీ కవరింగ్ లెటర్ పైనే ఉండాలి.
- నిర్వాహకుల నిర్ణయాలపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు. వివాదాలన్నింటినీ అమెరికాలోని మేరీలాండ్ రాష్ట్ర న్యాయపరిధిలో పరిష్కరించుకోవాలి.
- **బహుమతి పొందిన నవల ఉన్నత ప్రమాణాలను అందుకునేటట్లుగా ఉండాలన్నది తానా ఆకాంక్ష. ఆ ప్రమాణాలను అందుకునే నవలలు పోటీకి రాని పక్షంలో బహుమతి ఇవ్వకపోవడం కానీ లేదా బహుమతి మొత్తాన్ని తగ్గించడం కానీ, ఒకటి కంటే ఎక్కువ నవలల మధ్య పంచడం కానీ తానా నిర్ణయం ప్రకారం జరుగుతుంది.**
- **బహుమతికి ఎన్నికైన నవల మొదటి రెండు ముద్రణలను, ఇతర పారితోషికం ఏమీ లేకుండా ప్రచురించే హక్కు తానాకు ఉంటుంది.**

---

**రచనలు అందవలసిన ఆఖరు తేది: 15 ఏప్రిల్ 2025**

---

*రచనలు పోస్టులో పంపవలసిన చిరునామా*

**అక్షర క్రియేటర్స్, ఎజి–2,**
**‘ఎ’ బ్లాక్, మాతృశ్రీ అపార్ట్‌మెంట్స్,**
**హైదర్‌గూడ, హైదరాబాద్–500029.**

*ఇతర వివరాలకు సంప్రదించండి*

**ఫోన్స్: 98493 10560**
**99496 56668**
**Email: tana.novel.2025@gmail.com**

**నిరంజన్ శృంగవరపు**
తానా అధ్యక్షులు

**జంపాల చౌదరి**
కార్యక్రమ నిర్వాహకులు

**చంద్ర కన్నెగంటి**
తానా ప్రచురణల కమిటీ అధ్యక్షులు




ఎమ్వీ పోయిన జ్ఞాపకాలు

# మా ఊళ్ళలో సినిమా హాళ్ళు

హాయిగా భోజనాలు చేసిన సబ్బెళ్ల శేషారెడ్డిగారి ఇంటిల్లిపాదీ అందంగా ముస్తాబయ్యేక సవ్వారీ బండెక్కి రెండో ఆట సినిమాకెళ్తుంటే ఎద్దుల కాళ్లకి కట్టిన మువ్వలు సందడే సందడి చేస్తున్నాయి. బండిలోపల కూర్చున్న ఆడోళ్లూ మగోళ్లూ ఇవ్వేళ చూడబోతున్న ఎన్టీవోడి *బందిపోటు* సినేమా గురించి తెగ మాటాడుకుంటా ఒకటే ఇదయిపోతన్నారు.

చెల్లూరు సుగర్ ఫ్యాక్టరీలో పనిచేసే కోరి నారాయుడు డ్యూటీ దిగి అప్పుడే వచ్చేడు తన సువేగా బండి మీద. అప్పటికే తయారయిపోయున్న భార్య సూర్యవేణి వేణీళ్లు తోడేసింది. స్నానం చేసి తినేసేకా షోగ్గా తయారైపోయి పెళ్లాన్ని బండెనకాలెక్కించుకుని బయల్దేరేడు కొత్తగా వచ్చిన *గూఢచారి 116* సినేమాకి.

అప్పుడే వచ్చి ఆగిన పెద్ద (మా వూరి కాలవగట్టు మీద స్టేండ్‌లో ఫేమస్ రిక్షావోడు) రిక్షాని కాశీగారింటి ముందాపి బెల్ కొడ్తున్నాడు.

మనవడితో పాటొచ్చిన ముసలి కాశీగారు, వాళ్లావిడ అప్పమ్మయ కిషోర్ టాకీస్‌లోకి కొత్తగా వచ్చిన *రాజకోట రహస్యం* సినిమాకి బయల్దేరేరు.

చిన్నప్పట్నుంచి మా వూళ్లో నేను చూసిన ఇలాంటి అనుభవాలెన్నో.

అసలు నా చిన్నప్పటి రోజుల్లో కెళ్తే...

*




ఆ రాత్రిపూట వెదురుపాక సావరం అవతలున్న ఆ చింతచెట్టు దగ్గరకొచ్చేకా, "గబగబా నడు," అంది మా అమ్మ.

తనతోపాటు నడుస్తున్న ఆడోళ్లకి ఏవర్థమైందోగానీ, "ఇదేనా ఆ చోటు," అనుకుంటా పెద్దపెద్ద అంగలేస్తున్నారు. చాలా దూరవెళ్లేకా అడిగేను మా అమ్మని, ఎందుకా చింతచెట్టు దగ్గర పెద్ద అంగలెయ్యమన్నావని.

"అర్ధరాత్రప్పుడు కిర్సనాలు డబ్బాల్ని సైకిలుకి కట్టుకొస్తున్న కోముట్ల కుర్రాడ్ని చింతచెట్టు కిందే చంపేసేరా మధ్య. అప్పట్నుంచి దెయ్యవైనా కుర్రోడు రాత్రుళ్లు ఈ దారిలో వచ్చీపోయే వోళ్లకి కనపడ్తున్నాడు," అంది.

మా పక్కనున్న మాణిక్యం, "కొందరికైతే రేకు డబ్బాల చప్పుళ్లు, డొక్కు సైకిలాగిన చప్పుళ్లు వినిపిస్తున్నాయంట... ఇందాక నాకు వినిపించినియ్యిలప్పా," అంది.

"అవునా," అంది ఆ మాణిక్యాన్ని అంటుకుపోయి నడుస్తున్న ఇజీలక్షి.

కొరిపాలెం వెంకటేశ్వరా టాకీసులోకొచ్చిన అమరశిల్పి జక్కన సినిమాకెళ్తున్న మా అమ్మ కూడా వస్తానని గొడవచేస్తే నన్నూ తీసుకు బయల్దేరేరు.

ఆ వూళ్లోకొచ్చేం.

దూరంనించి నమో వెంకటేశా... పాట. మా నడకల్లో పెరిగిన ఆత్రం.

"అందాల బొమ్మతో ఆటాడనా... ఎవరోగానీ భళేగా పాడిందిగదా పాట..."అని మా అమ్మ అంటుంటే నాక్కూడా బాగుందనిపించింది... రేలంగోడి కామెడీకి హాల్లో వోళ్లంతా నవ్వేస్తుంటే నాకూ నవ్వొచ్చేసింది. అప్పుడప్పుడే వివరం తెలుస్తున్న నేను చూస్తున్న రెండో సినిమా ఇది.

అసలుకొస్తే నేను చూసిన మొట్టమొదటి సినిమా పందలపాక అనే పక్క ఊళ్లో వెంకటకృష్ణాలో ఆడిన తోబుట్టువులు.

చెల్లూరు సుగర్ ఫ్యాక్టరీలో ఫీల్డ్‌మెన్‌గా పనిచేసే మా చిన్నాన్న ఊలపల్లిలో ఉండేవోడు. పండక్కి మా చిన్నాన్న వాళ్లింటికెళ్తే, "సినేమాకెళ్దాం వస్తావా అబ్బా?" అంటా పక్కింటి అరుగుమీద టైలర్ గనిరాజుగారి కొత్తల్లుడు సైకిలెక్కించుకు తీసుకెళ్లిపోయేడా మేట్నీ ఆటకి.

నాకు బాగా గుర్తు- ఆవేళ కనుమ. పండగలకి అత్తిళ్లకొచ్చే అల్లుళ్లకి కొత్త బట్టలు కట్టేసుకుని సినేమాలకెళ్లి పోడమే పండగంటే. జనంతో నిండిపోయిన ఆ పందలపాక సినేమాహాలు నిండా చుట్టలూ బీడీలు కాలుస్తున్న పొగ. వాసన నా చొక్కాకి బాగా అంటుకుపోయింది. మొట్టమొదటిసారి చూడ్డంవల్ల ఆ తెరమీద చూసిన ప్రతిదీ మా గొప్పగా అనిపించేస్తుంది నాకు.

❇

మా నాన్న చెల్లూరు సుగర్ ఫేక్టరీలో పనికి కుదిరిపోయింతర్వాత మమ్మల్ని గోకవరం అవతల మన్యానికి ముఖద్వారం అయిన ఫోక్స్‌పేటనించి పసలపూడి తీసుకొచ్చేసేడు.



*అరకల్లవలస గ్రామంలో సినిమాహాలు*

ఆవేళ మధ్యాన్నం సైకిలెక్కించుకున్న మా నాన్న రామచంద్రపురం రాజుగారి హాల్లో పూలరంగడు సినేమాకి తీసుకెళ్లేడు.

సినేమా అంతా నలుపూ తెలుపు. పాటలు మట్టుకి పంచరంగుల్లో ఉన్నాయి. బుర్రకథ మా వూరి నాజర్ చెప్పినంత గొప్పగా లేదుగానీ బానే వుంది. ఆ మేట్నీ ఆట చూసి తిరిగొచ్చేటప్పుడు రాజుగారి ఐస్ పార్లర్లో చల్లటి మజ్జిగ నిమ్మకాయ, నలగ్గొట్టిన అల్లం జీలకర్ర కలిపి ఉప్పుప్పగా కారంకారంగా వున్న దాన్ని బట్టర్ మిల్క్ అంటారంట. అది నాతో తాగించేక తిరిగొచ్చేటప్పుడు చెప్పేడు. "ద్రాక్షారం (ద్రాక్షారామం) లో పసలపూడి అబ్బనరెడ్డిగారిది లక్ష్మీ టాకీసు అనేసి ఒక సినేమా హాలుంది. అందులో సినేమాకి తీసుకెళ్తానీ సారి," అన్న మా నాన్న తీసుకెళ్లకుండానే చచ్చి పోయేడు.

మేమున్న వీధిలోనే వేపచెట్టు వెనక బ్రాహ్మల దొడ్డిలో వుండేది రవణాల్ల గానుగ. రవణంటే మగోడు కాదు. అయిదేళ్ల క్రితం మొగుడు పోయిన ఆడమనిషి.

సన్నగా రివటలాగ భలేగుండే రవణకి కొత్త సినేమా వచ్చినప్పుడల్లా ఎవరో ఒకళ్లు తోడు కావాలి. ఆ వీధిలో ఆడొర్లొచ్చేవాళ్లు కాదు. ఎవరున్నారా అని వెతుకుతున్నప్పుడు నేను దొరికేను.

నన్నేసుకుని నడిపించుకుంటా ఆ చీకట్లో రెండో ఆటకి తీసుకెళ్లిపోతా వుండేది.

అయితే టిక్కెట్టు తనకి మట్టుకే. సన్నగా వుండే నన్ను గేటు ఇంకా రాకముందే తన లంగాలో దాచేసి తీసుకెళ్లిపోయి ఆ గేటు దగ్గరోడ్ని మాయ చేస్తుండేది.

అలాగ చాలా సినేమాలకి చాలాసార్లు మాయ చేసిన రవణ జ్వాలాద్వీప రహస్యం సినేమా అప్పుడు ఆ కిషోర్ టాకీసులో రామదాసుగారికి అడ్డంగా దొరికి పోయింది.

ఒకప్పుడు హిందీ ఇంగ్లీషు భాషల్లో సినేమాలొస్తే హాలుకి మధ్య గుమ్మం దగ్గర నిలబడ్డ ఒక మనిషి పెద్ద గొంతేసుకుని అందరికీ అర్థమయ్యేలాగ తెలుగులో చెప్పేవోడు. అలాంటాయన ఇప్పటికీ రాంపురం కిషోర్ టాకీస్‌లో వున్నాడు. ఆ రోజులు పోయినియ్యి గాబట్టి తను చేసే పనిగాకుండా హాల్లోనే టిక్కెట్లు అమ్మడం, గేటు దగ్గర టికెట్లు చింపడం లాంటి పనులు చేస్తున్నాడు.

ఆయనే ఈ రామదాసు.

*

పసలపూడి కాలవ దిగువలో వుండే పిచ్చి తాతారెడ్డి షాపులో వెనక మడ్డగర్రు (మడ్ గార్డ్) మీద జి.టి.ఆర్. అని అక్షరాలు రాసున్న పొట్టి సైకిలు అద్దెకి తీసుకున్నానావేళ. జాలీగా తొక్కుకుంటా వంతెన దిగి చెల్లూరెడ్డి భీమేశ్వరా టూరింగ్ టాకీస్ అన్న ఆ తడికెల హాల్లో ఉండమ్మా బొట్టు పెడతా సినేమా చూస్తున్నాను.

చుక్కలతో చెప్పాలని... పాట హీరో కృష్ణగాడు జమున పాడుతుంటే మా వూరి అప్పారెడ్డిగారమ్మాయి నాగలక్ష్మీ నేనూ కల్సి పాడుకుంటున్నట్టు తెగ ఇదయి పోయేను. ఇంటర్వెల్లో హాలు నిండా ఒకటే పొగ, ఒకటే వాసన. చీకట్లో సైకిలు తొక్కుకుంటా వస్తుంటే దారి పొడుక్కీ ఆ పాటే కృష్ణ బదులు నేను, జమున బదులు ఆ నాగలక్ష్మి.

మర్నాడు కొత్త సంతపేటలో నడుచుకుంటా వెళ్తుంటే వాళ్ల మేడలోంచి రమ్మని పిల్చిన చింతా బ్రాహ్మణ రెడ్డిగారు, "చెల్లూరు వంతెన మీద చూసేను నిన్న. సైకిలెక్కి మాంచి వూపు మీదెల్లిపోతన్నావ్... ఎక్కడికో?" అన్నారు.

"చెల్లూరు... సినేమాకండి," అన్నాను.

"అందులో వరకట్నం సినేమా చూసేను. కట్నం తేలేదని కోడల్ని నానా తిప్పలు పెట్టింది అత్తగారు. చంద్రకళ పిడకలేస్తుంటే నా ముక్కుకి పిడకల వాసనొచ్చింది. ఎందుకొచ్చిందా అని ఇంటర్వెల్లో చూస్తే పొద్దుటే అలికినట్టున్నారు హాలు తడికెలు," అంటా నవ్విన బ్రాహ్మణరెడ్డిగారికి సినిమాలంటే మహాపిచ్చి. వాళ్ల మేడ అరుగుల మీద కూర్చుని సినేమా పేపర్లు




పందలపాక వెంకటకృష్ణా టాకీస్

చదూతా సినేమాల గురించి మాటాడతా ఉంటా రెప్పుడూ.

1975లో జ్యోతి సినేమా తూర్పుగోదావరి జిల్లాకి ఆయన కొన్నారు. అది సపరేటు స్టోరీ.

❈

కొత్త సినిమా పోస్టర్లు ఎడాపెడా అంటించిన గూడు రిక్షా వచ్చింది పసలపూడి ఊళ్లోకి.

“నేడే చూడండి... మీ అభిమాన థియేటర్ రాజగోపాల్ పిక్చర్ పేలేస్‌లో... అదేనండి రాజుగారి హాల్లోకి... మోడరన్ థియేటర్స్‌వారి ఎవరు మొనగాడు. మీ అభిమాన నటులు కాంతారావు, రాజశ్రీ, సత్యనారాయణ...” అంటా చెప్పుకుంటాపోతా మధ్య మధ్యలో పచ్చటి పాంప్లెట్స్ గాల్లోకి విసురుతున్నాడు. చాలా అందంగా ఎగురుతున్న ఆ కాయితాలు ఎర్ర కంకరబాట మీద పడ్తుంటే కుర్రోళ్లు, పెద్దోళ్లు కలబడి మరీ ఏరేసుకుంటున్నారు.

జిగురు బకెట్టు సైకిలెనకాల స్టాండుకీ, ఊచకి పోస్టర్ల చుట్టా కట్టుకునొచ్చినో కుర్రగాడు, మా వూరి స్కూలు గోడలకి ఆ పోస్టర్లంటిస్తుంటే మూగిన జనం లో వున్న సొట్టకాలు నారాయుడు, “రాజుగారి హాల్లోకి కొత్త బొమ్మొచ్చిందిరోయ్,” అన్నాడు.

“ఎన్టీవోడూ, నాగ్గేడూ లేరెహె ఇందులో,” అన్నాడు బోణగిరి ఆది.

“ఆళ్లు లేకపోతేనే రాజశ్రీ చూడు కైపెక్కించేలా గెలా చూస్తుందో.”

“ఎల్. విజయలక్ష్మందేమో చూడండి. తొలాట కెళ్లిపోదాం.”

ఎందుకో ఆ సినేమాకి ఎళ్లబుద్దేసిన నేను పిచ్చి తాతారెడ్డి అద్దె సైకిలు తీసుకుని అయిదింటికే బయ ల్దేరెళ్లిపోయేను.

సినేమాలో ఎన్టీవోడాళ్లు లేకపోడంతో నెమ్మది నెమ్మదిగా చేరతన్నారు జనం.

నేల టిక్కట్టు తీసుకుని లోపలికెళ్లేను.

నమో వెంకటేశా... పాట వినపడుంటే, “ఇది రాసిన మనిషిది మనూరి అవలున్న ‘వెల్ల’ అంట,” అంటున్నాడో మనిషి.

“అవును నేనెరుగుదును. ఆయన పేరు రావులపర్తి భద్రిరాజు. రికార్డు మీద భద్రం అనుంటది. అసలీయనెవరో తెలుసా, అడివి బాపిరాజుగారి బామ్మరిది,” అన్నాడింకో మనిషి.

“అవునా, ఎంత పేరెల్లిపోయినియ్యి ఆయన వెంకన్నబాబు మీద రాసిన ఆ రెండు పాటలూ. గుళ్లల్లో సరే ఏ సినిమాహాల్లో చూసినా, పెళ్లిపందిళ్లలో చూసినా ఈ పాటలే తెల్సా,” అన్నాడో మనిషి.

“తెల్సులేగానీ ఇంత గొప్ప పాటలు రాసిన భద్రంగారికి పాటకి పాతిక రూపాయిల చొప్పున ఇచ్చే రంట గ్రామఫోను కంపెనీవోళ్లు,” అన్నాడు.

ఏడుకొండలవాడి పాటాగిపోయింది. నిశ్శబ్ద ముగా ఉండుము అన్న సైడు పడేటప్పటికి వెనకాల మాటాడ్తున్నోళ్లు ఆపేసేరు.

‘ఎదుటి సీటుపై కాళ్లు పెట్టరాదు,’ అన్న స్లైడు పడింతర్వాత సెన్సార్ కార్డు పడగానే పదహారు రీళ్లంట లాంటి గుసగుసలు జనాల్లో. సినిమా మొదల య్యింది... కిందనించి చెక్కబల్లల కిందున్న నల్లులు కుట్టడం మొదలెట్టినియ్యి. ఈ సినిమాకెందుకెళ్తున్నానో నాకేతెలీదు. రోజూ రెండో ఆటకెళ్లిపోయేవోడ్ని.

ఆవేళ పిచ్చి తాతారెడ్డి కొట్లో అద్దె సైకిళ్లు లేవు. భూతవైద్యం చేసే వెలగలగోపాలం రాంపురం వెళ్తుంటే ఆయన సైకిలెనకాలెక్కి స్టేట్ బేంక్ దగ్గరున్న రాఘవ హోటలు దగ్గర దిగేసి అక్కడ్నించి నడుచు కుంటూనే వెళ్లిపోయేనా వూరి చివరున్న రాజుగారి హాలు దగ్గరకి.

సినేమా చూసేసి నడుచుకుంటా తిరిగొస్త న్నప్పుడు, క్రిస్టియన్ కాంపౌండ్ అవతలున్న ఆళ్ల స్మశానం దాటుకుంటా వెళ్తుంటే కొత్తగా కట్టి తెల్ల సున్నం వేసిన ఒక సమాధిలోంచి చప్పుడొచ్చినట్టని పించింది. అంతే.... ఉచ్చాపేడా బందయిపోయింది. చలిలో కూడా చెమట్లు. ఆంజనేయ దండకం చదూ కుంటా కళ్లు సగం మూసి సగం తెరిచి నడుచుకుంటా వెళ్తన్నాను.

బాగా ముందుకి ఎడంపక్కనున్న పి.డబ్ల్యు.డి ఆఫీసు అవతలున్న చెరుకుతోట దాటుతుంటే, "అబ్బా... నెమ్మది," అని ఆడగొంతు, "అరవకెహే," అన్న మగగొంతు.

ఆ చీకట్లో ఆ చెరుకుతోట లోపల ఇద్దరు- ఆడ, మగ.

ఇంతసేపూ స్మశానం భయంతో కొట్టుకుంటున్న గుండె ఇప్పుడింకో రకంగా కొట్టుకోవడం మొదలెట్టింది.

ఎందుకు చూసేనో ఆ సినిమాలో ఏముందని చూసేనో నాకు తెలీదు. ప్రతిరోజూ రెండో ఆట. పదిహేను రాత్రుళ్లొచ్చి చూసెళ్లేను.

అన్నేసి రోజులపాటు రాజుగారి హాలుకెళ్లడం వల్ల మేనేజరు పళ్లంరాజు, టిక్కెట్లమ్మే ముచ్చుమిల్లి సత్యం, టిక్కెట్లు చింపే ఆళ్ల నాగేశ్వర్రావు నన్ను గుర్తు పట్టేసి, "పసలపూడిగదా మీది? మీ వూరి ప్రెసిడెంటు కర్రి మందా రెడ్డిగారు మాకు తెల్సు... మీ వూరి లాకుల కింద క్రిష్ణవేణి ఎలాగుందీ, పెద్దదైపోయి వుంటది... నలభై దాటదూ వయసూ?" ఇలాగ పలకరించడం మొదలెట్టేరు.

సైకిలు స్టాండ్ పక్కన పేచీలేసే సూరిబాబు, "ఒక ఆటకి ఆరు పేచీల పని పడాలి మనకి... పడక పోతే ఏం చేస్తానో తెల్సా?" అన్నాడు.

"ఏం చేస్తావు?"

పాకచూరులో ఉన్న సైకిలు ఊచ చూపించి, "పక్కనే వున్న గుండోడి స్టాండ్‌లో సైకిళ్ల టైర్లు దొంగ తనంగా పొడిచేసొచ్చేస్తాను. ఆ తర్వాత బోర్డు పని మనకి," అంటుంటే, 'ఓర్నీ!!!' అనుకున్నాను.

ఆ ఎవరు మొనగాడు సినేమా రేపు తీసేస్తారనగా మళ్లీ వూళ్లోకొచ్చింది కేన్వాసింగు బండి. ఆ ఆఖ్రరోజున నిండిపోయిన హాల్లోకెళ్లి మళ్లీ కూర్చుంటే ఆడజనం ఎక్కువవ్వడం వల్ల ఒకటే మల్లిపూల వాసన.

వెళ్లిపోతా పాటల పుస్తకం కొనుక్కెళ్లేను. ఇలాగ పోగేసుకున్న పాటల పుస్తకాలు బోల్డు నా దగ్గర.

❇

పసలపూడి పక్కనే వున్న రామచంద్రపురంలో రెండే సినిమాహాళ్లు. అవి ఆ రాంపురం కోట రాజబాబు గారియ్యి. ఒకదాని పేరు రాజగోపాల్ పిక్చర్ పేలస్ (రాజుగారి హాలు), ఇంకోదాని పేరు కిషోర్ టాకీస్. ఆయన కొడుకుల పేర్లే సినేమాహాళ్లకి పెట్టేరంట. ఒక హాలు వూరికా చివర్లో వుంటే ఇంకోటి ఈ చివర్లో వుంటది.

అలాంటిదిప్పుడు మూడోదొచ్చింది. దాని పేరు అన్నపూర్ణ. పండగరోజుల్లో తిక్క శంకరయ్య సినిమాతో దాని ఓపెనింగ్.



ఆలమూరు శాంతి థియేటర్

తెల్చటి లాల్చీ షరాయి వేసుకుని ఎన్టీ రామా రావూ, ఆకుపచ్చరంగు చీర కట్టుకుని కృష్ణకుమారీ వచ్చేరు మా రామచంద్రపురం.

ఇంక జనం తొడతొక్కిడి చూస్కోవాలి. గోదారికి వరదొచ్చినట్టే. దూసుకుంటా ఎన్టీవోడి దగ్గర కెళ్లి పోతున్న ఒకడ్ని కుళ్లు కాలవలోకి తోసేస్తే, ఆ కుళ్లు మొత్తం అంటుకుపోయినాడి బట్టలు ముక్కులు పగిలిపోయేంత ఛండాలమైన కంపు. అంటుకు పోయిన సిగరెట్టు పీకల్లోనూ, చిన్ని చిన్ని పుల్లముక్క లోని అగ్గిపెట్టి డొక్కులోనీ ఇంకా ఏంటేంటో ఒంటి నిండా అంటుకుపోయి ఒకటే రోత... చూళ్లేకపోతున్నాం ఆణ్ణి. డోకొచ్చేసేలాగుంది.

దిగడిపోయినా కుళ్లు కాలవలోంచి స్పీడుగా ఆడొచ్చేస్తుంటే ఎక్కడమీద పడిపోతాడో అని భయ పడిపోతా దూరం దూరంగా జరిగిపోతున్నారాడికి.

స్పీడుగా ఎళ్లిపోయినాడు ఎన్టీవోడి కాళ్ల మీద పడిపోతుంటే అంతా చూస్తా వుండిపోయేం.

మా వూళ్లోనేగాదు చుట్టుపక్కల ఏ వూళ్లల్లో జూసినా ఇదే చెప్పుకుంటన్నారు. రాంపురంలో కొత్త సినేమా హాలు అన్నపూర్ణ మొదలైందంట... ఎన్టీవోడూ, క్రిష్ణకుమారి వొచ్చి మొదలెట్టించేరంట.

రావులపాలెంనించి పండక్కి అత్తింటికొచ్చిన




కొమరిపాలెం వెంకటేశ్వరా టాకీస్

గొలుగూరి సూర్నాణ పెళ్లాన్ని, అత్తగార్ని రిక్షా ఎక్కించి మావగారైన రామిరెడ్డిని తన సైకిలెనకాలెక్కించుకుని కొత్తగా మొదలైన ఆ అన్నపూర్ణాలో ఆ తిక్క శంకరయ్య సినేమా తొలాటకి తీసుకెళ్లేడు.

తూరుప్పేటలో గంటి లోవరాజుది ఉమ్మడి కుటుంబం. ఆవేళ రెండో ఆటకి ఆళ్లంతా పెద్ద మంద లాగ బయల్దేరితే ఇంక సందడే సందడి. ఎప్పుడూ సినేమా మొకం చూడని చింతా పెద్దకాపుగారూ, వెంకట్రెడ్డి (రచయితా, విమర్శకుడు పైడిపాలగారి తండ్రి) మేష్టారూ, నల్లమిల్లి బులిరెడ్డిగారూ, మంత్రాల మూర్తిగారూ కూడా తిక్క శంకరయ్యకి బయల్దేరెళ్లి పోతుంటే ఊళ్లో ఒకటే చెప్పుకోడం.

అలా కొత్త బట్టలేసుకుని, అత్తర్లు రాసేసుకుని సవ్వారీ బళ్లెక్కి సినిమాలకెళ్లడమే అసలు సిసలైన పండగేమో... ఇదే నిజమైన పండగా అదే నిజమైన సంబరం అంటా తెగ సంబరపడిపోయేవోళ్లంతా.

❇

ఏదన్నా సినేమాహాలు ఓనరు ఏ పెళ్లికన్నా వెళితే అతన్ని సినేమా యాక్టర్ని చూసినట్టు చూసేవారు. కిషోర్ టాకీసులో పనిచేసే మావూరి బ్రామ్మల కుర్రోడు పంతులుతో ఫ్రెండ్షిప్ చెయ్యాలని తెగ ఇదయి పోతుంటే ఆడు తెగ పోజు కొట్టేసేవోడు. ఊళ్లో కర్రెం కయ్యగార్లాంటి పెద్దోళ్లు ఆడ్ని పలకరిస్తా వుంటే చాలా ఇదయిపోతా చూసేవోళ్లం ఆడ్ని.

❇

కరణాల ప్రహారీ గోడకి పోస్టర్లతికించేవోడు సూర్నాణ. అలా కొత్త సినేమా మారినప్పుడల్లా వాళ్లావిడి పుష్పావతిని అన్నం పెట్టమని హడావిడి చేసేసి మొదటిరోజు తొలాటకి టికెట్ కోసం లైన్లో నిలబడే వోడు వెలగల గోపాలంగారు. తొలిరోజు తొలాటకి తొలి టికెట్ కోసి కోటి రూపాయల లాటరీ తగిలినట్టు ఇదయిపోయేవోడు.

"ఎన్టీవోడి సినిమా... మరి ఆ మాత్రం లేకపోతే ఎలాగరా..." అనే వోడు టికెట్ కౌంటర్ దగ్గర కూర్చునే ఈశ్వర్రావుతో.










అలాటి గోపాళంగారు పొలంనించి సరాసరి ఇంటికొచ్చేసి వుడుకు నీళ్లతో స్నానం చేసేసి తినేసేకా టీవీ ముందు కూర్చున్న మనిషి ఇక కాలు బయట పెట్టడం మానేసేడు.

అలా ఒకళ్లు కాదు... ఇద్దరు కాదు... రాం పురంలో సినిమాహాళ్ల కెళ్లడం కోసం పంచెలెగ్గట్టేసే వోళ్లంతా ఇప్పుడు ఇళ్లు కదల్డం మానేసేరు.

సూన్నాణ వస్తానే ఉన్నాడు... సినేమాలు మారతానే ఉన్నాయి. చూచ్చూసి ఓరోజు అరుగుమీద కూచుని పొలంలో జల్లే ఎరువుల గురించి ఉద్గా రకుడితో మాటాడుతున్న వెలగల గోపాలంగారిని అడిగేడు సూన్నాణ...

"ఏటండి బాబా... అసలు రాట్లేదు తమరు... మీ రామారావొస్తన్నాడు... మీ నాగేశరావస్తన్నాడు, క్రిష్ణ, శోభన్‌బాబూ... వాణిశ్రీ... శారద... ఒకళ్లేంటండి బాబూ..." అనేసి.

"ఎందుకురా... ఆళ్లందరూ ఇళ్లకే వచ్చేసి టీవీల్లో కనపడుంటేనీ..." అంటా తన పనిలో పడిపోయేడా వెలగల గోపాలంగారు.

ముందు ఎవరో డబ్బున్నోళ్ల అద్దాల మేడల మీద యాంటెన్నాలు మొల్చినియ్యి. తరవాత్తరవాత ఎవరిళ్ల మీద జూసినా యాంటెన్నాలే యాంటెన్నాలు. సినిమా హాళ్ల దగ్గర టికెట్ కౌంటర్ల దగ్గర లైన్లు దారుణంగా పల్చబడిపోయినియ్యి.

"పండగలకీ పబ్బాలకీ ఇళ్లకి చుట్టాలొచ్చి నప్పుడూ వీసీయార్లు వచ్చేస్తున్నాయి. సెకెండ్ రిలీజు కొచ్చే సినేమాలు కేబుల్ టీవీల్లో వచ్చేస్తన్నాయి. ఇంకెందుకురా సినేమాహాలుకి. ఇప్పుడు మన చీఫ్ మినిస్టరు ఎన్టీవోడు ఏదో పెట్టేడంట కదరా... శ్లాబు అని... మొన్న పేపర్లో చదివేను... అది థియేటర్లకి చాలా పెద్ద దెబ్బేనంట," అన్నాడు కొవ్వూరి త్రినాథ రెడ్డిగారు.

ఇలాంటి బోల్డు కారణాల వల్ల ఇలా పల్లె టూళ్లల్లో, టౌన్లల్లో సినేమాహాళ్లు మూతబడిపోయి కళ్యాణ మంటపాలుగానూ, ధాన్యం గోడౌన్లుగానూ, కొన్నిచోట్లయితే పిల్లల హాస్టళ్లగానూ మారిపోయి నియ్యి,

పెరిగిపోతున్న టెక్నాలజీ వల్ల బంగారంలాంటి కాలం, మేలుం బంగారంలాంటి ఆ కళ, వచ్చి వెళ్లి పోయిన కలలాగ మిగిలిపోయింది. ఆ పండగ రోజు లింక రావని తేలిపోయింది.

సవ్వారీబళ్లు కట్టుకుని అందులో ఇంటిల్లపాదీ ఎక్కి వెన్నెల్లో వన్నెల్లో వెళ్లే ఆ కల మళ్లీ నిజమయ్యే రోజు ఏ జన్మకీ ఇంక రాదుగాక రాదని తేలిపోయింది.

కథ

# ద పెయిన్

* వేంపల్లె షరీఫ్

పెండ్లిమఱ్ఱిలో బస్సు దిగి అటూఇటూ చూశాను. బస్సు దిగిన వైపే కొంచెం దూరంలో చెట్టు కింద సత్రం మాదిరి కట్టిన స్టాపు ఉంది. బస్సును, స్టాపులో కాకుండా కొద్దిగా ముందుకు తీసుకెళ్లి ఆపిన డ్రైవరు మీద కోపమొచ్చింది. కానీ ఎందుకో తిట్టుకోబుద్ధి కాలేదు.





18 ఏప్రిల్ 1980న కడప జిల్లాలో పుట్టిన వేంపల్లె షరీఫ్ మొదటి కథ *జీపొచ్చింది* 2003లో అచ్చయ్యింది. *36 కథలు* రాసారు. *జుమ్మా, టోపీజబ్బార్, చారలపిల్లి* కథాసంపుటాలు, పిల్లల కథలతో *తియ్యని చదువు* కథాసంపుటాన్ని ప్రచురించారు. *జుమ్మా* కథాసంపుటికి 2012లో కేంద్ర సాహిత్య అకాడెమి యువ పురస్కారం లభించింది. *జుమ్మా* కథాసంపుటి కన్నడ, ఇంగ్లీషు భాషల్లోకి అనువాదమయింది. *చోంగా రోటీ, కథామినార్,* యువ కథా సంకలనాలకు సంపాదకత్వం వహించారు. వీరి *ఆకుపచ్చ ముగ్గు* కథ ఆంధ్రప్రదేశ్ డిగ్రీ విద్యార్థులకు పాఠ్యాంశంగా ఉంది. ప్రస్తుతం ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా విజయవాడలో నివాసం.

బస్టాపువైపు నడిచి అక్కడ నిలబడి బీడీ తాగుతున్న ఒక నడివయస్కుడి వైపు చూశాను. చింపిరి గడ్డం, గారపట్టిన పళ్లు, సారా అలవాటును చెబుతున్న అతని ఎర్రటి జీర కళ్లు.

"ఓన్నా..న్నో... నిన్నే..! ఇబ్బుడే కాసేపటి కిందట ఒక పెద్దాయమ, ఒక పెద్దాయన ఇద్దురూ ఈడ్నే బస్సు దిగిండారు... ఎట్ల పోయిండారో చూసినావా?''- విచారించాను.

చేతిలో ఉన్న బీడీ పారేసి, "ఏమో నేను సూడ లేదు గదుబ్బా..." అంటూ నెత్తి గోక్కున్నాడతను. చూడకుండా ఎంత పెద్ద పొరపాటు చేసినానో కదా... అన్నట్టు ముఖం పెట్టాడు.

ఒక ముక్కూ ముఖం తెలియని మనిషికి ఒక మాట సహాయం చేసే అవకాశం కోల్పోయానన్న బాధ అతనిలో స్పష్టంగా కనబడుతోంది. చూడ్డానికి తాగుబోతులా కనిపించినా లోపల తడి ఉన్నవాడే అనుకున్నాను.

సరే... అతను చూడకపోతే పోనీ... ఇంకెవరైనా చూశారా... అని తల పక్కకు తిప్పాను. అక్కడే ఓ ఆడమనిషి సంచి నిండా పాత గుడ్డలేవో నింపుకుని ఏ బస్సుకోసమో ఎదురుచూస్తూ నిల్చుంది. నేను ఆమె వైపు చూసేసరికి ఇందాకటి మా సంభాషణంతా విన్నదేమో అడక్కుండానే చెప్పింది.

"లేదు పాపోడా... నేను కూడా సూల్లా గదు నాయనా... సూసింటే బంగారంగా సెబుదును... ఒక రవ్వ అట్టపోయి అడుగు..." అంది.

పాపం బిడ్డ ఎంతసేపటి నుంచి ఆ మనుషుల కోసం వెతుకుతున్నాడో అన్న జాలి ఆమె గొంతులో ధ్వనించింది. ఇంతటి మానవీయ మనుషులున్న ప్రాంతం రాయలసీమ మీద ఎన్ని అపోహలో కదా... అనిపించింది.

మనసు రాజకీయాల వైపు వెళ్లకుండా బలవంతంగా ఆపుకుని, "సరేలేమ్మా..." అనేసి అక్కడి నుంచి రోడ్డు దాటి ఇవతలివైపుకు వచ్చిపడ్డాను.

అది ఆలంఖాన్ పల్లెకెళ్లే దారి. నాకు బాగా గుర్తు. అంతకుముందు నాకు బస్సులో కనిపించిన పెద్దామె భర్త తమది ఆలంఖాన్ పల్లె అనే చెప్పాడు. పైగా ఈ స్టాపులోనే బస్సు దిగాడు. ఇక్కడ దగ్గర్లో ఆ పేరుతో ఒక పల్లె ఉందని నాకు అంతకుముందే తెలుసు. ఎప్పుడో చిన్నప్పుడు మా నాయన వెంట కరెంటు పని కోసం ఒకట్రెండుసార్లు వొచ్చున్నాను. ఆ గుర్తులేవో నాలో కొన్ని మిగిలే ఉన్నాయి.

ఒకవైపు ఎండ దంచేస్తోంది. దప్పికగా అనిపించి చూస్తే ఎడమవైపు ఒక కూల్‌డ్రింకు షాపు కనిపించింది. ఆ పెద్దామె, పెద్దాయన ఇద్దరూ ఇక్కడే కాసేపు నిల్చుని ఏ సోడానో తాగి ఉండొచ్చు.. అనుకున్నాను. వెళ్లి అడిగితే మంచిది అనిపించింది. కానీ అంతలోకే వాళ్ల దగ్గర డబ్బు లేదన్న సంగతి గుర్తొచ్చింది.

నా మతిమరుపుకు నేనే తిట్టుకున్నాను. వాళ్ల దగ్గర డబ్బుంటే ఈ బాధలన్నీ ఎందుకు? కండెక్టర్ ఎందుకు వారితో గొడవ పెట్టుకుంటాడు. నేనెందుకు వాళ్లకోసం వెతుక్కుంటూ వస్తాను. అంతకుముందు బస్సులో జరిగిందంతా కళ్ల ముందు కదిలింది.

*

రెండు రోజులుగా నాకు డొక్కలో నొప్పి వస్తోంది. అది నెమ్మదిగా వెన్నులోంచి కడుపులోకి పాకుతుంటే ఆర్‌ఎంపి డాక్టర్ కరీముల్లా, "నీళ్లు బాగా తాగాలన్నా, కిడ్నీలో రాళ్లేమో ఒక తూరి కడపకెళ్లి సూపిచ్చుకో సామీ..." అని చెప్పి నొప్పి తగ్గడానికి రెండు మాతర్లు ఇచ్చాడు. అవి వేసుకుని పొద్దున్నే కడపలో అతను చెప్పిన ఆస్పత్రి, డాక్టర్‌ని వెతుక్కుంటూ బయల్దేరాను.

కడప రోడ్డులో నిలబడి ఒకట్రెండు ఆర్డినరీ బస్సులు వస్తే వదిలేసి కావాలనే ఎక్స్‌ప్రెస్ ఎక్కాను. ఒక గంట కునుకేస్తే వెళ్లి కడపలో పడిపోవచ్చు కదా... అనేది ఆశ. ఎక్కిన కాసేపటికే నిద్రపట్టిన మాట వాస్తవమే కానీ నందిమండలం స్టాపులో ఎక్కిన ఓ వృద్ధ జంట నా నిద్రను పాడు చేసింది.

బస్సు నందిమండలం దాటగానే కండెక్టర్ వాళ్లతో గొడవేసుకున్నాడు.

"ఇది ఎక్స్‌ప్రెస్ అని అరిచి మొత్తుకుని సెప్తాంటే... వినిపిచ్చుకోకండా ఎట్టా ఎక్కినారుమ్మా...? రొంతన్నా ఆలోచన ఉండాలగదా," అన్నాడు.

“‘ఏమో అయ్యా... తెల్దు. మా తాన ఇంతే లెక్క ఉండాది...” అంటోంది ఆడగొంతు చిల్లర డబ్బులు చేతిలో పట్టుకుని.

అతను టిక్కెట్టు మిషన్‌తో టంగ్‌మని సోపోర్టు రాడ్డుకు కొట్టి, ‘ఓల్డైన్,’ అని గట్టిగా అరిచి బస్సును ఆపబోయాడు. మళ్లీ అంతలోనే ఆ ముసలాయన పైజేబులో ఉన్న డబ్బును చూసి, “ఇదిగో ఆ పెద్దాయన జేబులోనే ఉండాది గదుమ్మాలెక్క...! లేదంటావే... తియ్యి తియ్యి...” అని దబాయించాడు కండెక్టర్.

ముసలివాళ్లు రూపాయి... రూపాయి దాచుకుని ఉంటారు కదా... అంత సులువుగా బయటికి తియ్యరు. డబ్బులు ఉంచుకుని కూడా బస్సులో కండెక్టరుతో గొడవ పడే శాల్తీలను నేను ఇదివరకే చాలామందిని చూసి ఉన్నాను. అందుకే పెద్దగా పట్టించుకోలేదు.

‘య్యా.. మాది ఆలంఖాన్ పల్లె. పెండ్లిమర్రి కాడ దిగి ఊళ్లోకి ఆటో పట్టుకుని ఎల్లాల...! లేకంటే ఈ ఎండపొద్దున నడ్సుకుంటా పోలేను సామి... జరం మనిషిని. ఈ ఇరబై రూపాయలు ఉన్నియ్యి...” పెద్దాయన బతిమాలాడాడు.

“బస్సుకేమో లెక్క లేదంటావ్... ఆ ఆటోవాని కోసం ఏమో లెక్క దాచిపెడ్తాండావ్..,. సెప్తే రోంతన్నా న్యాయముండాలా...? ఏం నన్ను అడిగినట్టే ఆటో వాన్ని కూడా అడిగి పల్లెలోకి తిరిపానికి ఎక్కి పోవచ్చు కదా...! గవర్నమెంటు బస్సు అంటే అంత అదవ చిక్కిం డాదా...” కోప్పడుతూనే టిక్కెట్టు కొట్టి అతని పైజేబు లోని ఇరవై రూపాయలు లాగేసుకున్నాడు కండెక్టర్. తిరిగి ఆ జేబులోనే టిక్కెట్టు కుక్కాడు.

చేసేది లేక ‘ష్...’ అనుకుంటూ వచ్చి నా సీటు ముందే కూర్చున్నాడు పెద్దాయన. నివ్వెరపోయి



కండెక్టర్ వైపే చూస్తూ నిల్చున్న ముసలావిడని, "మ్మే... ఓబులమ్మా... ఈడికి రా... కూర్చో..." అని అరిచి పిలిచాడు. ఆమెను తన పక్కనే కూర్చోబెట్టుకోగానే నోకియా కీ ప్యాడ్ ఫోన్ అనుకుంటా మోగింది.

ఫోన్ ఎత్తి, "ఎవురూ?" గదురుకున్నట్టు అడిగాడు పెద్దాయన. అవతలి గొంతు ఏం చెప్పిందో ఏమో, "ఔనుయ్యా... నేనే మల్లయ్యనే మాట్లాడ తాండా.. నీకెవురు కావాల్ల," అన్నాడు మళ్లీ.

తర్వాత తేరుకుని, "ఓర్నీ... నువ్వాబ్బీ. మల్లా కనుక్కోలేకనే పోతాండావే! నేనేబ్బీ...! ఏం బాగోలెబ్బీ... పెయ్యంతా పులిసిపోయిండాది. వారం దినాల్నుంచి జొరం. తగ్గనే ల్యా.! యాంపల్లెకు దర్మాస్పత్రికని పోతి. ఆడికి పోయి రెండు దినాలైనా పట్టించుకునేవాళ్లే ల్యాక పాయ.., ఏం సెప్తావులేబ్బీ మాలాంటోళ్ల అగసాట్లు, ఆస్పత్రి ముందే ఇసకలోనే పడి పొర్లుతాంటే రెండు దినాల దాంక చూసినోళ్లే ల్యా...! కడాకు ఎవురో ఒగ పెద్దమనిషి చూసి కాంపొండరు మీద అర్సి తీసుక పోయి డాక్టరుకు సూపిచ్చినాడు.., డాక్టరు ఏవో రెండు సూదులేసినాక పానం తిరుక్కున్నాది నాయనా! ఏందో పెద్ద రోగమంటా పెద్ద డాక్టరుకాడికి పోవాల్నంట."

పక్కన ఉన్నామె ఆ పెద్దాయన దగ్గర్నుంచి ఫోన్ లాక్కుంది. తర్వాత ఆమె మాట్లాడ్డం మొదలు పెట్టింది.

"బ్బీ... సుబాషేగదూ మాట్లాడతాండేది? మా సుబ్బి సిన్నాయన కొడుకువే గదూ నువ్వు... సుబాషేలే... ఆ మాత్రం గొంతు కనుక్కోలేనా? నీ ఫోన్ నెంబరు కనుక్కోలేక శానా తిప్పలు పడినా కొడకా... సదువు రానిదాన్ని! ఈయప్పను ఆస్పత్రికని తీసకపోయి సన్న అగసాట్లు పడలేదులే...! ఈయప్ప జోబిలో కూలి లెక్క రోంతుంటే ఆ కాంపోండరమ్మ లాక్కున్నాదా... ఆమైనా ఇక ఊరికి రావడానికి ఉసి ల్యాక ఈ జొరం మనిషిని తొడుక్కుని నందిమండలం దాంక నడ్సుకుంటా వొస్తిని నాయనా! నా పోరు పడలేక ఆయప్ప ఈ ఎండకు అట్టనే నడ్సుకుంటా ఒచ్చినాడు, తల్సుకుంటే ఏడుపొచ్చాది నాయనా..." అని వలవలా ఏడ్చిందామె.

అప్పుడు కానీ నాకు వాళ్లకొచ్చిన కష్టంమీద మనసుపోలేదు. ఆమె ఫోన్ ఆపితే వాళ్లతో మాట్లాడా లని మనసు పీకింది. ఆమె కొంగుతో కళ్లు తుడుచు కుని మళ్లీ ఫోన్ చెవి దగ్గర పెట్టుకుని మాట్లాడ్డం మొదలుపెట్టింది.

"ఇంగ ఈ మొగాయప్ప కష్టం చూడ్లాక నంది మండలం కాడ టీ బంకుల కాడ చేయి సాచి అడు క్కుంటి నాయనా! ఎప్పుడూ లేనిది తిరిపం అడుక్కుని ఆయప్పకు ఇంత ఇడ్లీ తినిపిచ్చుకుని మిగిలిన లెక్కతో ఈ బస్సెక్కితి తండ్రీ... ఇప్పుడు బస్సులోనే ఉండా! మా కర్మ ఎట్టుండాదో సూడు. ఈ బస్సు ఏందో ఎస్ ప్రెస్ అంటా. చార్జీ ఎక్కవంటా. ఆడ ఈడా అడుక్కున్న దంతా ఈ కండెక్టర్ ఆయప్పే లాగేసుకున్నాడు..."

ఆమె ఇక మాట్లాడలేకపోయింది. చెంపలమీదికి కారుతున్న కన్నీళ్లను తుడుచుకుని తెరిపిపడి మళ్లీ ఫోన్ చెవి దగ్గర పెట్టుకుంది. ఆమె మాట్లాడుతుండ గానే బస్సు చీమలపెంట కూడా దాటుకుని పెండ్లిమర్రి వరకు వచ్చేసింది.

"మ్మో... దిగండిమ్మా... మల్లా పోన్లో మాట్లాడు కుందురు..." కండెక్టరు తనపాటికి తాను అరిచాడు. వాళ్లు తప్ప దిగేవాళ్లు ఎవరూ లేకపోవడంతో తొందర పెట్టాడు.

వాళ్లు సగం మనసు ఫోను మీద, సగం మనసు బస్సు దిగడం మీద పెట్టి దిగేశారు. బస్సు ముందుకు కదిలింది.

నాకెందుకో ఆ సంఘటనతో మళ్లీ కునుకు పట్టలేదు. లోపల ఏదో పశ్చాత్తాపభావం. చాలీచాలని జీతం బతుకు నాది. ఇలాంటోళ్లను చూసినప్పుడు సహాయం చేయాలని మనసు పీకుతుంది. అంతలోకే అవసరాలన్నీ గుర్తొచ్చి మనసు వెనక్కి లాగుతుంది. ఇలా వెనక్కి ముందుకు పెనుగులాటలో మనశ్శాంతి కరువవుతుంది. ఇలా చాలాసార్లే జరుగుతుంటుంది. అయితే అన్నిసార్లూ నేను అవసరాలనే గెలిపిస్తాను. డెలివరీ పెయిన్స్ వచ్చినట్టు కాసేపు తన్నుకుని తర్వాత ఏ సహాయం చేయకుండానే అంతా బావున్నట్టు నాకు

నేను సర్ది చెప్పుకుని ముందుకెళ్లిపోతుంటాను. అయితే ఈసారి అలా కుదిరేలాలేదు. ఆ ముసలివాళ్ల దీనత్వమే కళ్లలో మెదులుతోంది.

అర్జంటుగా బస్సు దిగి ఆ జంట చేతిలో నా జేబులో ఉన్నదేదో పెట్టేయాలనుంది. అలా చేస్తే కానీ నాకు కుదురు ఉండేట్టులేదు. బస్సు ముందుకు ఉరుకుతుంటే లోన కిలోమీటర్ల మేర బరువు పెరుగుతోంది. తర్వాతి స్టాపు మిట్టమిందెపల్లె రాగానే దిగేశాను. దిగాను అనడం కన్నా ఏదో శక్తి నన్ను బస్సులోంచి బయటికి నెట్టేసిందని చెప్పాలి. బస్సు దిగాక రోడ్డుకు ఇవతలి వైపుకు వచ్చి మరో బస్సు ఎక్కి వెనక్కి పెండ్లిమర్రికి వచ్చేశాను.

ఇప్పుడు ఆ వృద్ధ జంటకు సహాయం చేయడం కోసమే ఈ వెతుకులాట.

*

దప్పిక ఎక్కువ అవడంతో అడుగులు కూల్ డ్రింకు షాపు వైపు వేశాను. అక్కడ ఒక నిమ్మ సోడా ఆర్డర్ ఇచ్చి అదొచ్చే లోపల జేబులోంచి రుమాలు తీసి ముఖం తుడుచుకున్నాను. తర్వాత దాన్ని మళ్లీ జేబులోనే దోపుకోబోతుంటే కళ్లు మాత్రమే కనిపిస్తున్న ఒక రంగు వెలసిన నల్లటి బుర్ఖా మనిషి వచ్చి దీనంగా, 'సార్...' అంటూ అరుస్తూ నిల్చుంది పక్కన.

'దేశంలో ఉన్న ముష్టివాళ్లంతా ఇవ్వాళ నా కోసమే కనిపెట్టుకుని ఉన్నట్టుందే...,' అని చిరాకుతో చూశాను.

"సార్... పిల్ల పెండ్లి పెట్టుకున్నాము... రోంత కనికరించండి సార్.., ఆ అల్లా మిమ్మల్ని సల్లంగా చూస్తాడు," అంది దీనంగా ఆమె గొంతు.

నా జేబులో ఉన్న డబ్బులు ఆ వృద్ధజంటకే ఇచ్చేయాలని ఇప్పటికే నిర్ణయించేసుకున్నాను కాబట్టి ఇక ఈమెకు ఇవ్వడానికి నా దగ్గర ఏమీలేవు. పైగా ఈమెతో పోల్చుకుంటే ఆ అవ్వా తాతదే పెద్ద కష్టం.

ఇంకేమీ ఆలోచించకుండా కొంత నిస్సహాయంగా ముఖం పెట్టి, "ఏమీలేదు పోమ్మా..." అనేసి ఆమెకు కొద్దిగా దూరంగా జరిగి నిలబడ్డాను. ఆమె నిరాశతో వెళ్లిపోయింది.

నేను వెంటనే ప్యాంటు జేబును తడుము కున్నాను. నా ఆస్పత్రి ఖర్చులకని పొద్దునే ఏటిఎమ్ నుంచి తీసిన నాలుగు ఐదొందల నోట్లు మొత్తం కలిపి రెండు వేల రూపాయలు భద్రంగా ఉన్నాయి. మళ్లీ ఇంకో ఐదు వందల నోటు కూడా ఏటిఎమ్ నుంచే తీసి పైజేబులోనే దారి ఖర్చులకని పెట్టుకున్నాను. ఇందాక నేనెక్కి వచ్చిన రెండు బస్సుల్లోనూ ఆ ఐదు వందలతోనే టిక్కెట్టు తీసి మిగిలిన చిల్లర పైజేబులోనే పెట్టుకున్నాను. ఇక ఆ చిల్లరతోనే నేను తిరిగి ఇంటికెళ్లాలి. మళ్లీ తీయడానికి ఏటిఎంలో కూడా ఏమీ మిగిలి లేవు.

మా ఊరి ఎమ్మార్వో ఆఫీసులో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిని నేను. నెలకు పద్దెనిమిది వేల ఐదు వందల జీతం. కోతలన్నీ పోయి పదిహేడు వేల చిల్లర ముడుతుంది. ఇంకా పెళ్లి కాలేదన్నమాటే కానీ అమ్మా, నాన్న, పెళ్లీడుకొచ్చిన చెల్లి, తమ్ముడు ఉన్న జంజాటం నాది. నాన్న కరెంటు పనికి పోయి ఏదైనా తెస్తే దానికి నా జీతం తోడై ఇల్లయితే ప్రశాంతంగా గడుస్తుంది. ఇంకా ఏదైనా పదోపరకో మిగిలితే ఇదిగో ఇలా ఆరోగ్య అవసరాలకు అక్కరకొస్తాయని పెట్టుకుంటాను. అది కూడా ఇప్పుడు ఇంకొక్కరి ఆరోగ్యానికి ఉపయోగ పడుతున్నందుకు లోన కొంత సంతోషంగానే ఉంది.

నొప్పి అంటే మనకు కలిగేది కాదు. ఇతరులకు కలిగినప్పుడు మనలో కలిగేది.. అనేవాడు మా చిన్నప్పటి అయ్యవారు. నేనిచ్చే ఈ రెండు వేల రూపాయలు ఆ వృద్ధ జంటకు ఏం సరిపోతాయో తెలియదు కానీ ఇవ్వకుండా మాత్రం ఉండలేను.

నిమ్మసోడా గడగడా తాగేసి- గ్లాసు తిరిగిచ్చి, ఒక వాటర్ బాటిల్ కూడా అదనంగా కొనుక్కుని దాన్ని చేతిలో పట్టుకుని షాపు దగ్గర్నుంచి వచ్చేశాను. దారిన పడ్డానో లేదో పక్కనే ఆటో వచ్చి ఆగింది... "అలంఖాన్ పల్లెకే కదా... ఎక్కున్నా..." అంటూ అరిచాడు ఆటో వాడు.

నేను ఆటో లోపల ఆ వృద్ధ జంట కోసం చూశాను. లేదు. ఎవరో ముగ్గురు ఆడమనుషులు

కూర్చుని ఉన్నారు. సరే అనుకుని నేను డ్రైవర్ పక్కనే ముందు సీట్లో సర్దుకున్నాను. దారిలో గనక ఆ జంట కనిపిస్తే వెంటనే వారిని ఇదే ఆటోలో ఎక్కించుకుని తీసుకెళ్లి ఇంటిదగ్గర దింపాలని ఆశపడ్డాను. ఏదీ... దారి వెంట ఎంత వెతికినా వాళ్ల జాడలేదు. ఆటో పల్లెలోకి వచ్చి జెండా మాను దగ్గర ఆగింది.

ఇదే ఆలంఖాన్ పల్లె అని గుర్తుపట్టాను. ఆటో దిగి పదిరూపాయల నోటు తీసి ఆటోవాలాకు ఇచ్చాను. మెల్లగా నాలుగు అడుగులు వేసి జెండా మాను నీడలోకి వచ్చాను.

అక్కడ ఒకతను నింపాదిగా పారను భుజాన వేసుకుని నిల్చుని నోట్లో ముందరి పళ్లలో ఇరుక్కున ఆహారాన్ని పుల్లతో తీసుకుంటున్నాడు. బహుశా ఇప్పుడే భోజనం చేసి పొలంపనికి తయారైనట్టున్నాడు.

నన్ను చూసి, 'ఎవురున్నా నువ్వు...? ఎప్పుడూ సూడ్లేదే... కొత్త మనిషిలా ఉండావు...'' అన్నాడు. కొంత కలుపుగోలుతనం కనబడ్డంతో నేనూ మాట కలిపాను.

''ఔను వూరికి కొత్తనేలే అన్నా. మాది యాంపల్లె, ఈ ఊళ్లో ఇద్దరు ముసిలోళ్లు ఆలుమగలు, మల్లయ్య, ఓబులమ్మ అని ఉండారా...'' అని అడిగాను బస్సులో విన్న పేర్లు గుర్తుకు తెచ్చుకుని.

''ఇద్దురేం కర్మ. ఎతికితే శానామంది ఉంటారు.. ఏం?'' అన్నాడతను.

అతని హాస్యదృష్టికి అబ్బురపడి నవ్వుతూనే విషయం వివరించాను. అంతా విని అతను, ''నువ్వే కాలపు మనిషివి సామీ...? వాళ్లకు సాయం చేసేదానికి ఇంతదూరం వచ్చుండావా? ఇంతకీ ఏమిటోళ్లు మీరు...?'' అన్నాడు.

చివరి మాటకు నొచ్చుకున్నాను కానీ అదేమీ బయటికి తెలియనివ్వకుండా, ''న్నా... ఇప్పుడియన్నీ అవుసరమా? ముందు అడ్రస్ చెప్పు... పాపం ముసిలోల్లు కష్టాల్లో ఉండారు.., తర్వాత నువ్వేమి అడిగితే ఆ యివరాలు చెబుతాను,'' అన్నాను కొంత బతిమాలుతున్న గొంతుతో.



అతను కాసేపు ఆలోచించి ఎదురుగా ఇంటి ముందు వసారాలో రేకుల పందిరి కింద మంచం వాల్చుకుని కూర్చున్నతని దగ్గరికి, "పెద్దయ్యా... పెద్దయ్యా..." అంటూ పిలుస్తూ దారితీశాడు. నేనూ అతని వెంటే వెళ్లాను.

"ఈయబ్బి కతేదో కొత్తగా ఉండాదిగానీ మనూళ్లో మల్లయ్య, ఓబులమ్మ అని పానం బాగలేక కష్టాల్లో ఉన్న ముసిలోళ్లు ఎవరైనా ఉండారా...?" అని అడిగాడు.

మంచమ్మీద కూర్చున్నాయన కాస్త కలిగినోడు లాగనే ఉన్నాడు. బాన పొట్ట మీద లుంగీ కట్టాడు. తిండి మీద ముఖం నున్నగా ఉబ్బింది. శరీరమేమో కాయాకష్టంలేక లూజుగా తయారైంది. అతను ఒకసారి నావైపు కొంత అనుమానంగా పైకీ కిందికీ చూశాడు. తర్వాత ఆలోచనలో పడ్డాడు. పైన పందిరికి వేలాడుతున్న ఫ్యాను బుర్రుమంటూ తిరుగుతోంది కానీ గాలి మాత్రం చల్లగా లేదు.

కాసేపటికి ఏదో గుర్తొచ్చినట్టు ముఖం పెట్టి, "ఆడ పెద్దిరెడ్డి తోట్లో కావిలి ఉండ్లా... ఆ ఆడమనిషి పేరైతే ఓబులమ్మే. మొగోని పేరు ఏందో తెల్దు. వాళ్లేమైనా అయి వుంటారా...?" అన్నాడు పెద్దయ్య.

"వాళ్లా..." అని నోరు తెరచి పార మనిషి పళ్లల్లో ఇరికిచ్చుకున్న పరక పుల్లను తీసి బయటపడేశాడు. తర్వాత నమ్మకంగా అన్నాడు.

"వాల్యాడ పేదోల్లు సామీ. వూరికే పొద్దుపోక తోటకు కావిలి ఉండారుగానీ వాళ్లకేమైండాది...? కూతురు కోయేటుకు పోయి దండిగా సంపాదించి లెక్క పంపతాంటే దిక్కు తెలీక సచ్చాండారు! వోళ్లను నిన్న గుడక సూచ్చినే... గట్టిగా రుబ్బురోలు మాదిరి ఉండారు.., వాల్లకు పానం బాగాలేంది యాడా... వాళ్లు గాదులే..! ఇంగెవరైనా ఉంటే సెప్పు పెద్దయ్యా."

పెద్దయ్య ఆలోచన్లో ఉండగానే పారమనిషికి ఏదో గుర్తొచ్చింది.

"నాతో రాబ్బీ... సెప్తా..." అంటూ ఆ పెద్దయ్య వైపు మళ్లీ తిరిగైనా చూడకుండానే నేరుగా నన్ను తీసుకుని మళ్లీ జెండామాను దగ్గరికి వచ్చాడు. అక్కడ నిలబెట్టి ఉన్న టీవీఎస్ స్కూటర్‌కు స్టాండు తీసి స్టార్ట్ చేశాడు. భుజమ్మీద పార అలాగే బ్యాలెన్స్‌గా ఉంది.

"కూర్చోబ్బీ పోదాం," అనగానే నాకు అతని మీద నమ్మకం కుదిరింది. ఇంకాసేపట్లో ఆ వృద్ధ జంటను చూడబోతున్నాననే ఆనందం కలిగింది. అయితే మరో వైపు, 'ఇదేంది రా సామి నాకు ఈ కర్మ..,' అనే ఒక చెడు ఆలోచన కూడా మెల్లగా తలను తొలిచేస్తోంది.

పొద్దున్నే నేను ఇంటి నుంచి బయల్దేరిన పనేంది? ఇప్పుడు చేస్తున్న పనేంది? ఇక ఆ వృద్ధులను ఆదుకోవడానికి ఈ దేశంలో ఎవరూలేరా? నేను ఒక్కణ్నే ఉన్నానా? నన్ను ఎప్పుడూ మా అమ్మ 'తిక్క బాగులోడా...' అని తిడుతూ ఉంటుంది. అది నిజమేనేమో అనిపిస్తోంది ఇలాంటివి చూస్తే.

నేను ఆలోచనల్లో ఉండగానే టీవీఎస్ వీధులన్నీ దాటుకుంటూ సందులు గొందులు తిరిగింది. కాసేపటికి ఊరి బయట విసిరేసినట్టు ఉన్న ఒక పాత తాటాకుల గుడిసె ముందు ఆగింది.

గుడిసెవైపు చూశాను. తలుపుకు గొళ్లెం వేసి ఉంది. అయితే ఆ విషయం అర్థం కాకుండా ముళ్ల తడిక ఒకటి అడ్డం పెట్టి ఉంది. గుడిసె ముందు నాలుగు అవిసి గుంజలకు అతుకులు వేసిన ప్లాస్టిక్ సంచులను పందిరి మాదిరి కట్టారు. అది అటు ఎండకు- ఇటు వానకు దేనికీ ఉపయోగపడేలా లేదు.

నేను పారమనిషి వైపు ప్రశ్నార్థకంగా చూశాను.

"ఈ వూల్లో ఆ పేరుతో ఉండే ముసిలోళ్లు, పేదోళ్లు ఈ ఇంట్లో ఉండే ఇద్దురే. వీళ్లు గాకపోతే ఇంగ నువ్వు ఇదంతా వొదిలేసి సైగ్గాకుండా వచ్చిన దారి పట్టి పోవాల్సిందే..." అన్నాడు నవ్వుతూ.

"ఈ ఇల్లే అయి ఉండాలని నేనూ గట్టిగా కోరుకుంటాండా సామీ," అన్నాను అతని వైపు కృతజ్ఞతగా చూస్తూ.

"అయితే ఇంట్లో ఎవరూ ఉన్నట్టు లేరే..." అంటూ అతను తలుపు దగ్గరికెళ్లి అక్కడున్న ముళ్ల తడిక తీసి చూసి మళ్లీ జాగ్రత్తగా పెట్టాడు. గుడిసె చుట్టూ ఒకసారి కలియ తిరిగాడు.

"వాళ్లు ఇందాకనే కదా టవునులో బస్సు దిగిం డారు. పాపం ఆ ముసలాయనకు పానం కూడా బాగా లేదు. ఆయప్పను తొడుక్కుని ఆ ఆడమనిషి ఒంటిగా ఈ ఎండపొద్దున ఆడాడ నిలబడుకుంటూ వొచ్చేతలికి ఇంకా రోంత టైం పడతాదేమో," అన్నాన్నేను.

అంతటితో ఆగకుండా, "టవునులోంచి పల్లెలోకి రావడానికి ఇంకో దారి ఏమైనా ఉండాదా..." అని కూడా అడిగాను.

"ఇంకే దారుంది? వొస్తే ఇప్పుడు నువ్వొచ్చిండావే ఆ జెండామాను దారిన రావాల. ల్యాకపోతే ఇదిగో ఈ గుడిసెకు వెనకమాల డొంక ఉండాదే అదెక్కితే కనిపిచ్చాది సేన్ల మద్దెన కాళ్ల దారి. దాన్ని పట్టుకుని రావాల. ఈ దారి శానామందికి తెల్దు. వూరి మనుషులకు తప్పా..." అన్నాడతను.

అతను చూపించిన డొంకదారి వైపు నా దృష్టి పోయింది కానీ కంటికి ఏమీ కనిపించలేదు. పక్కనే పెద్ద రాయి ఉంటే ఎక్కాను. డొంకలో మొలిచిన పిచ్చి మొక్కల మధ్య నుంచి పొలాల గుండా వెళ్లిన కాలిబాట ఒకటి కనబడుతోంది. దూరంగా ముగ్గురు మనుషులు ఎవరో ఆ బాటలో మెల్లగా కదులుతూ కనబడ్డారు. వాళ్లు ఇద్దరే అయుంటే నేను కొంత ఆశ పెట్టుకునేవాణ్ని. కానీ ముగ్గురు ఉండటంతో నీరుగారి పోయాను.

నా తర్వాత అతనూ అదే రాయి ఎక్కి చూశాడు. "ఎవురో వొచ్చాండారు గదూ సామీ..." అని అరిచాడు.

"వోళ్లు అయ్యుండరులే. వోళ్లు ఆడ ముగ్గురు కనబడతాండారు.., ఎవరో ఈ వూరి మనుషులై వుంటారు..." అన్నాను నిరుత్సాహంగా.

"వొచ్చాండారు గదా, ఎందుకు తొందరా. కాసేపు ఉండి వాళ్లో కాదో చూసుకుని పోదాం' అన్నాడతను.

రాను రాను అతను నాకన్నా ఎక్కువ ఆసక్తి ఈ విషయం మీద చూపించడం నేను గమనించాను.

"అట్టనేగానీలే, వొచ్చినాక తప్పుతాదా?" అన్నాను.



అతను గుడిసె ముందు గోడకు ఆనించి ఉన్న ఇనుప తీగల మంచం పరిచి కూర్చున్నాడు. మంచాని కున్న తీగలన్నీ ఎర్రగా చిలుం పట్టి ఉన్నాయి. పైగా కొన్ని కిందికి వంగిపోయి ఉన్నాయి. ఇక నేను కూడా కూర్చుంటే తీగలు తెగడంతో పాటు పిర్రలకు చిలుము అంటుకుంటుందని ఆగిపోయాను. అతనూ కూర్చో మని చెప్పలేదు. మెల్లగా మాటైతే కలిపాడు.

"ఏంటి నీ పేరు?"

నేను టక్కున నోటిదాక వచ్చిన పేరును చెప్ప బోయి ఆగిపోయాను. అతను పేరు అడగడం ద్వారా నా కులాన్ని అంచనా వేయడానికి ప్రయత్నిస్తున్నాడని అనుమానం వచ్చింది. అందుకే నవ్వు ముఖం పెట్టి ఊరుకున్నాను.

నా అనుమానం నిజమే. అతనికీ విషయం అర్థమై నవ్వాడు కానీ బలవంతం చేయలేదు. అయితే తన గురించి చెప్పడం మొదలుపెట్టాడు.

'సరే. నా పేరు చెబుతా విను, నా పేరు సుబ్బయ్య. ఇదే వూల్లో జెండామానుకు వెనక పక్క మూడు ఎకరాల సేను ఉండాది. నిమ్మ సెట్లు బూడ్సి నాం. వాటి మద్దెన ఈతూరి సెనిక్కాయ వేసినాం. దానికే నీళ్లు పారగొడదాం అని పోతాంటే నువ్వు కనబడినావ్'

నేను కృతజ్ఞతగా నవ్వి, "నువ్వూ తిక్కలోడివే," అన్నాను.

"తిక్కలోన్నా...! నేనెందుకు తిక్కలోణ్ని సామీ..? ఇంటర్ దాక సదువుకుని వుంటేను..." అన్నాడతను.

"మంచోళ్లను మా తిక్కు తిక్కలోళ్లు అంటార్లే," అన్నాను.

అతను పగలబడి నవ్వాడు- 'అట్టయితే నేనంత మంచోన్నేమీ కాదులే సామీ..." అన్నాడు ఎటో చూస్తూ.

నేను ఎందుకో ఒకసారి అతన్ని పరిశీలనగా చూశాను.

ముదురాకుపచ్చ రౌండ్ నెక్ టీషర్టు వేసు కున్నాడు. నల్లటి గీత్రల నైటు ప్యాంటును మోకాళ్ల కింది దాక లాగి మడిచాడు. అందులో ఒకటి కిందికీ, మరొకటి పైకీ ఉంది. మనిషి నలుపేకానీ కళగా ఉన్నాడు. అతని కళ్లలో కూడా ఏదో పల్లెటూరి కాంతి. వయసు నాతో సమానంగానే ఉంటుంది. ఎత్తు కూడా పొడుగే. సన్నగా ఉన్నా కాయకష్టం చేసి గట్టిపడ్డ శరీరం. మొత్తానికి ఈ తరం కష్టజీవి అనుకున్నాను.

"ఏంది అట్ట జూచ్చాండావే..." అన్నాడతను.

"ఏంలేదు. ఆ మనుషులు దగ్గిరకి వొచ్చేసినట్టుం డారు... మాటలు వినపడ్తాండాయి సూడు," అన్నాను మాట మార్చి.

అతను లేచాడు. గుడిసె పక్కకెళ్లి ఇందాక ఎక్కిన రాయే ఎక్కాడు.

"ఆ... డొంక దాంక వచ్చేసిండార్లే' అన్నాడు.

నేనూ గబగబా అతని దగ్గరికెళ్లి చూశాను. డొంక దాటుకుని ముగ్గురు మనుషులు మొక్కల మధ్య నుంచి బయటపడ్డారు.

వారిలో ఒకతను యువకుడు. మిగతా ఇద్దరు ముసిలోళ్లే. కాకపోతే నేను బస్సులో చూసినవాళ్లో... కాదో పోల్చుకోలేకపోతున్నాను. ఎందుకంటే బస్సులో ఉన్న కాసేపే నేను వాళ్లను చూసింది. దగ్గరికొచ్చాక వాళ్లనే అడిగి తెలుసుకుంటే మంచిదని మనసులో అనుకున్నాను.

సుబ్బయ్య ఏమో- "నువ్వు సెప్పిన మనుషులు వీళ్లేనా...?" అని అడుగుతున్నాడు ఆత్రంగా.

"నేను వాళ్లను ఒకసారే గదా చూసింది. దగ్గరికి రానియ్యి. మాట్లాడి చెబుతాను," అన్నాను.

అతను నిరుత్సాహపడ్డాడు.

వాళ్లు దగ్గరికి రానే వచ్చేశారు. మొదట ముసలా విడే కంగారుపడుతూ అడిగింది.

"ఎవురు మీరు. మా ఇంటికాడ ఏం జేచ్చాండారు?"

మనిషి పూర్తిగా వడలిపోయి ఉంది. అసలే ముడుతల ముఖం, వంగిపోయిన శరీరం. ఇప్పటికో ఇంకాసేపటికో ఆమె ఆ అలసటకే చచ్చిపోయేలా ఉంది. దగ్గరగా చూసేసరికి నేను ఆమెను గుర్తు పట్టాను.

"సుబ్బయ్యా... వీళ్లనే నేను చూసిండేది బస్సులో. నువ్వు సాయం సెయ్యకపోతే వీళ్లను మల్లా కలిసుం దును కాదుబ్బా..." అన్నాను కృతజ్ఞత నిండిన గొంతుతో.

సుబ్బయ్య కూడా నన్ను చూసి నవ్వి ఏదో సాధించినట్టు గర్వంగా ముఖం పెట్టాడు.

అయితే వాళ్లతోపాటు వచ్చిన ఆ యువకుడు ఎవరనేది నాకొచ్చిన డౌటు. బహుశా కొడుకై ఉంటా డని నేను సమాధానపడ్డాను.

"నేను బలిజోళ్ల పిల్లోణ్ని సుబ్బయ్యను గదూ. వూళ్లో దినామూ సూచ్చాండి మల్లా ఎవురు అని అడగ తాండావే..." చిరుకోపం నటిస్తూ ముసలావిడతో అన్నాడు సుబ్బయ్య.

అలా చెప్పి ఎందుకో నావైపు చూశాడు. నాకు మొదట అర్థంకాలేదు కానీ అర్థమయ్యాక నవ్వు కున్నాను. అతను బలిజ కులానికి చెందిన వాడన్న విషయం, అతను ఏమాత్రం దాపరికం లేకుండా చెప్పడాన్ని నేను గుర్తించాలన్నది అతని తాపత్రయం.

అతనిమీద నాకు జాలి కలిగింది. నా కుల మేంటో చెప్పేస్తే అతను సంతృప్తి పడతాడని అనిపిం చింది. కానీ అతనికి చెప్పకుండా ఊరించడంలో నాకేదో ఆనందం దొరుకుతోంది. అందుకే ఊరు కున్నాను.

'నాకు నువ్వెందుకు తెల్దా. నాకేమైనా చత్వారమా... నేను అడగతాండేది ఆ కొత్త పిల్లోని గురించిలే..' అన్నది ముసలావిడ.

నా ప్రస్తావన రావడంతో నేను తేరుకున్నాను.

"నేనెవరో సెప్తా కానీ అవ్వా..! ముందు నువ్వు రోంత జరుగు. ఆ పెద్దాయన్ని తెచ్చి ఆ మంచమ్మీద కూర్చోబెడదాం," అన్నాను.

ఆమె జరిగింది. ఆ యువకుడు ఒకవైపు పట్టు కుంటే నేనొక వైపు పట్టుకుని ఆ జ్వరం మనిషిని మెల్లగా నడిపించుకుని తీసుకొచ్చి మంచమ్మీద కూర్చోబెట్టాము.

ముసలావిడ కంగారుపడుతూ అర్జంటుగా ఏదో పని ఉన్నట్టు గుడిసెకున్న తడిక, గొళ్లెం తొలగించి లోనికి వెళ్లింది. బహుశా అన్ని వస్తువులు కరెక్టుగా ఉన్నాయో లేదో చెక్ చేసుకున్నట్టు ఉంది. తర్వాత నవ్వుతూ బయటికి వచ్చింది. 'ఇంకేందో చెప్పండి... మీ కత?' అన్నట్టు చూసింది.

మంచమ్మీద పెద్దాయన లుంగీ విప్పుకుని తలకింద పెట్టుకుని డ్రాయరు మీదే పడుకున్నాడు. అప్పుడప్పుడు, 'అమ్మా... అమ్మా...' అని మూలుగు తున్నాడు.

"ఏమియ్యా... కాళ్లు పట్టమంటావా?" అని అడిగి అతని అనుమతితో పని లేకుండానే కాళ్లు పడు తున్నాడు యువకుడు.

నేను చేతిలోని మంచినీళ్ల బాటిల్ ఆ పెద్దాయనకు ఇవ్వబోయాను.

"లేదులే... దారిలో మోటారుకాడ నీళ్లు తాపిండ్లా..." అంది ముసలావిడ అడ్డుకుని.

ఇక సుబ్బయ్యే చెప్పడం మొదలుపెట్టినాడు.

"ఇందాక మీరు నందిమండలం కాడ ఎక్స్‌ప్రెస్ బస్సు ఎక్కినారంటనే...! ఆ బస్సులోనే ఉన్నాడంట ఈయప్ప కూడా. మీ కట్టం చూల్లేక రోంత లెక్క ఇచ్చి సాయం చేద్దామని ఇంత దూరం... ఎండపొద్దున వెతుక్కుంటా వొచ్చినాడు పాపం," అన్నాడు నన్ను చూపిస్తూ.

నేను వెంటనే రెండు వేల రూపాయలు ప్యాంటు జేబులోంచి తీసి చేతిలో పట్టుకున్నాను. ముసలామె ముఖం వికసించింది. అయితే డబ్బును చూసి కాదు... తమపై దయతో ఒక మనిషి ఇంత దూరం వెతుక్కుంటూ వచ్చాడని తెలిసి.

'మా నాయనే... ఇంత దూరం వొచ్చినావా తండ్రీ... మా కోసరం,"- అంటూనే, "మాకెందుకు సామి లెక్క," అంది పుసుక్కున.

చివరి మాటకు నేను షాకయ్యాను.

'లెక్క ఎందుకు అంటాదేంది... ఈ తిక్కలామే,' అని మనసులో అనుకున్నాను.

పైకి, "పర్లేదుమ్మా..." అని బలవంతంగా ఆమె చెయ్యిని ముందుకు లాగి పట్టుకుని డబ్బు పెట్ట

బోయాను. ఆమె అంతే జోరుగా చేతిని వెనక్కి లాక్కుంది.

"అదిగాదుమ్మా... మీరు కష్టాల్లో ఉండారు గదా..." నసిగాను నేను.

"అవునుబ్బీ పాపోడా. శానా తిప్పలు పడినాం. ఇదిగో ఈ పిల్లోడు మా సిన్నాయన కొడుకు. బస్సులో వుండగానే ఫోన్ చేసినాడు పుణ్యాత్ముడు. మేము బస్సు దిగి ఈ కాళ్లదారిన వొచ్చాంటే ఎట్టొచ్చినాడో వెనక మడితే వచ్చి మమ్మల్ని అందుకున్నాడు. ఈడ్నే సంగటి పల్లెలో ఉంటాడు ఈ పిల్లోడు. అబ్బుడు పోన్ నెంబరు కనుక్కోలేక ఇబ్బందిపడి అడక్కి తిని నచ్చినా నాయనా. అవుసరం ఉన్నప్పుడు ఉద్దరకు లెక్క తీసు కుంటే పర్వాల్యా... అవుసరం లాకండా తీసుకుంటే దేవుడు కొడతాడు.., ఈ పిల్లోన్ని మేము సిన్నప్పట్నుంచి సాకినాం, మాకాడ్నే పెరిగినాడు. కొడుకులాంటోడు. మేమంటే పానం. రేపొద్దన కడపకు కొండకపోయి పెద్ద డాక్టరుకు సూపిచ్చాడు. నీ లెక్క వొద్దులే... జేబులో పెట్టుకో సామీ..." అందామె.

ఏం చేయాలో నాకు తోచలేదు.

ఇంత కష్టంలో ఉండి కూడా అక్కర్లేనప్పుడు ఇతరుల సొమ్ము తీసుకోవద్దనే జ్ఞానం వారికున్నందుకు మనసంతా ఆనందభరితం అయింది. కానీ ఇంకొక్కరి కోసమని నిర్ణయించిన డబ్బును తిరిగి భద్రంగా జేబులో పెట్టుకోవడానికి సిగ్గుగా ఉంది.

వెంటనే పెద్దాయనకు కాళ్లు పడుతున్న యువకుడి వైపు చూశాను. ఈమధ్యే గుండు కొట్టిచ్చి నట్టు ఉన్నాడు. ఇప్పుడిప్పుడే తలమీద పల్చగా వెంట్రుకలు మొలుస్తున్నాయి. గుండ్రటి ముఖంలో పెద్ద పెద్ద కళ్ల మధ్య నుదుటిన చిన్నగా కుంకుమ బొట్టు అద్దాడు. పొద్దున్నే తలస్నానం చేసి ఏదో గుడికి వెళ్లేసి వొచ్చినట్టున్నాడు. దైవభీతితో తాజాగా, స్వచ్ఛంగా అనిపిస్తున్నాడు. అతనిలో ఆ పెద్దవారిపట్ల నిజమైన కృతజ్ఞతే కనిపిస్తోంది. అతను వాళ్లను నిర్లక్ష్యం చేయడని ఒక భరోసా కూడా కుదిరింది.

"ఏం జేచ్చావుబ్బీ... నువ్వు?" అని నేను వీలై నంత ఆప్యాయంగా అడిగాను.

"మేము వొడ్డోళ్లం అన్నా. వొడ్డె పని జేచ్చాను," అన్నాడా యువకుడు.

ఇతను కూడా అడగనిదే కులం చెప్పడంతో పక్కనే ఉన్న సుబ్బయ్య అనే శాస్త్రీ ఆనందపడి ఉంటుందని నాకు తెలుసు. అయినా నేను అతని వైపు చూడదల్చుకోలేదు.

"వడ్డె పనిలో పెద్దగా లెక్కేం మిగుల్తాది. నువ్వ యినా తీసుకోబ్బీ, దండిగా ఏంకాదులే... రెండు వేలే ఉండాది... రేపొద్దన డాక్టర్ కాడికి పోయినప్పుడు ఎందుకో ఒక దానికి అక్కరకొస్తాది," అన్నాన్నేను.

"నేను మేస్త్రీని అన్నా, మీ అంత కాకపోయినా ఎంతో కొంత మిగులుతాది లెక్క," అన్నాడతను.

"అబ్బే, నేనేం పెద్ద షావుకారుని కాదు సామీ. మల్లా అట్ట అనుకునేవు. ఏదో మనిషికి మనిషి రోంత సాయం అని ఇయ్యడానికి వొచ్చినా... అంతే..." అన్నాను.

అయినా అతను డబ్బు తీసుకోవడానికి సిద్ధంగా లేడు.

ఇక నాకు అర్థమైపోయింది. వాళ్ల ఆత్మాభి మానం ముందు నా దయాగుణం ఓడిపోయిందని. కనీసం నా చేతిలోని నీళ్ల బాటిల్ అయినా వాళ్లు తీసుకుంటే బాగుండేది.

కాసేపు మౌనంగా అక్కడే నిలబడ్డాను. నా స్థితి చూసి, 'వాళ్లకు అవుసరం లేదు అంటాండారుగా... ఇంగ తీసుకోరులే... వొచ్చేయ్... వెళ్లిపోదాం..," అన్నాడు సుబ్బయ్య.

నాకు తలకొట్టేసినట్టయింది. నిరాశగా వెను దిరక్క తప్పలేదు. కనీసం ఫోన్ నెంబరు అయినా తీసుకోండి అని అక్కడే ఏదో చిత్తు కాగితం దొరికితే రాసిచ్చాను. వాళ్లు అయిష్టంగానే తీసుకున్నారు.

కొంత సంతృప్తి అనిపించింది. డబ్బు జేబులో పెట్టుకుని తిరుగు ప్రయాణం అవుతూ సుబ్బయ్య స్కూటర్ ఎక్కాను. సుబ్బయ్య నవ్వుతూ, "అందుకే

పెద్దోళ్లు మంచి పనికి ఆలస్యం చేయకూడదు అనేది. నువ్వు ఆడ్నే బస్సులో ఉండంగానే లెక్క ఇచ్చి ఉంటే తీసుకుని ఉందురు గదా,'' అన్నాడు.

"నిజమే, మంచిపనికి ఆలస్యం చేయకూడదు," అన్నాను నేను కూడా కోరస్‌గా.

"అవన్నీ సరేకానీ, నువ్వు నీ కులం ఏందో సెప్పకుండానే పోతాండావే," అన్నాడతను మళ్లీ.

నేను నవ్వి, "నిజంగా అవుసరం అంటావా.. సుబ్బయ్యా...' అన్నాను.

"నేను కాబట్టి సరిపోయిండాది. ఇంకొక్కరైతే నీ కులం తెలుసుకోకుండా నీకు సాయం చేసే వాళ్లు కాదు ఈ వూళ్లో," అన్నాడు.

ఇందాక ఊళ్లోకి వచ్చినప్పుడు అడ్రెస్ అడిగితే పెద్దయ్య చూసిన చూపుకు అర్థమేంటో ఇప్పుడు బోధపడింది నాకు. దిగులుపడి పెద్దగా నిట్టూర్చాను. తర్వాత ఇద్దరి మధ్యా మాటల్లేవు. సుబ్బయ్య నన్ను తీసుకొచ్చి జెండామాను దగ్గరే వదిలేశాడు.

'భద్రంగా పో... సామీ,' అని బాధ్యతగా చెప్పి వెనక్కి కూడా తిరిగి చూడకుండా వెళ్లిపోయాడు. అప్పుడు ఎవరో దూరమవుతున్నట్టు అనిపించి కాసేపు అక్కడే చూస్తూ నిలబడ్డాను.

అంతలోకే టవున్లోకెళ్లే ఆటో ఒకటి పెద్దగా శబ్దం చేస్తూ వచ్చి నిలబడింది. ఎక్కి కూర్చున్నాను. మనసంతా భారంగా ఉంది. సుబ్బయ్య ఆలోచనలు ఒక వైపైతే అతనెంత సహాయం చేసినా వచ్చిన పని అవలేదన్న చింత మరోవైపు. మనసు ప్యాంటు జేబులో ఉన్న రెండువేల వైపుకు మళ్లింది. అది నాకు ఎందుకో పాము మాదిరి అనిపిస్తోంది. అర్జంటుగా దీన్ని ఎవరికో ఒకరికి ఇస్తే కానీ మనశ్శాంతిగా ఉండేటట్టు లేదు. దీన్నే, 'ది పెయిన్ ఆఫ్ హుమేనిటీ,' అంటారని ఎక్కడో చదివాను.

ఏం చేయాలా... అని ఆలోచిస్తుంటే నాకు ఇందాక కూల్‌డ్రింకు షాపు దగ్గర బిడ్డ పెళ్లి కోసం జోలె సాచి అడుక్కుంటున్న ముస్లిం మహిళ కళ్ల ముందు మెదిలింది.



# గొంగళిపురుగులు

✻ ఎ. జగన్నాథశర్మ



ఇది ఇప్పటిమాటకాదు. యాభైయేళ్లనాటి మాట. దిగువ మధ్యతరగతికి దిగువన ఓ తరగతి ఉండేది. దానిని ఏ రీతిన వర్గీకరించారో నాకు తెలియదుగానీ, వారంతా తాలూకాల్లోనూ, ఇటు పల్లెగాక, అటు పట్నమూగాని ఊరిలో నివసించేవారు. సొంత ఇళ్లూ, గవర్నమెంటు ఉద్యోగాలూ, ఇంతో అంతో పొలమూ, పర్వాలేదనిపించుకునే బ్యాంకు బాలన్సూ ఉండేది వారికి. వాటితోపాటు చెప్పలేనంత కక్కూర్తీ ఉండేది.

ఆ కక్కూర్తిని పిల్లలకు చిన్నతనం నుంచే పెద్దలు రుద్దేవారు. దానితోపాటు ఏది చెప్పాలో, ఏది చెప్పకూడదో కూడా చెప్పేవారు. మన ఇంట్లో పప్పు చేగోడీలు చేసుకున్నామన్న సంగతి ఎవరికీ చెప్పకు. మనం పెద్దరసాలు మామిడిపళ్లు కొన్నామన్న సంగతి కూడా ఎవరికీ చెప్పకు. ఫలానా సినిమా చూశామన్న సంగతిగానీ, పండగకి బట్టలు తీసుకున్నామన్న సంగతిగానీ ఎవరికీ చెప్పకని పిల్లలకు నూరిపోసేవారు. సరేననేవారు పిల్లలు.

ఆ పిల్లలు స్నేహాలు చేసేవారుకాదు. డిటెక్టివ్ నవలలు చదివేవారుకాదు. మదన, కామన, మేనక లాంటి పుస్తకాలు చూడనుకూడ చూసేవారుకాదు కాని, ఆయా పుస్తకాల్లో వివరించని చేష్టలు అనేకం చేసేవారు. దొంగలంతా.

మేము అగ్రహారంలో పేదవారం. పేదరికానికి స్నేహాలెక్కువంటారు. నాకు కులంతో సంబంధంలేని స్నేహితులు చాలామంది ఉండేవారు. దళితులు అనేకమంది నాకు స్నేహితులు. వారంతా సీతాఫలాలూ, మామిడిపండ్లూ అమ్ముకునేవారిగా, జీడిమామిడితోటల్లో జీడిగింజలు ఒలిచేవారిగా ఉండేవారు. నేను వారితోనే ఎక్కువగా ఉండేవాణ్ణి. దాంతో అగ్రహారీకులు నన్నంతా వెలివేసినట్టుగా చూసేవారు. ఇళ్లల్లోనికి రానిచ్చేవారుకాదు.

పదవతరగతిలో నాలుగైదుమార్కుల్లో నాకు ఫస్ట్‌క్లాస్ తప్పిపోయింది. ఆ దెబ్బకి మా సామాజిక వర్గంలో నాకు స్నేహితులేర్పడ్డారు. పర్వాలేదు,

బాగానే చదువుతావంటూ నా భుజమ్మీద చేయి వేశారు. పిచ్చిస్నేహాలు మొదలయ్యాయి. ఓ ఇద్దరు ముగ్గురు సీజనల్ స్నేహితులయ్యారు.

స్నేహితులు కాబట్టి కలసి సినిమాలు చూడాలి. ఈ వారం వీడు టిక్కెట్లు తీస్తే, పై వారం వాడు తియ్యాలి. ఆ పై వారం ఇంకొకడు తియ్యాలి. ఇదీ లెక్క. ఒకవేళ డబ్బుల్లేక ఎవరైనా టిక్కెట్లు తీయలేదంటే...పెద్దపెద్ద గొడవలయ్యేవి. ఆ గొడవల్లోకి తల్లిదండ్రులు చొచ్చుకొచ్చేవారు.

"మా డబ్బుల్తో ఎంచక్కా సినిమా చూసేశావు, ఇప్పుడు నువ్వు చూపించకపోతే ఎలా? ఒప్పుకోం. టిక్కెట్లు తీయాల్సిందే." అనేవారు.

"డబ్బుల్లేవండీ," అంటే...

"ఉన్నప్పుడు మా డబ్బులు మాకిచ్చేయ్, నువ్వే టిక్కెట్లూ తీయొద్దు," అనేవారు. ఇచ్చేవరకూ ఒప్పుకునేవారుకాదు. దుంప తెంపేసేవారు.

పరీక్షలకు రహస్యంగా చదివేవారు పిల్లలు. చదువుకున్నావా? అని అడిగితే...'లేదురా' అనేవారు. అలాగే పరీక్ష బాగా రాసినా, రాయలేదనేవారు. అన్నీ అబద్ధాలే! అన్నీ దాపరికాలే!

డబ్బున్నవారికి దగ్గరవ్వాలి. పేదవాణ్ణి పలకరించకూడదు. బాగా చదువుతున్నవాడితోనే తిరగాలి. చదువుకోనివాణ్ణి కన్నెత్తి చూడకూడదు. గుమాస్తాగిరీ చదువులే ముఖ్యం. కథలు చదవడం, పాటలు పాడడం, నాటకాలు వేయడం సంగతి సరే, నాటకాలు చూడడం కూడా నిషిద్ధం.

మట్టిబొమ్మను తీర్చిదిద్దినట్టుగా, తమ ఆలోచనలకు అనుగుణంగానే పిల్లలను తీర్చిదిద్దేవారు పెద్దలు. బిఎస్సీ, బిఇడి చేసి, టీచరయినా, బ్యాంకులో ఉద్యోగంవచ్చినా, 'ఇక పర్వాలేదు. మా వాడు సెటిల్,' అనేవారు. టీచర్ కానివారినీ, ఉద్యోగం రానివారినీ 'జులాయి వెధవలు' అనేవారు. ఆ జులాయి వెధవల్లో నేనొకణ్ణి.

మధ్యతరగతి స్నేహాలకు వారంటీలూ, గ్యారంటీలు ఉండవు. అవి ఎప్పుడైనా తెగిపోతాయి. అవసరం ఉంటే అతుక్కుంటాయి. లేదంటే... ఓ మూలన పడి ఉంటాయి. పొరపాటున కుటుంబంలో చిన్న రప్చర్ జరిగిందంటే... మూలన పడి ఉన్న స్నేహాలు కూడా ముగిసిపోతాయి. అయితే విషయసేకరణ కోసం అప్పుడప్పుడూ పలకరిస్తాయి. ఓదారుస్తున్నట్టుగా నటించి, విషయాలన్నీ తెలుసుకుంటాయి. ఆనందిస్తాయి.

వాడి దగ్గర లక్షరూపాయలు ఉండవచ్చు. నీ దగ్గర మాత్రం వందరూపాయలు కూడా ఉండకూడదు. ఉంటే భరించలేడు. తన దగ్గర లక్షరూపాయలు ఉన్నాయన్న సంగతి మరచిపోయి, నీ దగ్గరి వందరూపాయలూ, నువ్వే అడ్డదారుల్లో సంపాదించావన్నది కథలుకథలుగా చెబుతాడు. మిడిల్ ఏజ్ మనిషికెంత ప్రమాదమో, శత్రువో, ఈ మిడిల్ క్లాస్ సమాజానికి అంత శత్రువూ, ప్రమాదమూనూ. ఈ ప్రమాదాన్ని గుర్తించే ఆ మధ్య సర్కారువారు నోట్ల రద్దు ప్రకటించారు. ఆ దెబ్బకి మిడిల్ క్లాస్ ముక్కలు ముక్కలయింది.

కన్స్యూమర్ గూడ్స్ వ్యాపారులకూ, చిట్టీలకూ, ఓటిటీల్లో సినిమాలు చూసేందుకూ, చిన్నచిన్న జూదాలకూ, మందుపార్టీలకూ తప్ప ఈ క్లాస్‌వారు ఎవరికీ ఎందుకూ కొరగారు. అందుకే ఇటు ధనికులూ, అటు పేదలూ ఇద్దరూ ఈ క్లాస్‌ను పట్టించుకోరు. రాజకీయ నాయకులు కూడా ఈ కాలనీవాసుల్ని చీదరించుకుని, పగిలిన డ్రైనేజీపైపనుకుని, ముక్కు మూసుకుని, పక్కనుంచి తొలగిపోతారు.

అందుకే కవి తిలక్ ఈ తరగతి మనుషుల్ని 'గొంగళిపురుగులు' అన్నాడు.

యౌవనంలో వృద్ధాప్యాన్ని తగుల్చుకుని, భయాల చాటున, ఏడుపుకొండల మాటున, గుమాస్తాలూ, టీచర్లూ, చిన్నచిన్న సంసారులూ కోటీశ్వరరావులూ, వీరేశ్వరరావులూ గొంగళిపురుగులు లక్షలు! లక్షలు!!

ఈ లక్షల్లో నేనూ ఒకణ్ణి.

ఆనాడు 'జులాయివెధవ'నేగాని, ఈనాడు నేనూ గొంగళిపురుగునే!

ఇది నా ఆర్తగీతం. ఇది నా ఆక్రోశం.

❖ వి. బాబూరావు

# మాట సూరేకారం - మనసు నవనీతం ఆవిడే మన సూర్యకాంతం



*ఒకేరకం సినిమాల్లో ఆ తారను విసుక్కుని, కసురుకునే మనచేత వందల సినిమాల్లో ఒకేరకం వేషాన్ని వేసి మెప్పించి, రప్పించిన ఘనత సూర్యకాంతం గారిది. ఇది అందరికీ సాధ్యమయ్యే విషయం కాదు. ఆవిడా... అమ్మో సూర్యకాంతం... అంటూ కిట్టని వాళ్లకు పేరుపెట్టే తెలుగువాళ్ల నుడికారంలో ఆమె ఒక సామెతగా మారిపోయారు. ఆడపిల్లలకు వందల రకాల పేర్లు వినే మనం సూర్యకాంతం అన్న పేరును మాత్రం నూటికో కోటికో ఒకచోట వింటాం. సినిమాల్లో సూర్యకాంతం అంటే గయ్యాళి, రాక్షసి. కానీ బయట మాత్రం సూర్యకాంతం అంటే చల్లని తల్లి. అన్నపూర్ణ. ఇది ఆవిడ శతజయంతి సంవత్సరం. 28 అక్టోబర్ 2024న జన్మించిన సూర్యకాంతం 18 డిసెంబర్ 1994న 70వ ఏట మరణించారు. ఆవిడ కన్నుమూసి ఈ డిసెంబరుకు ఇరవై ఏళ్లు. కానీ తెలుగు సినిమా బతికున్నంతకాలం ఆవిడ ప్రేక్షక హృదయంలో చిరంజీవి.*

చిన్నప్పుడు సూర్యకాంతానికి సినిమాల మీద అసలు దృష్టి లేదు. అప్పుడు ఆవిడ ప్రపంచమంతా చదువే. ఇంగ్లిషు చదువులు చదవాలి, అందరినీ తన మాటలతో హడలెత్తించాలి. ఇదే ఆవిడ కోరిక. సినిమాల్లో వేసే ఆలోచన వుండేది కాదుకానీ చూసే ఆసక్తి మాత్రం బాగా వుండేది. ముఖ్యంగా హిందీ స్టంటు సినిమాలంటే ఆరోజుల్లో ఆవిడకు చాలా ఇష్టం. అపరాధ పరిశోధన నవలలు కూడా పూటకోటి బటానీల్లా నమిలేస్తూ వుండేది.

తూర్పు గోదావరి జిల్లా కాకినాడ సమీపంలోని వెంకటకృష్ణరాయపురం వాళ్లది. తండ్రి పొన్నాడ అనంతరామయ్య కాకర్లమూడి సంస్థానంలో దివాన్ గిరీ చేసేవారు. తోడుగా కరణీకం కూడా వుండేది. భార్య వెంకటరత్నమ్మ ఓరిమిగల ఇల్లాలు. వాళ్లకు అక్షరాలా పద్నాలుగుమంది సంతానం. సూర్యకాంతం కడగొట్టు పిల్ల. వైద్యం ఇంకా అభివృద్ధి చెందని ఆ రోజుల్లో వరుస కానుపులు కావడంతో వెంకటరత్నమ్మ పదిమంది పిల్లల్ని పోగొట్టుకుంది. చివరికి ముగ్గురు ఆడపిల్లలు, ఒక మగ పిల్లవాడు మాత్రమే మిగిలారు. అందరిలోకి చిన్నది కావడంతో సూర్యకాంతం ఆడింది ఆట పాడింది పాట అయింది. సినిమాల్లో ఆవిడ చూపించే దాష్టీకానికి బహుశా

పునాది అప్పుడే పడి వుంటుంది. తానా బాలికల పాఠశాలలో సూర్యకాంతం చదువు సాగింది. స్కూల్లో జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేది. కానీ అదంతా సరదానే. చదువు మూడో ఫారంలో వుండగా తండ్రి కాలం చేశాడు. దాంతో వాళ్లింట్లో ఒక్కసారిగా చీకటి ఆవరించింది. ఈలోగా సూర్యకాంతానికి నటన మీద అభిలాష పెరిగింది. దానినే వృత్తిగా స్వీకరించాలన్న తపనా పెరిగింది. కానీ ఇంట్లోవాళ్లు అందుకు ఒప్పుకోలేదు. సూర్యకాంతం ఇక్కడ పెద్ద పోరాటమే చేయవలసి వచ్చింది. బాలాంత్రపు ప్రభాకరరావు అని వీళ్ల బంధువు ఒకాయన నాటకాలు వేయిస్తూ వుండేవాడు. ఆ సమాజం పేరు హనుమాన్ నాట్యమండలి. విశేషం ఏమిటంటే అందులో అంతా ఆడవాళ్లే. అలా సూర్యకాంతం ఆ సమాజంలో చేరి సక్కుబాయి, తులాభారం, చింతామణి నాటకాల్లో శంభుశాస్త్రి, వసంతకుడు, కాశీపతి వంటి పాత్రలు వేస్తూ వుండేది. కాకినాడ మెక్ లారెన్స్ హైస్కూలులో మెట్రిక్యులేషన్ దాకా చదువు కూడా అయింది.

అవి జెమినీవాళ్లు *చంద్రలేఖ* సినిమాకు సన్నాహాలు చేస్తున్న రోజులు. అది చాలా పెద్ద కాస్ట్యూమ్ డ్రామా. బోలెడంతమంది తారలు కావాలి. అందుకని పత్రికల్లో ప్రకటనలు ఇచ్చారు. సూర్యకాంతంతో పాటు నాటకాల్లో నటించే దాసరి సుభద్ర, యండమూరి సుభద్ర ఆ ప్రకటనపట్ల ఆసక్తి చూపించారు. మద్రాసు బయలుదేరుతూ సూర్య కాంతాన్ని కూడా రమ్మన్నారు. చెన్నపట్నం చేరారు ముగ్గురూ. వీళ్ల చలాకీతనం జెమినీ వాళ్లకు నచ్చింది. నృత్య సన్నివేశాలకు తీసుకున్నారు. *చంద్రలేఖ* సినిమాకు పనిచేస్తున్న గాయని పి. లీలకు సూర్యకాంతం మాటకారితనం బాగా నచ్చింది. తను పనిచేస్తున్న *నారద నారది* సినిమా దర్శకుడు పి. పుల్లయ్యకు చెప్పింది. పుల్లయ్య కూడా ఈవిడ మాటకారితనాన్ని పరీక్షించి ఫాన్సీ గరల్ అంటూ కితాబిచ్చారు. తన సినిమాలో వేషం ఆఫర్ చేశారు. సూర్యకాంతానికి ఈ చిన్న వేషాలు వేయడం ఇష్టం లేదు. అసలావిడ చూపంతా చిన్నప్పుడు తను చూసిన హిందీ సినిమాలమీద వుంది. కానీ తప్పలేదు. *నారద నారది*లో సూర్యకాంతం నటిస్తున్నట్లు జెమినీవాళ్లకు తెలిసింది. పిలిచి ఇదేమిటని ప్రశ్నించారు. ఏం అంది సూర్యకాంతం తన ధోరణిలో. తమ అగ్రిమెంటు ప్రకారం అలా నటించడం తప్పన్నారు వాళ్లు. మీరు నాకలా చెప్పలేదు, అది మీ తప్పే అంది తనకల వాటయిన పుత్రచేతిని గాల్లో తిప్పుతూ. కాదంటే అగ్రిమెంటు కాన్సిల్ చేసేసుకోండంది బేపర్వాగా.



వాళ్లకేంచేయాలో పాలుపోలేదు. అలా కాదుగానీ మీరు వూరెడుతున్నట్టు ఉత్తరం రాసి వ్వండన్నారు. అంటే అబద్ధాలాడమంటావా అంటూ గయ్యిమంది ఈవిడ. బిక్కచచ్చిన జెమినీ సిబ్బంది ఆరోజు వరకూ ఆవిడకు రావలసిన పైకం అందచేసి చెంబెడు మంచినీళ్లు తాగి అమ్మయ్యా అనుకున్నారు. అలా *నారద నారది* సినిమా సూర్యకాంతం తొలిచిత్రం అయింది. ఆ తరువాత *ధర్మాంగద, శివగంగ, గృహప్రవేశం, రత్నమాల* సినిమాల్లో అవకాశాలు వచ్చాయి. అయితే వీటితో రాని ఖ్యాతి *సంసారం* సినిమా ఆవిడకు తెచ్చి పెట్టింది. ఇరవైనాలుగేళ్ల వయసులో ఆవిడ ఆ సినిమాలో రేలంగి తల్లిగా, అరవై ఏళ్ల శేషమ్మగా వేసింది. ఆ వేషం ఆవిడకు ఎనలేని పేరు తెచ్చింది. *రూపవతి* సినిమా ఆ ఖ్యాతిని స్థిరం చేసింది. అంతే సూర్యకాంతం ఓ ప్రత్యేక తరహా వేషాలకు ఏకైక చిరునామా అయింది.

ఝుమాయించి మాట్లాడే సూర్యకాంతానికి తన కిష్టమైన సాహస పాత్రలు చేయాలన్న కోరిక తీరనిదే

 

అయిపోయింది. రచయిత సదాశివబ్రహ్మం సాహస బాలిక పేరుతో అలాంటి ప్రయత్నం చేశారుగానీ అది కార్యరూపం దాల్చలేదు. చిన్నప్పటినుంచీ పత్తేదారు పుస్తకాలు చదవడంవల్లనో ఏమో ఆవిడకు భయం అంటే ఏమిటో తెలీదు. చెప్పదలచుకున్నదేదో చాలా సూటిగా కుండ బద్దలు కొట్టినట్టు చెప్పేది. ఇవాళ మనం పర్సనాలిటీ డెవలప్‌మెంటంటూ చెప్పుకుంటున్న పాజిటివ్ థింకింగ్, బాడీ లాంగ్వేజ్‌లను ఎప్పుడో అరవై ఏళ్ల క్రితమే ఆవిడ ఆపోశన పట్టింది. సందడికి ఆవిడ మారు పేరు. ఏమాత్రం తీరిక దొరికినా రేడియో నాటకాల్లో కూడా విరివిగా పాల్గొనేది. తెలుగుతోపాటు తమిళం, కన్నడం, ఇంగ్లీషు, హిందీ కూడా అనర్గళంగా మాటాడేది. దోదులే, బహుత్ దిన్ హుయే వంటి కొన్ని హిందీ సినిమాల్లో కూడా నటించింది. భట్టివిక్రమార్క సినిమా షూటింగ్ కోసం పూనేలో వున్నందున మరాఠీ కూడా వంటపట్టించుకుంది. అక్షరం మీద వున్న ప్రేమ ఆవిడను రచయితగా కూడా మార్చింది. కథలూ గట్రా రాయించింది. అందచందాలను ఆవిడ ఏనాడూ నమ్ముకోలేదు. తనకంటూ ఒక ప్రత్యేకత సంపాదించడం మీదే దృష్టి పెట్టింది. సాధించింది. జీవితంలో చాలా ఢక్కామొక్కీలే తిందావిడ. కానీ జీవితం మీద ఏనాడూ ప్రేమను కోల్పోలేదు. ఏడాదికి పట్టుమని పది సినిమాలు కూడా తయారుకాని రోజుల్లో సినిమాల్లోకి వచ్చిన సూర్యకాంతం ఆ తరువాత తనదైన ముద్రతో దాదాపు 750 సినిమాల్లో నటించింది. మనుషుల్ని స్థాయితో సంబంధం లేకుండా అభిమానించేదావిడ. జీవితంలో ఈరోజే మనది, రేపు ఏమవుతుందో చెప్పలేమనే సూర్యకాంతం హాయిగా తనకిష్టమైనవన్నీ వండుకు తినేది. తన చుట్టూతా వున్నవారికి పెట్టేది. ఆవిడ షూటింగుకు వచ్చిందంటే వెంట పదిమందికి సరిపడా పదార్థాలున్న క్యారేజి వుండేది. పండుగలూ, పబ్బాలూ వస్తే వర్కర్స్‌కి 'కట్నాలు' పెట్టేది. వేసినవన్నీ గయ్యాళి అత్తగారి వేషాలే అయినా సినిమా ప్రపంచంలో ఆవిడ చాలామందికి అక్కగారు, దొడ్డమ్మగారు. తెలుగువారి ఇళ్లల్లో ఆడపిల్లలకు తన పేరన్నది పెట్టకుండా కట్టడి చేసిన సూర్యకాంతాన్ని ఓసారి సుత్తివేలు అడిగాడు ఎందువల్లనమ్మా అని... మనమంటే భయభక్తులురా అందావిడ చేతులు తిప్పుతూ, బోళాగా నవ్వుతూ. తెరమీద అందరినీ హడలేస్తూ నానాకంగాళీ చేసి పారేసే సూర్యకాంతం వ్యక్తిగా చాలా సౌమ్యురాలు. సున్నిత మనస్కురాలు. చక్కని మాటా, తీరుతో అందరినీ ఆకట్టుకునేది.

హాస్యం పేరుతో ఆవిడ ముక్కూ, కళ్లూ, నోరూ తిప్పుతూ ఎప్పుడూ వికృత ప్రదర్శనల్ని చేయలేదు. తన సంభాషణా చాతుర్యంతోనూ, పుర్రచేతి వాటంతోనూ జనాన్ని హాయిగా నవ్వించేది. భగవంతుడు లక్షమందిలో ఏ ఒక్కరికో ప్రసాదించే బాడీ లాంగ్వేజ్ ఆవిడకు వరం. సినిమాతారల్లో మొగవాళ్లల్లో అల్లు రామలింగయ్యలోనూ, ఆడవాళ్లల్లో సూర్యకాంతంలో మాత్రమే మనం ఈ ప్రత్యేకత చూస్తాం. రేలంగి, రమణారెడ్డి, రంగారావులతో ఆవిడ జోడీ వుందో లేదో ఆరా తీసి మరీ సినిమాకు పెట్టుబడి పెట్టేవాళ్లు



ఆరోజుల్లో పంపిణీదారులు. ఇక కొడుగా పద్మనాభం వున్నాడంటే చెప్పనక్కర్లేదు. అక్కాచెల్లెలు సినిమాలో ఓ చిన్న సన్నివేశంలో సూర్యకాంతం మొగుడి వేషం వేసినందుకు అప్పట్లో రాజబాబు పొందిన ఆనందం అంతా ఇంతా కాదు. ఆ సినిమాలో అలా రాశాం, ఈ సినిమాలో ఇలా రాశాం అంటూ రచయితలు కూడా మార్చి మార్చి ఆవిడకు కొత్త గయ్యాళితనాలు అన్వేషించి మరీ రాసేవారు. దర్శకులు కేవలం సన్ని వేశం వివరించి 'అమ్మా... మీకు చెప్పేదేముంది? కొంచెం మషాలా ఘుమాయించండి' అనేవారు. వాళ్లెవరి వూహకూ అందనివిధంగా సన్నివేశాన్ని పండించేదావిడ. షాట్‌ను మొదటి టేక్‌లోనే ఓ.కె. చేయించుకున్న అతి కొద్దిమంది కళాకారుల్లో సూర్య కాంతంది అగ్రస్థానం ఆరోజుల్లో. *గుండమ్మ కథ, తోడికోడళ్లు, కులగోత్రాలు, మాయాబజార్*... ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నయినా సినిమాలు ఆవిడవి గుర్తుకువస్తాయి. మనసుకు ఆహ్లాదం కలిగిస్తాయి.

ఇవాళ మనం చూస్తున్న ఈ ఫ్యాన్సీ పారితోషికాలు ఏవీలేని రోజుల్లోనే ఆవిడ లక్షలు సంపాదించింది. పిల్లలు లేని సూర్యకాంతం తన అక్క కుమారుడు అనంత పద్మనాభమూర్తిని దత్తు తీసుకుంది. చేతికి ఎముక లేదన్నట్టు ఎంతోమందికి గుప్త దానాలు చేసిందావిడ. విద్యాసంస్థలకు, వికలాంగ కేంద్రాలకు, గ్రంథాలయాలకు, సాంస్కృతిక సంస్థలకు భారీ విరాళాలు ఇచ్చింది. ముసలితనంలో ఆదరణకు నోచుకోని రంగస్థల కళాకారులు ఎంతోమందిని డబ్బిచ్చి ఆదుకుంది. ఆంధ్రప్రదేశ్ రంగస్థల కళా కారుల సంక్షేమ సంఘానికి భారీ ఎత్తున విరాళాలు ఇవ్వడమే గాకుండా వారికోసం విరివిగా నాటక ప్రదర్శనలు కూడా ఇచ్చింది. దివిసీమ తుపానుకు గురయినపుడు తోటి కళాకారులతో ఆ వయసులో కూడా రాష్ట్రమంతటా 27 రోజులు అవిశ్రాంతంగా పర్యటించి విరాళాలు సేకరించి బాధితులకు అందిం చింది. చాలా చాలా బిరుదులే ఆవిడను వరించాయి. మరణించడానికి కొద్ది రోజుల ముందు కూడా సావిత్రి స్మారక అవార్డు అందుకుంది.

### డాక్టరయిన యాక్టర్

చదువంటే ఆవిడకు పంచప్రాణాలు. సినిమాల్లో ఎంత పేరు సంపాదించుకున్నా తన అభిలాషను వదులుకోలేకపోయేది. సినిమాల్లో కాస్త స్థిరపడ్డాక బెనారస్ హిందూ యూనివర్సిటీకి ప్రైవేటుగా డిగ్రీ పరీక్షలు రాద్దామని ముచ్చటపడింది. రేయనకా పగల నకా చదివింది కూడా. షూటింగులకు నిద్రలేమితో హాజరవుతున్న సూర్యకాంతాన్ని చూసి కన్నాంబకు అనుమానం వచ్చింది. గుట్టుచప్పుడు కాకుండా ఇంటికి వచ్చి అసలు విషయం తెలుసుకుని కేకలే







సింది. 'నువ్వు సహజనటివి. ఏ కోటిమందికో దొరికే వరం ఇది. ముందు ఆరోగ్యం చూసుకో. చదువు ఎప్పుడైనా చదువుకోవచ్చును,' అంటూ హాల్ టికెట్ చించేసింది. అలా సూర్యకాంతం ఆశ అడియాసే అయింది. చదువు మీద తనకున్న ఈ ప్రేమతో ఆవిడ చాలా విద్యాసంస్థలకు భూరి విరాళాలు ఇచ్చింది. మరికొద్ది రోజుల్లో పోతుందనగా ఆవిడకు పద్మావతి మహిళా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. సూర్యకాంతం జీవితంలో ఈ సంఘటన కలిగించిన ఆనందం అంతాఇంతా కాదు. ఎన్ని అవార్డులు తీసుకున్నా దక్కని మధురానుభూతి ఈ గౌరవంతో పొందానని ఎంతో పొంగిపోతూ చెప్పేది.

చివరిగా ఆవిడ నటించిన సినిమా ఎస్.పి. పరశురాం. చివరిగా పాల్గొన్న సినిమా ఉత్సవం 'అన్న' శతదినోత్సవం. ఆవిడ డయాబిటిక్ పేషంట్. చాలా కాలం మూత్రపిండాల వ్యాధితో బాధపడ్డారు. కానీ ఎవరికీ ఆ విషయం తెలియనిచ్చిందికాదు. డయాలిసిస్ చేయించుకుని మరీ షూటింగ్‌కు హాజరయేది. చేతికి కట్టు కట్టుకుని స్టుడియోకి వచ్చిన ఆవిడను ఎవరైనా ఏవిటదని అడిగితే దెబ్బ తగిలిందని అబద్ధం ఆడేది. అనారోగ్యం విషయం తెలిస్తే ఎక్కడ వేషాలు పోతాయోనని భయపడేది. డబ్బుకోసం కాదు... ఇంటో ఖాళీగా కూర్చోవలసి వస్తుందని... షూటింగంటే ఆవిడకు పండగ. ఆవిడ సెట్లో వుంటే మిగతా వాళ్లకి సందడి. కానీ పైవాడికి ఇదంతా నచ్చలేదు. సూర్యకాంతం సందడి తనూ ఆస్వాదించాలనుకున్నాడు. 1994 డిసెంబర్ 18న పూలరథం పంపించి మరీ ఆవిడను తన దగ్గరికి రప్పించుకున్నాడు. దుర్మార్గుడు... సందడంతా తన పెరట్లో పాదుకున్నాడు.





జలపతి & శ్రీ అట్లూరి

# 2024 రౌండప్... మెరుపులు-మరకలు

***టాలీవుడ్‌లో మరో ఏడాది గడిచిపోతోంది. ఎప్పట్లానే ఈ ఏడాది కూడా బ్లాక్ బస్టర్లతో పాటు భారీ డిజాస్టర్లు చూసింది పరిశ్రమ. ఊహించిన సినిమాలు హిట్టయిన దాఖలాలున్నాయి. అదే విధంగా ఊహించని విధంగా అట్టర్ ఫ్లాప్ అయి షాకిచ్చిన సినిమాలూ ఉన్నాయి. 2024లో టాలీవుడ్ ప్రస్థానం ఎలా సాగిందో చూద్దాం..***

జనవరి నెలలో సినిమాల్ని సంక్రాంతికి ముందు, సంక్రాంతి తర్వాతగా చెప్పుకోవాల్సి ఉంటుంది. ఏటా సంక్రాంతికి పెద్ద సినిమాలు రిలీజ్ అవుతుంటాయి. ఆ నెలలో డామినేషన్ కూడా దాదాపు అందులో ఓ సినిమాదే ఉంటుంది. ఈ ఏడాది జనవరిలో కూడా అదే సీన్ రిపీట్ అయింది.

సుదీర్ఘ నిరీక్షణ మధ్య గుంటూరు కారం, హనుమాన్ సినిమాలతో సంక్రాంతి బాక్సాఫీస్ అంగ రంగ వైభవంగా ఆరంభమైంది. పెయిడ్ ప్రీమియర్స్ నుంచే ఈ రెండు సినిమాలు సందడి చేశాయి. అయితే గుంటూరు కారం సినిమాకు మొదటి రోజే నెగెటివ్ టాక్ వచ్చేసింది. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో మహేష్‌బాబు హీరోగా తెరకెక్కిన ఈ భారీ బడ్జెట్ చిత్రం, సంక్రాంతి బరిలో ఫ్లాప్ అయింది.




అదే టైమ్‌లో హనుమాన్ సినిమాపై ఒక్కటంటే ఒక్క కంప్లయింట్ లేదు. తక్కువ అంచనాలతో సినిమా చూసిన జనం, హనుమాన్‌లో కొన్ని ఎపిసోడ్స్‌కు ఫిదా అయ్యారు. సినిమాకు బ్రహ్మరథం పట్టారు. ఈ సినిమా విషయంలో బ్లాక్ బస్టర్ అనే పదం కూడా చాలా చిన్నది. సంక్రాంతి సినిమాల చరిత్ర తీస్తే, పెట్టిన బడ్జెట్‌కు వచ్చిన వసూళ్లకు లెక్క లేసుకొని చూసుకుంటే, హనుమాన్‌ది అత్యంత భారీ విజయం. ఇక సంక్రాంతి బరిలో నిలిచిన వెంకీ 75వ చిత్రం సైంధవ్ డిజాస్టర్ అవ్వగా... నాగ్ నటించిన నా సామిరంగ బ్రేక్ ఈవెన్ అయింది.

ఫిబ్రవరి బాక్సాఫీస్ మరీ తీసికట్టుగా మొదలైంది. వచ్చిన సినిమా వచ్చినట్టే వచ్చి వెళ్లిపోయింది. అంబాజీపేట మ్యారేజీ బ్యాండ్, ఊరి పేరు భైరవకోన సినిమాలు యావరేజ్ అనిపించుకున్నాయి. ఈ నెలలో



వచ్చిన పెద్ద సినిమా *ఈగల్* డిజాస్టర్ అనిపించుకోగా.. కూసింత అంచనాలతో వచ్చిన *సుందరం మాస్టర్*, *యాత్ర-2* సినిమాలు ఫ్లాప్ అయ్యాయి. అలా హిట్ సినిమా లేకుండానే ఫిబ్రవరి బాక్సాఫీస్ ముగిసింది.

మార్చి నెలలో కూడా అంచనాలతో వచ్చిన సినిమాలున్నాయి. మరీ ముఖ్యంగా *ఆపరేషన్ వాలంటైన్*, *భీమ*, *గామి*, *ఓం భీమ్ బుష్* లాంటి సినిమాలు అంచనాలతో వచ్చాయి. కానీ వీటిలో ఏ ఒక్కటి నిలబడలేదు. వరుణ్ తేజ్ నటించిన *ఆపరేషన్ వాలంటైన్* అట్టర్ ఫ్లాప్ అవ్వగా, గోపీచంద్ చేసిన *భీమ* కూడా అదే దారిలో నడిచింది. మార్చి నెలలో వచ్చి సూపర్ హిట్టయిన సినిమా ఒకే ఒక్కటి. అదే *టిల్లూ స్క్వేర్*.

సిద్ధు జొన్నలగడ్డ, అనుపమ పరమేశ్వరన్ హీరో హీరోయిన్లుగా నటించిన ఈ సినిమా బ్లాక్‌బస్టర్ హిట్టయింది. ఇంకా చెప్పాలంటే వందకోట్ల వసూళ్లు సాధించింది. అలా టిల్లూ చలవతో మార్చి నెల బాక్సాఫీస్ ఒడ్డున పడింది.

ఫ్యామిలీ స్టార్ సినిమాతో ఏప్రిల్ మాసం ఘనంగా మొదలైంది. కానీ ఆ సినిమా మేకర్స్‌తో పాటు ఆడియన్స్‌కు పెద్ద షాక్ ఇచ్చింది. *గీతగోవిందం* కాంబినేషన్‌గా విజయ్ దేవరకొండ హీరోగా, పరశురామ్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా ఏ కోశానా ప్రేక్షకుడ్ని ఆకట్టుకోలేదు. ఒక విధంగా చెప్పాలంటే విజయ్ దేవరకొండ క్రేజ్‌ను ఇది పాడు చేసింది.

ఈ నెలలో ఫ్యామిలీ స్టార్‌తో పాటు *గీతాంజలి మళ్లీ వచ్చింది*, *శ్రీరంగనీతులు*, *పారిజాతపర్వం* లాంటి సినిమాలొచ్చినప్పటికీ ఏవీ నిలబడలేక పోయాయి. అలా 2024 సమ్మర్ బాక్సాఫీస్ డల్‌గా మొదలైంది. ఆ నీరసాన్ని మే నెల బాక్సాఫీస్ కూడా కొనసాగించింది. ప్రతి వారం సినిమాలొస్తున్నాయి, పోతున్నాయి. నిలబడిన సినిమా ఒక్కటి లేదు. అలా అని అల్లాటప్పా సినిమాలు కావు.

*ఆ ఒక్కటి అడక్కు* (అల్లరి నరేష్), *ప్రసన్న వదనం* (సుహాస్), *కృష్ణమ్మ* (సత్యదేవ్), *ప్రతినిధి 2* (నారా రోహిత్), *భజే వాయువేగం* (కార్తికేయ), *గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి* (విశ్వక్ సేన్)... ఇలా చెప్పుకోదగ్గ నటులు నటించిన సినిమాలొచ్చాయి. ఇవన్నీ వేటికవే పరాజయం పాలయ్యాయి. అలా 2024 వేసవిలో 2 నెలలు వృధా అయ్యాయి.

శర్వానంద్ నటించిన *మనమే* సినిమాతో మార్కెట్ కాస్త కుదుటపడుతుందని అంతా భావించారు. కానీ ఆ ఆశ కూడా నిలవలేదు. ఆ తర్వాతొచ్చిన *రక్షణ* (పాయల్), *సత్యభామ* (కాజల్), *హరోంహర* (సుధీర్ బాబు) సినిమాలు కూడా వేటికవే దుకాణం సర్దేశాయి. జూన్ చివర్లో వచ్చిన *కల్కి* సినిమా వరుస ఫ్లాపులకు అడ్డుకట్ట వేసింది. ఒక విధంగా చెప్పాలంటే, టాలీవుడ్ స్లంప్‌లోకి జారిపోకుండా ఆదుకుంది.

*కల్కి* తో బాక్సాఫీస్‌కు మళ్లీ కళొచ్చింది. అందరి అంచనాల్ని అందుకుంటూ వడివడిగా వెయ్యి కోట్ల క్లబ్‌లోకి చేరిపోయి, పాన్ వరల్డ్ బ్లాక్ బస్టర్ అనిపించుకుంది ప్రభాస్ సినిమా. అయితే *కల్కి* ఇచ్చిన ఉత్సాహాన్ని పరిశ్రమ అందుకోలేకపోయింది. జులై నెలలో యథావిధిగా బాక్సాఫీస్ మళ్లీ చతికిలపడింది. జులై ప్రారంభంలో తొలి 10 రోజులు *కల్కి* ఆదుకున్నప్పటికీ.. ఆ తర్వాత మరో సినిమా నిలబడలేదు. *డార్లింగ్* (ప్రియదర్శి, నభా నటేష్), *ఆపరేషన్ రావణ్* (రక్షిత్), *పురుషోత్తముడు* (రాజ్‌తరుణ్) సినిమాలు ఫ్లాప్ అయి మార్కెట్‌ను మళ్లీ డైలమాలోకి నెట్టాయి.

ఆగస్ట్‌లో పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. భారీ అంచనాలతో వచ్చిన *మిస్టర్ బచ్చన్* (రవితేజ), *డబుల్ ఇస్మార్ట్* (రామ్) సినిమాలు అట్టర్ ఫ్లాప్ అవ్వడంతో ఎగ్జిబిటర్లు లబోదిబోమన్నారు.

అప్పటికే 4 వారాలుగా సరైన సినిమా లేక ఇబ్బంది పడుతున్న ఎగ్జిబిషన్ సెక్టార్, ఈ రెండు సినిమాల దెబ్బతో కుదేలైంది. సరిగ్గా అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో వచ్చింది *సరిపోదా శనివారం* సినిమా. నాని హీరోగా నటించిన ఈ చిత్రం మంచి విజయాన్నందుకుంది. అప్పటివరకు వెలవెలబోయిన టికెట్ కౌంటర్‌లో మళ్లీ కళ కనిపించింది. ఇదే నెలలో వచ్చిన *కమిటీ కుర్రాళ్లు* అనే చిన్న సినిమా కూడా దాని స్థాయికి తగ్గట్టు సక్సెస్ అనిపించుకుంది.

సెప్టెంబర్‌లో రాజ్‌తరుణ్, సుహాస్‌లాంటి హీరోలు మళ్లీ థియేటర్లలోకి వచ్చారు. కానీ ప్రేక్షకుల్ని అలరించలేకపోయారు. అయితే మరో 2 చిత్రాలు అద్భుతంగా మెరిశాయి. వీటిలో ఒకటి *మత్తు వదలరా 2*. సత్య, శ్రీసింహా హీరోలుగా నటించిన ఈ సినిమా సూపర్ హిట్టయింది. ప్రేక్షకుల్ని నవ్వుల్లో ముంచెత్తింది. ఇక రెండో సినిమా *దేవర-1*. ఎన్టీఆర్ హీరోగా నటించిన ఈ చిత్రం అంచనాల్ని అందుకొని బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ప్రారంభంలో ఈ సినిమాకు మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ, ఎన్టీఆర్ తన స్టార్ పవర్‌తో ఈ సినిమాను అఖండ విజయం దిశగా లాక్కెళ్లాడు.

అక్టోబర్ లో 2 సినిమాలు మెరిశాయి. వీటిలో అంచనాలతో వచ్చి హిట్టయిన సినిమా ఒకటి కాగా, ఎలాంటి అంచనాల్లేకుండా వచ్చి ఘనవిజయం సాధించిన చిత్రం ఇంకోటి. మొదటిది *లక్కీ భాస్కర్*. దుల్కర్ హీరోగా నటించిన ఈ సినిమా అంచనాలతో వచ్చి భారీ విజయం అందుకుంది. కిరణ్ అబ్బవరం హీరోగా నటించిన *క* సినిమా ఎలాంటి అంచనాల్లేకుండా వచ్చి సూపర్ హిట్టయింది. ఈ నెలలో వచ్చిన *శ్వాగ్* (శ్రీవిష్ణు), *విశ్వం* (గోపీచంద్) సినిమాలు ఆడలేదు.

నిఖిల్ నటించిన *అప్పుడో ఇప్పుడో ఎప్పుడో* సినిమాతో నవంబర్ మొదలైంది. ఈ సినిమా మొదటి రోజే డిజాస్టర్ అయింది. ఇదే నెలలో భారీ అంచనాలతో వచ్చిన *మట్కా* (వరుణ్‌తేజ్) కూడా ఫ్లాప్ అయింది. అదే లైన్లో వచ్చిన *మెకానిక్ రాకీ* (విశ్వక్ సేన్) కూడా అలరించలేకపోయింది. ఇలా వరుసగా వస్తున్న ఫ్లాపులకు చిన్న స్పీడ్ బ్రేకర్‌గా నిలిచింది *జీబ్రా* సినిమా. సత్యదేవ్ హీరోగా నటించిన ఈ చిత్రం ఓ సెక్షన్‌ను అలరించింది. ఎట్టకేలకు సత్యదేవ్ తను అనుకున్న విజయాన్ని అందుకున్నాడు. కానీ థియేటర్లలో నిలబడ్డానికి అతడికి వారానికి మించి పెద్దగా టైమ్ దొరకలేదు. ఎందుకంటే, డిసెంబర్ మొదటి వారంలోనే *పుష్ప-2* వచ్చేసింది. తెలుగు రాష్ట్రల్లోనే కాదు, భారతదేశంలోనే దాదాపు 70శాతం థియేటర్లలో రిలీజైంది *పుష్ప-2* సినిమా.

అల్లు అర్జున్ హీరోగా, సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా అఖండ విజయాన్ని సాధించింది. విడుదలై వారం కూడా తిరక్కుండానే వెయ్యి కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. కనివినీ ఎరుగని రీతిలో థియేటర్లు కేటాయించడం, ఊహించని విధంగా టికెట్ రేట్లు పెంచడంతో *పుష్ప-2* వసూళ్లు భారీగా వచ్చాయి. ఈ ఏడాది *హనుమాన్*, *కల్కి*, *దేవర-1*, *పుష్ప-2* మాత్రమే బ్లాక్‌బస్టర్స్‌గా నిలిచాయి.

హిందీతో పోల్చితే తెలుగు వర్షన్‌కి లాభాలు రాలేదు. తెలుగులో ఈ సినిమా ఒక విధంగా నిరాశ పరిచింది. అయితే, ఉత్తర అమెరికా, ఉత్తర భారతంలో వచ్చిన కళ్లు చెదిరే వసూళ్లతో *పుష్ప-2* వెయ్యికోట్ల మార్క్‌ని అందుకొంది.

*కల్కి*, *పుష్ప-2*... ఈ రెండూ ఈ ఏడాది 1000 కోట్లకుపైగా వసూళ్లు సాధించి తెలుగు సినిమా బాక్సాఫీస్ సత్తాను మరోసారి చూపించాయి.

ప్రియదర్శి నటించిన *సారంగపాణి జాతకం*, అల్లరి నరేష్ నటించిన *బచ్చలమల్లి* చిత్రాలు 2024కి టాటా బైబై చెప్తున్నాయి. వీటి ఫలితం చూడాలి. ❁





# పాఠశాల

మన తెలుగు... మన పిల్లల కోసం

**FEE ONLY $ 125 PER YEAR**

మీరు అమెరికాలో సెటిల్ అయిన తెలుగు వారా ?
మీ పిల్లలకి తెలుగు మాట్లాడడం కష్టంగా ఉందా ?

## అయితే మా పాఠశాలలో చేర్పించండి

**Admissions Open 2024 - 2025**

## CLASSES STARTING SOON

వివరములకు :

**paatasala@tana.org**

For Registraions please use the link below
https://paatasala.tana.org/registration

(732) 688-8634 / (408) 499-6530 / (781) 298-1569 / (610) 620-4135